వాయిస్
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 317, పేజీలు : 10+4 వెల : 6.50



ప్రపంచదేశాల్లో మరింత పెరిగిన వైరస్ కేసులు 5లో

ఆప్‌మంత్రికి 60 కోట్లు ఇచ్చింది నిజమే: సుఖేష్




## జనవరి 1 దాకా 'సుప్రీం' బెంచ్‌లకు విరామం

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** సుప్రీంకోర్టులో వచ్చే జనవరి ఒకటవ తేదీవరకూ ఎలాంటి బెంచ్‌లు పనిచేయవని సుప్రీం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. కేంద్రం, సుప్రీం కోర్టుమధ్య నడుస్తున్న కొల్లిజియం వివాదం నేపథ్యంలో చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు రాజ్యసభలో కొల్లిజియం వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు, న్యాయవ్యవస్థలు ఉన్నత స్థాయి నియామకాలపై ఆయన వెలువరించిన అభిప్రాయాల నేపథ్యంలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రకటన ఇపుడు అత్యంత కీలకంగా మారింది. సుదీర్ఘకాలంపాటు న్యాయస్థానాల్లో వెకేషన్ రావడంకూడా న్యాయం కోరి వచ్చేవారికి సమస్యగా మారుతున్నదని కిరణ్‌రిజిజు అన్న సంగతి తెలిసిందే. శుక్రవారం హటాత్తుగా చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీనుంచి జనవరి ఒకటవ తేదీవరకూ శీతాకాలం వెకేషన్ కారణంగా బెంచ్‌లు పనిచేయవని ప్రకటించారు. శుక్రవారం కోర్టురూమ్‌లోనే బార్ అసోసియేషన్ ప్రతినిదులకు చంద్రచూడ్ స్పష్టం చేసారు. చివరి పనిది ≫2

## టిటిడి ఇఒకు ఊరట

### సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే



**తిరుమల, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలోని ధర్మప్రచార పరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉత్తర్వుల అమలులో జాప్యం వహించారనే కారణంతో కోర్టు ధిక్కార కేసులో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసు విషయంలో మూడురోజులక్రిందట హైకోర్టు సింగిల్‌జడ్జి టిటిడి ఇఒ ధర్మారెడ్డికి నెలరోజుల జైలు, 2వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచి శుక్రవారం తాత్కాలికంగా విచారణ నిలుపుదల చేస్తూ స్టేఇచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మప్రచార పరిషత్తు విభాగంలో ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్/ప్రోగ్రామ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా తమను క్రమబద్ధీకరించాలంటూ టిటిడిపై గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తమను క్రమబద్ధీకరించేలా టిటిడి ఇఒను ఆదేశించా ≫2

## మే 7న నీట్ పరీక్ష

### జనవరి 24 నుంచి 31 వరకు జెఇఇ మెయిన్-2023 సెషన్-1

### ఏప్రిల్ 26 నుంచి సెషన్-2

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** దేశంలో ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల క్యాలెండర్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జనవరిలో జెఇఇ మెయిన్-2023 సెషన్-1ని, ఏప్రిల్‌లో జెఇఇ మెయిన్-2023 సెషన్-2ని అలాగే మే 7న నీట్ పరీక్షను నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. అందులో భాగంగా జెఇఇ మెయిన్-1కు పూర్తిస్థాయి షెడ్యూల్‌ను సైతం విడుదల చేసింది. దేశంలోని ఎన్‌ఐటీలు, ఐఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్-2023ని జనవరి 24 నుంచి 31వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ గురువారం జారీ చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 15 నుంచి జనవరి 12 వరకు స్వీకరించనున్నారు. 12 జనవరి వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. జనవరి రెండో వారంలో పరీక్షలను నిర్వ ≫2

# మంటల్లో మాచర్ల


శుక్రవారం మాచర్లలో ప్రత్యర్థుల దాడిలో దగ్ధమవుతున్న వాహనాలు

### ఢీ అంటే ఢీ..దాడులు.. ప్రతి దాడులు

### రెచ్చిపోయిన ఇరువర్గాలు

### వైఎస్సార్సీ, టిడిపి కార్యకర్తల పరస్పర దాడులు

### పలు వాహనాలు దగ్ధం

### అదుపు చేయలేకపోయిన పోలీసులు

### పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత, 144సెక్షన్

**మాచర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న మాచర్ల పట్టణం ఒక్కసారిగా భగ్గుమంది.. అప్పటిదాకా ఎవరి వ్యాపారాలు, విధులు, పనుల్లో మునిగిన పట్టణ ప్రజలు ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు.. పరుగులు పెడుతూ గృహాలకు చేరుకున్నారు.. గ్రామీణ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ స్వగ్రామాలకు తరలిపోయారు. ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబాహీకి దిగి పట్టణాన్ని రణరంగంగా మార్చారు.. దాడులకు ప్రతిదాడులు చేసుకుంటూ తెగబడ్డారు.. కర్రలు, రాళ్లు, సీసాలతో సినీ ఫక్కీలో అలజడి రేపారు.. నియోజకవర్గంలో ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా భయోత్పాతం సృష్టించారు.. వివరాలిలా ఉన్నాయి.
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో టీడీపీ నేతలు శుక్రవారం సాయంత్రం 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమం తలపెట్టారు. ఇందుకు భాగంగా రింగురోడ్డు ప్రాంతం నుంచి నడుచుకుంటూ వస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పురపాలక సంఘం కార్యాలయ వీధి దాకా రాగానే వైసీపీ నేతలు కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. టీడీపీ నేతలు ప్రతిఘటించి ఎదురుదాడికి దిగారు. ఇరువర్గాలు బాహాబాహీకి దిగి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మాచర్ల రూరల్ సీఐ సమివుల్లా అక్కడకు చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు లాఠీచార్జి చేశారు. ఈలోగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అక్కడకు చేరుకొని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దాడికి పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోకుండా మా కార్యకర్తలను ఎందుకు కొడుతున్నారంటూ ప్రశ్నించారు. బ్రహ్మారెడ్డికి, సీఐకి మధ్య వాగ్వివాదం జరుగుతుండగా టీడీపీ కార్యకర్తలంతా ఏకమై నినాదాలు చేశారు. వీరిని తోసుకుంటూ పక్కకు నెట్టేసేందుకు పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. టీడీపీ నేతలు తాము కార్యక్రమం నిర్వహించాల్సిందేనని ముందుకు ర్యాలీగా సాగిపోయారు. వీరు నినాదాలు చేసుకుంటూ పట్టణంలోని సాగిపోతుండగా పోలీసులు బ్రహ్మారెడ్డిని వాహనంలో ఎక్కించి పట్టణ శివారుకు తీసుకెళ్లారు. వైసీపీ నేతలంతా గుంపుగా చేరి దాడులకు తెగబడ్డారు. ఎక్కడికక్కడ టీడీపీ వాహనాలను ధ్వంసం చేశారు. కర్రలు, రాళ్లు పట్టుకొని పట్టణంలో వీధుల వెంట తిరిగారు. రింగురోడ్డు, రైలుగేటు ప్రాంతాల వద్ద వాహనాలకు నిప్పటించారు. పలువురు టీడీపీ నేతల గృహాలను ధ్వంసం చేశారు. రోడ్ల వెంట టీడీపీ కార్యకర్తల దుకాణాలను ధ్వంసం చేశారు. ≫2


శుక్రవారం రాత్రి మాచర్లలో నడిరోడ్డుపై దాడులు



# గెలుపు వైపు కలిసి నడుద్దాం

### నిర్దిష్ట సమయానికి 'గడపగడపకు' పూర్తవ్వాలి

### 32 మంది ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల పనితీరు సంతృప్తిగా లేదు

### వారి విషయం ఆలోచిస్తాం

### హామీలు నెరవేర్చాం, మద్దతివ్వండని ప్రజలను కోరాలి

### నేతలు, కార్యకర్తలతో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నారని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజల అవసరతలు గుర్తించి వారికి అండగా నిలిచే విషయంలో మంత్రులు,ఎంఎల్‌ఏలు అంకిత భావంతో వ్యవహరించాలన్నారు.పార్టీ నిఘా వర్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని అనుసరించి 32 మంది ఎంఎల్‌ఏలు,పార్టీ సమన్వయకర్తల పనితీరు పూర్తి స్థాయిలో సంతృప్తకరంగా లేదన్నారు.వారు తమ పనితీరును మెరుగుపర్చుకునే దిశలో అడుగులు వేయాలన్నారు.ఇప్పుడున్న ప్రతి ఎంఎల్ఏ కచ్చితంగా గెలవడంతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఏలును గెలిపించుకుని రావాలన్నారు. మీరంతా నా వాళ్ళు,మీరు మళ్ళీ,మళ్ళీ నాతోనే ఉండాలన్నారు.ప్రజల తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పని తీరు వృద్ధి చేసుకోవాలన్నారు.కొన్ని లోటుపాట్లున్నా అన్ని నియోజకవర్గాల్లో మనం గట్టిగానే పనిచేస్తున్నామన్నారు. మరింత సమర్ధవంతంగా పనిచేయడం వలన ప్రజలకు మరో ఆలోచన రాకుండా వారికి పూర్తిగా దగ్గరవుతామనే విషయాన్ని పనితీరు సరిగ్గా లేదని,తన జాబితాలో గుర్తించి ఎంఎల్‌ఏలు గుర్తించాలన్నారు. మరో మూడునెలల నాటికి వారి పనితీరు బాగుండాలన్నారు.ప్రజల దగ్గరకు వెళ్ళడానికి ఇష్టం చూపని ప్రజా ప్రతినిధులకు పార్టీకుడా టిక్కెట్ ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తుందన్నారు.క్షేత్ర స్థాయి నుంచి పార్టీ మరింత పటిష్టం కావాలన్నారు.ఈ విషయంలో ఎమ్మెల్యేలకు సహాయంగా పార్టీ తరపున గృహ సారధులు,సచివాలయాల కన్వీనర్లు రానున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను 2023 జూన్,జూలై నాటికి గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. దీన్ని డెడ్ లైన్‌గా భావించి, గడప,గడపకు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.జనవరి నుంచి కార్యక్రమంలో మరింత చురుగ్గా ఎంఎల్‌ఏలు, కోఆర్డినేటర్లు పాల్గొనాలన్నారు.రాజకీయాలతో నిమిత్తంలేకుండా,పారదర్శకంగా విలేజివాలంటీర్లను మీరే నియమించుకోండన్నారు, ≫2

# రాష్ట్రం విడిపోయినా నా రికార్డును మార్చలేరు..


శుక్రవారం హైదరాబాద్‌లో ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులతో చంద్రబాబు

### ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల్లో మాజీ సిఎం చంద్రబాబు

### 2047నాటికి దేశంలో యువశక్తి అగ్రగామి

### విజన్ 2029 సిద్ధం చేశా: బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్16:** ప్రపంచంలో పబ్లిక్ గవర్నెన్స్,కార్పొరేట్ గవరెన్స్‌లో మేటీగా భారతీయులు స్థానం పొందుతున్నారని, భారత్‌కు ఉన్న యువశక్తి 2047 నాటికి దేశాన్ని అగ్రగామి దేశంగా చేస్తుం దని, దేశం అద్భుత విజయాలు సాధిస్తుందని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజన్‌తో సాగించే పరిపాలన, తీసుకునే నిర్ణయాలు ఉత్తమ ఫలితాలు ఇస్తాయని, విభజన తర్వాత ఏపీ కోసం విజన్ 2029 సిద్దం చేశానని పేర్కొ న్నారు. ఐఎస్‌బి హైదరాబాద్ ద్విదశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటు చేసేందుకు ఆయన చేసిన కృషిని వివరించారు. తాను ముఖ్యంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధి కోసం ఎలా కష్టపడ్డారో వెల్లడించారు. నాడు విజన్‌తో హైదరాబాద్‌లో చేపట్టిన ప్రతి కార్యక్రమం,నిర్ణయం ఇప్పుడు ఫలితాలను ఇస్తూ ఉదాహరణగా నిలుస్తోయన్నారు. ఒక విజన్‌తో ప్రయాణం చేస్తే ఎవరైనా లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. నాడు విజన్ 2020 గురించి మాట్లాడితే విజన్ అంటే ఏంటీ అని అంతా ప్రశ్నించారని కొందరు హేళన చేశారని, ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధి,వచ్చిన ఫలితాలపై ఏం చెపుతారని ప్రశ్నించారు. నాడు విజన్ రూపంలో మనం ఊహించింది అంతా ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తోందని. ఐఎస్‌బి ఏర్పాటైన ప్రాంతంలో నాడుఎటువంటి అభివృద్ధి లేదని, కేవలం హైదరాబాద్ యూనివర్సిటీ ఉండేదని, తర్వాత కాలంలో పెను మార్పులు వచ్చాయన్నారు.నాడు పట్టుబట్టి జాతీయ క్రీడలు ఇక్కడ నిర్వహించామని, దీని కోసం ఇక్కడ క్రీడా నగరాన్ని నిర్మించామన్నారు. దీంతో ఆ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయని, ఇండియా ఒలంపిక్స్ కూడా నిర్వహించగలదు అనే నమ్మకం నాడు దేశానికి జాతీయ క్రీడల నిర్వహణ అనంతరం లభించిందని ≫2

# అగ్రశ్రేణికి చేరిన విశాఖ నగరం

### జాతీయ సర్వేలో వెల్లడి: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 16, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక రాజధాని కావడానికి సిద్ధమౌతున్న విశాఖపట్నం జాతీయ స్థాయిలో అగ్రశ్రేణి నగరాల సరసన నిలిచినట్టు ఆలిండియా సర్వేలో వెల్లడయ్యిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సర్వేలో (సులభతరజీవనం అనే అంశంలో) మొదటి పది భారత నగరాల్లో వైజాగ్ స్థానం సంపాదించిందని వెల్లడించారు. నవ్యాంధ్రరాజధాని కావడానికి అన్ని అర్హతలు ఉన్న విశాఖ ఇలా దేశవ్యాప్తసర్వేలో ఉత్తమ ర్యాంక్ సంపాదించడం సంతోషదాయకమే గాని, ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు. నవంబర్ 9న మొదలైన సిటిజెన్ పర్సెప్షెన్ సర్వే ఫర్ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 ఆన్‌లైన్ సర్వే ప్రకారం చూస్తే దేశంలో సులభతర జీవనంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిన, నగరాల్లో విశాఖపట్నం 9వ స్థానంసంపాదించింది. కిందటేడాది సులభతర జీవనం అనే అంశంపై పది లక్షల జనాభా దాటిన సిటీల కేటగిరీలో జరిగినసర్వేలో విశాఖపట్నం 15వ స్థానం సంపాదించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ సాగరతీరనగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. ఆన్‌లైన్ సర్వేతో పాటు నగర పౌరులను ముఖాముఖి ప్రశ్నలు అడిగి తుది ర్యాంక్ ప్రకటిస్తారని చెప్పారు. ప్రాధమిక సర్వే ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ పనితీరు బాగుందని స్పష్టమౌతోందని తెలిపారు. విశాఖ బలాన్ని, బలగాన్ని గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిగ్గా మూడేళ్ల క్రితమే ఏపీలోని అతిపెద్ద నగరం విశాఖపట ్నంలో పాలనా రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత విశాఖ నగరంలో జరిగినవ్నీ శుభపరిణామాలేనని వెల్లడించారు. ఎందుకంటే మహారాష్ట్ర (ముంబై) పశ్చిమ బెంగాల్ (కోల్‌కత్తా) తమిళనాడు ≫2

## కృష్ణానదిలో విద్యార్థుల గల్లంతు

### నది నుండి బయటకు వచ్చిన ముగ్గురు విద్యార్థులు

### ఒకరి మృతదేహం లభ్యం

**విజయవాడ క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త:** బెజవాడలో ఘోరం జరిగింది. కృష్ణానదిలో ఈతకని వెళ్ళిన విద్యార్థుల్లో నలుగురు గల్లంతయ్యారు. వీరందరూ పటమటకు చెందిన వారుగా సమాచారం.శుక్రవారం మధ్యాహ్నం ఈత కొట్టడానికి కృష్ణానది దిగువ పాయలకు యనమలకుదురు వద్ద 8 మంది విద్యార్థులు వెళ్ళారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు నది నుండి బయటకు వచ్చారు. మిగిలిన 5 గురు విద్యార్థులు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికిచేరారు. మత్స్యకారులు,గజ ఈతగాళ్ళు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపుతో ఒక విద్యార్థి కామేష్ మృతదేహం లభించింది. మిగిలిన విద్యార్థులైన బాజీ,బబ్లూ, బాలు,మున్నాల ఆచూకీ కోసం మత్స్యకారులు,గజ ఈతగాళ్ళు,ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలం రోదనలతో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కట్టుకున్న వారే కాలయములయ్యారు..

### 24 గంటల్లో నిందితులు అదుపులోకి

### మహిళ జంట హత్య కేసు ఛేదించిన పోలీసులు

**కర్నూలు క్రైమ్,డిసెంబర్,16,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంకి చెందిన కోడళ్ళు ఆయన రామేశ్వరమ్మ రేణుక అను మహిళల జంట హత్యలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ ప్రసాద్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.నన్నూరు గ్రామానికి చెందిన కురువ తాండ్రపాడు పెద్ద గోవర్ధన అలియాస్ పెద్ద గోగన్న అనే వ్యక్తి తన కుమారులైన కురువ తాండ్రపాడు పెద్ద రామ గోవిందు కురువ తాండ్రాపాడు చిన్న రామ గోవిందు జీవన సాగించేవారని తెలిపారు.పెద్ద రామ గోవిందుకు గూడురు మండలం గుడిపాడు గ్రామస్తురాలైన రామేశ్వరితో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.చిన్న రామగోవిందుకు కల్లూరు మండలం లక్ష్మపురం గ్రామ నివాసి అయిన పెద్ద సుంకన్న కూతురు రేణుకతో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.అందరూ కలిసి నన్నూరు ≫2

## ధరణికోట నుంచి ఎర్రకోట దాకా.. ఢిల్లీలో నేటి నుంచి అమరావతి ఆందోళనలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ ఆప్రాంత రైతులు ఢిల్లీలో ఈ నెల 17,18,19 తేదీల్లో ఆందోళనలను నిర్వహించనున్నారు. ధరణికోట నుంచి ఎర్రకోట వరకు అనే నినాదంతో ఈ ఆందోళన జరుగుతుంది. అమరావతి ప్రాంతంనుంచి రైతులు ఈ ఆందోళన నిమిత్తం శుక్రవారం ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరుకున్నారు. వీరు 17వ తేదీన జంతర్‌మంతర్‌లో ధర్నా చేపడతారు.18వ తేదీన ఇతర రాష్ట్రాలకు చెందిన ఎంపీలను కలిసి అమరావతి రైతులకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం గురించి వివరిస్తారు.పార్లమెంటు వద్ద అనుమతి లభిస్తే అమరావతి అనుకూల నినాదాలు చేస్తారు.19వ తేదీన రాంలీలా మైదానంలో జరిగే కిసాన్ సంఘ్ కార్యక్రమంలో అమరావతి రైతులు పాల్గొంటారు. ఈ ఆందోళన వివరాలను అమరావతి రైతులు మీడియాకు వివరిస్తూ అమరావతి రాజధాని విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఆక్షేపణీయం అన్నారు.అమరావతే ఏకైక రాజధాని అని ఏపీ హైకోర్టు ఇచ్చినా, ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించడం సరికాదన్నారు.ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసారన్నారు. అటువంటి ప్రధాని మోడీ రాష్ట్రప్రభుత్వం అమరావతికి అన్యాయం చేస్తుంటే స్పందించారా అని రైతులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి చెల్లెలు షర్మిలను పరామర్శించిన ప్రధానికి రైతుల గోడు విన్పించదా అని ఆందోళన వ్యక్తం చేసారు.

## సచివాలయంలో సిఎస్ ఆకస్మిక తనిఖీలు

**సచివాలయం, ప్రభాతవార్త, డిసెంబర్16:** అమరావతి సచివాలయం మూడో బ్లాకులోని కార్యాలయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం తనిఖీలు చేశారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలల్లోకి అధికారుల పనితీరుపై పర్యవేక్షించారు. కార్యాలయ ఆవరణలో ఫైళ్లు పెద్ద మొత్తంలో గుట్టలుగా ఉండటాన్ని గమనించి ముఖ్యమైన ఫైళ్లన్నంటిని రికార్డు రూమ్‌కు తరలించాలని ఆదేశించారు. అత్యవసరమైన వాటిని సత్వరమే పరిశీలించి పంపిచాలని అధికారులు సూచించారు. సెక్షన్నంటిని పరిశీలించి వారు చేసే పనులపై ప్రతి రోజు ఎన్ని సమస్యలు ఎదురవుతున్నాయి వాటటి పరిష్కారాలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. కింది స్థాయి అధికారులు చేస్తున్న పనులపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. క్రింద ఉన్న ఉద్యోగుల గ్రంథాలయానికి వెళ్లి ఎంతమంది ఉద్యోగులు గ్రంథాలయాన్ని సందర్శిస్తున్నారని, ఎంతమందంది గ్రంథ పఠనం చేస్తున్నారో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం సెంట్రల్ రికార్డు రూమ్‌ను సందర్శించి భద్రపరిచే ప్రక్రియను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఉద్యోగుల ≫2



సమీక్షా సమావేశానికి హాజరైన మంత్రులు, ఎంఎల్ఎలు,ఇతరులు

# గెలుపువైపు కలిసి నడుద్దాం

>>వారిలో ఎవ్వరు రాష్ట్రంలో గృహ సారథులు,సచివాలయాల కన్వీనర్లు కాకూడదన్నారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమాభివృద్ధి వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించి, ఆశీస్సులు కోరేందుకు చేపట్టిన గడప.గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులకు కీలకాదేశాలు జారీ చేసారు.శుక్రవారం తాడేపల్లిలోని తన మజిలీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు,వైఎస్సార్‌సీపీ నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డి నేటర్లు తదితరులతో వర్క్‌షాపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన పలు అంశాలపై సమగ్ర సమీక్షను నిర్వహించారు.ఆయా అంశాలు,నియోజకవర్గంలో గడప,గడపకు కార్యక్రమం,ఎంఎల్ఎ తమ నియోజకవర్గంలో ఏ ఏ అంశాలపై దృష్టి కేంద్రీకరించాలనే అంశాలపై సీఎం జగన్ ఎంఎల్ఎలు, కోఆర్డినేటర్లు,మంత్రులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.మనం ప్రజలు అడిగిన పనులు చేస్తున్నామన్నారు.అలా చేస్తున్నాం కాబట్టే మాకీ పని కావాలనో,కాలేదనో ప్రజలు ఇంటి ముంగిటకు వచ్చిన ప్రతినిధులు అడుగుతున్నారన్నారు. ఈ అంశాన్ని అత్యంత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు.ఇలాంటి సందర్భాల్లో సమన్వయంతో వ్యవహరించాలన్నారు.మన పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమా భివృద్ధి పథకాల వల్ల ప్రతి ఇంటికి జరిగిన మేలును వివరించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మే11న గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం అమలు విషయంలో సీఎం జగన్ పూర్తి స్థాయి దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమంపై సమీక్షను నిర్వహిస్తున్నారు.ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం గడప,గడపకు కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్షను నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలోనే సీఎం జగన్ గతంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గడప,గడపకు వెళ్ళని ఎంఎల్ఏలు,నియోజకవర్గంలో పరిస్థితులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు,మంత్రులు ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి అత్యంత శక్తివంతంగా రూపొందించేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీపరంగా రాష్ట్రంలో 5.20లక్షల గ్రామ సారథులను నియమించాలని పార్టీ నేతలను ఆదేశించారు.క్లస్టర్‌కి ఇద్దరు గ్రామ సారథులు నియమించాలన్నారు, ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు నియామకం చేపట్టాలన్నారు.ప్రతి 50కుటుంబాలకు ఒక క్లస్టర్ గుర్తించాలన్నారు,నియోజకవర్గాలకు నియమించిన పార్టీ పరిశీలకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.తమకు కేటాయించిన నియోజకవర్గంలో వారు పార్టీని అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు.పరిశీలకులు సెంటరు పాయింట్లుగా మారి సమస్యలు సృష్టించకూడదన్నారు. మనం చెప్పిన పనులన్ని కచ్చితంగా చేస్తామనే నమ్మకం వారిలో ఉందన్నారు. పార్టీలో కొంత మంది నేతలు భరోసాగా ముందుకు వెళ్ళిపోతే సరిపోదన్నారు. ప్రజల్లోకి వచ్చి పనిచేయాలన్నారు. పనిచేసిన వాళ్ళకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు.అబ్జర్వర్లకు వారి విధులపై ఈ సమావేశంలో సీఎం జగన్ మార్గ దర్శనం చేసారు.వారి బాధ్యతలను స్పష్టీకరించారు.పరిశీలకులతో సీఎం జగన్ పలు అంశాలపై ఆదేశాలు జారీ చేసారు. నియోజకవర్గాలకు కేటాయించిన పరిశీలకులు తమకు కేటాయించిన నియోజకవర్గాలను గెలిపించుకుని తీసుకుని రావాలని ఆదేశించారు డిసెంబరు 20 కల్లా గ్రామ,వార్డు సచివాలయాలస్థాయిలో పార్టీ కన్వీనర్లు నియామకం పూర్తవుతుందన్నారు.తరువాత 10నుంచి 15 రోజుల పాటు ఇంటింటికి పార్టీ సచివాలయా కన్వీనర్లు వచ్చే విధంగా కార్యచరణ ఉంటుందన్నారు.గ్రామ సచివాలయాల పరిధిలో మనం ఒక్కో సచివాలయానికి రూ.20లక్షలు నిధులు ఇస్తున్నామన్నారు.వీటితో రోడ్లు,మంచినీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ పారుదల పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లో రోడ్ల నిర్మాణం,నిర్వాహణ పనులపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు.గత సమీక్షలోఇచ్చిన లక్ష్యాలను అధిగమించడానికి ఎంఎల్ఎలు చేసిన కృషిమరువలేనిదన్నారు.75రోజుల్లో 2700కవర్ చేయగలిగారన్నారు.అనుకున్న లక్ష్యానికన్నా 50 అధికంగా కవర్ చేసారన్నారు.ఈ సమావేశానికి ముందు సీఎం జగన్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మంటల్లో మాచర్ల

>> సుమారు 200 మంది కర్రలు, రాళ్లతో పట్టణంలో తిరుగుతూ భయాందోళనకు గురి చేశారు.మాచర్ల పట్టణాన్ని రణరంగంగా మార్చారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫల మయ్యారు. పట్టణంలో కర్ఫ్యూ పెట్టారు. వందలాది మంది పోలీసులు పట్టణానికి చేరుకు న్నారు. రింగురోడ్డు, బస్టాండ్ ప్రాంతాల్లో మోహా రించారు. ఎటువంటి దాడులు జరగకుండా ఉండేం దుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం వీరికి టచ్‌లో ఉంటూ సూచనలు చేస్తున్నారు.

**టిడిపి కార్యాలయం అగ్నికి ఆహుతి**

సమయంలో వైసీపీ నేతలు గుంపుగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పెట్రోలు పోసి ఫర్నీచర్‌ను తగులబెట్టారు. కార్యాలయంలోకి జొరబడి ధ్వంసం చేసి నిప్పంటించారు. అలాగే పలువురు టీడీపీ కార్యకర్తల గృహాలను ధ్వంసం చేశారు. వారి గృహాల ముందు ఉన్న వాహనాలను ధ్వంసం చేసి పనికి రాకుండా చేశారు. దీంతో ఒక్కసారిగా పట్టణంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇంతకు ముందెన్నడూ పట్టణంలో ఇలా జరగలేదని పట్టణ వాసులు చర్చించుకుం టున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఘటన సంచలనంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని



దగ్గమవుతున్న టీడీపీ కార్యాలయం

**మాచర్ల క్రైం, డిసెంబరు 16 ప్రభాతవార్త:** వైసీపీ నేతలు శుక్రవారం రాత్రి పట్టణంలోని టీడీపీ కార్యాల యాన్ని దగ్ధం చేశారు. సాయంత్రం సమయంలో జరిగిన టీడీపీ, వైసీపీ నేతలు బాహాబాహీకి దిగగా అది కాస్తా ముదిరింది. రాత్రి

చర్చానీయాంశంగా మారింది.ఆధిపత్య పోరు కోసం జరిగిన ఈ సంఘటనతో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

# కట్టుకున్న వారే కాలయములయ్యారు..

>> గ్రామంలో ఉమ్మడి కాపురం ఉంటున్నారు.ఆ రెండు జంటలకు పిల్లలు లేరు వారి కుటుంబ పెద్ద మామగారైన గోగన్న పిల్లలు పుట్టేందుకు హాస్పిటల్లో చూపించడానికి కూడా డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించేవాడు.అయినా మహిళల తల్లిదండ్రులతో డాక్టర్ దగ్గర చూపించుకున్న పిల్లలు కాలేదు ఇదే అదునుగ చూసుకున్న కుటుంబ పెద్ద గోవర్ధన్ తన ఇద్దరు కోడుకులకు కోడల్లే మర్లు మందు పేట్టారని కుమారులును నమ్మించి కర్నూలు సమీపంలో గల జోరాపురం గ్రామంలో నాటు వైద్యురాలైన మటం పార్వతమ్మను కలిశారు.ఆమె వారి పద్ధతిలో మర్లు మందు మీ ఇంట్లో ఆడవాళ్లే మీకు పెట్టి ఉంటారని చెప్పింది.విరుగుడు మందు తీసుకోకపోతే మీ ఆరోగ్యం చెడిపోయి చనిపోయే ప్రమాదం ఉండేదని చెప్పడంతో అనుమానం పెనుభూతంగా మారింది.దానికి తోడు చిన్న కోడలు రేణుక పై అనుమానం వారికి బలంగా ఏర్పడింది పథకం ప్రకారం ముగ్గురు కలిసి నన్నూరు నుండి తడకనపల్లె గ్రామానికి వెళ్ళు మార్గమధ్యంలో మంగలి లక్ష్మన్న కంది చేనులో రామేశ్వరుని రేణుకలను హతమార్చినట్లు దర్యాప్తులో తేలింది.దీనంతటికీ కారణమైన మర్లు మందు పెట్టే మఠం పార్వతమ్మను కలిపి మొత్తం నలుగురు ముద్దాయిలను జైలుకు పంపుతున్నట్లు అడిషనల్ ఎస్పీ ప్రసాద్ కర్నూలు డిఎస్పీ మహేష్ కర్నూలు దిశ డిఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు.వారి వెంట కర్నూలు సర్కిల్ సిఐ శ్రీనివాసులు రెడ్డి ఓర్వకల్ ఎస్సై మల్లికార్జున ఎస్ఐలు ఉలిందకోండ ఎస్సై నల్లప్ప తదితరులు ఉన్నారు.



శుక్రవారం మాచర్లలో పోలీసులతో వాగ్వివాదం చేస్తున్న బ్రహ్మారెడ్డి

# నా రికార్డును మార్చలేరు..

>> తెలిపారు.

భవిష్యత్తులో ఐటికి ఉన్న ప్రాధాన్యం గుర్తించి మైక్రోసాఫ్ట్‌ను తీసుకువచ్చానని,దీని కోసం 45 నిమిషాల పాటు బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చానని చెప్పారు. భారతీయులు గణితంలో స్వతహాగా ప్రతిభావంతులు,గణితం, ఇంగ్లీష్ కలిస్తేనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇదే విషయం బిల్‌గేట్స్‌కు చెప్పానని తెలిపారు. తర్వాత పలుమార్లు చర్చలు జరిపానని, కేవలం స్నేహంతో మైక్రోసాఫ్ట్‌ను ఇక్కడికి తీసుకురాగలిగానని తెలిపారు. ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే దానివెనుక అనేక సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన అని, చెన్నై,ముంబయి,బెంగుళూరు వంటి నగరాలకు వెళ్లి వచ్చాకే హైదరాబాద్‌ను ఎంచుకున్నారన్నారు. నా ప్రయత్నాల తర్వాత అమెరికా వెలుపుల తొలిసారి మైక్రోసాఫ్ట్ కార్యాలయం పెట్టారన్నారు. అలా వచ్చిన మైక్రోసాఫ్ట్ సంస్థకు నేడు ఒక ఇండియన్ సీఈవోగా ఉన్నారని పేర్కొన్నారు. తర్వాతఎంతో శ్రమించాక హైదరాబాద్‌లో ఐఎస్‌బీ పెట్టాలన్న కలసాకారమైందన్నారు. సంస్థ ఏర్పాటుపై చర్చలు, ప్రతిపాదనల సమయంలో ఐఎస్‌బి ప్రతినిధులను ఆహ్వానించి గౌరవించానని, స్వయంగా బ్రేక్‌ఫాస్ట్‌వడ్డించానని అతిథి మర్యాదలతో ఐఎస్‌బి ప్రతినిధులను అకట్టుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్‌నాలెడ్జ్‌హబ్ అని నాడు ప్రజెంటేషన్ ఇచ్చానని,ఇప్పుడుఅదేనిజం అయ్యిందన్నారు. **20 యేళ్లలో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించింది:** 20 ఏళ్ల క్రితం హైదరాబాద్, ఇప్పటి హైదరాబాద్‌ను పోల్చుకుంటే ఊహాకందని మార్పు ఉందని, ఐటీ,బయోటెక్ రంగాల్లో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. 162 కిలోమీటర్ల ఓఆర్ఆర్ హైదరాబాద్‌కు మణిహారమని, ఓఆర్ఆర్ పక్కన వచ్చిన పచ్చదనం హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు తెచ్చిందని పేర్కొన్నారు. ఇప్పుడు నేను కొత్తగా ప్రతిపాదిస్తున్నది డెమొగ్రఫిక్ అడ్వాంటేజ్ తెలిపారు. యూరప్,జపాన్ లాంటి దేశాలు వృద్ధాప్యంలోకి చేరుకుంటున్నాయని, ఇప్పుడు భారత్‌కు ఉన్న అడ్వాంటేజ్ యువత అని,వారిని అవకాశాలుగా మలచుకోవాలని పేర్కొన్నారు. 2047 నాటికి భారతీయులు అధిక తలసరిఆదాయం ఉన్నవారుగా మారుతారని, 2047 నాటికి 1,2,3 స్థానాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ఉంటుందని తెలిపారు. స్వాతంత్ర శతాబ్ది ఉత్సవాల నాటికి బలమైన శక్తిగా భారత్ ఎదుగుతుందని, ప్రజలు ఆర్థిక, సామాజిక సాధికారత సాధించినప్పుడే దేశం సమ్మున్నతంగా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు. 20 ఏళ్ల తర్వాత నన్ను గుర్తు పట్టకున్నా, నేను హ్యాపీ, రాష్ట్రం విడిపోయింది, అయినా నా రికార్డును ఎవరూ మార్చలేరు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# సచివాలయంలో సిఎస్ ఆకస్మిక తనిఖీలు

>> క్యాంటీన్‌కు వెళ్లి రాయితీపై అందజేస్తున్న అల్పాహారాలు, భోజన సదుపాయాలను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విభాగాన్ని సందర్శించి ఏ విధమైన సేవలు అందిస్తున్నారు.. మెరుగైన సేవలు అందించేందుకు ఎలాంటి ప్రభుత్వ సహకారం కావాలో అడిగి ఉద్యోగుల పిల్లల ప్లే స్కూలు, బ్యాంకులను, రిజర్వేషన్ కౌంటర్ అన్నింటిని సందర్శించి సేవలపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

17-12-2022 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల

నవమి రా.10-32; హస్త తె.06-18

వర్జ్యం మ.02-04 ల 03-43

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 224790
2nd Prize Rs.7000/- 30830
3rd Prize Rs.3500/-
06956 11061 28205 29456 32966
33647 35679 76501 77501 98540
4th Prize Rs.200/-
1631 2169 2195 3391 4923 5785 6392
6600 7125 9229
5th Prize Rs.100/-
1149 2312 5407 6076 6742 6966 7173
7480 8081 9909
6th Prize Rs.50/-
0064 1987 3103 4721 5833 7093 8821
0335 2069 3163 4778 5889 7097 8892
0437 2364 3200 4824 5952 7135 8960
0576 2437 3377 4885 5963 7435 9233
0666 2535 3410 5036 6016 7439 9271
0802 2569 3485 5130 6056 7812 9483
1023 2601 3561 5222 6397 7938 9704
1040 2689 3931 5293 6456 7942 9801
1084 2738 3953 5392 6522 8023 9858
1105 2946 4127 5411 6587 8161 9868
1136 2962 4247 5519 6648 8203
1216 3020 4266 5562 6818 8400
1506 3033 4502 5612 6941 8404
1879 3059 4605 5709 7031 8640
1891 3069 4678 5777 7060 8804

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 149289
2nd Prize Rs.7000/- 47487
3rd Prize Rs.3500/-
21235 43029 51017 56398 62811
64839 68578 70976 74633 95274
4th Prize Rs.200/-
1119 2352 2858 4232 5762 6777 6910
7986 8399 9596
5th Prize Rs.100/-
0164 1393 4267 4317 5419 5898 5973
7611 9342 9885
6th Prize Rs.50/-
0032 1558 3619 4590 5463 6564 8984
0179 1738 3655 4753 5476 6761 8985
0289 1931 3745 4773 5640 6959 9273
0364 2162 3796 4850 5662 6980 9274
0366 2349 3825 4862 5741 7102 9522
0369 2355 3826 4886 5769 7229 9528
0403 2454 3994 4915 5938 7418 9661
0499 2499 4053 4916 6046 7569 9684
0752 2791 4170 4996 6124 7586 9727
0786 2893 4369 5034 6173 7633 9864
0863 2909 4372 5100 6178 7660
1171 3074 4373 5157 6266 8309
1278 3099 4396 5168 6309 8369
1436 3168 4455 5368 6403 8587
1439 3350 4550 5393 6531 8916

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:16/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 598599
2nd Prize Rs.7000/- 94498
3rd Prize Rs.3500/-
13073 13215 31147 39926 50624
55814 58016 64513 68834 89611
4th Prize Rs.200/-
2114 2524 5271 5677 6203 6617 7894
9132 9246 9927
5th Prize Rs.100/-
0034 1881 2457 2991 3697 3944 5387
8253 8761 8813
6th Prize Rs.50/-
0030 1777 3294 4689 6318 7523 8905
0218 1778 3299 4965 6341 7613 9107
0322 1982 3568 5048 6376 7623 9118
0394 2141 3682 5182 6600 7643 9289
0524 2234 3779 5268 6721 8050 9299
0809 2252 3924 5364 6772 8158 9409
0882 2265 4001 5447 6834 8198 9465
0883 2275 4009 5514 6918 8257 9672
1372 2619 4050 5748 6956 8472 9920
1401 2644 4147 5916 6996 8515 9993
1501 2666 4222 5923 7101 8601
1522 2893 4309 6199 7141 8618
1524 3019 4433 6256 7241 8663
1627 3110 4508 6271 7384 8727
1725 3135 4604 6295 7438 8821

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 632707
2nd Prize Rs.7000/- 49547
3rd Prize Rs.3500/-
06839 07931 25310 35034 36556
43976 50644 52726 61100 75815
4th Prize Rs.200/-
1206 2593 3646 3712 3902 4876 6703
7239 9548 9620
5th Prize Rs.100/-
0751 0927 2849 3514 4253 4332 4845
6135 6735 7447
6th Prize Rs.50/-
0310 2171 3995 4980 6533 8291 9123
0335 2411 4185 5148 6675 8384 9177
0337 2415 4198 5223 6732 8508 9181
0345 2488 4261 5370 6817 8545 9521
0375 2636 4280 5454 6894 8559 9575
0458 3154 4292 5633 6899 8638 9580
0564 3199 4457 5656 6997 8738 9592
1153 3227 4469 5670 7014 8803 9715
1214 3293 4493 5696 7279 8847 9847
1435 3516 4596 5713 7348 8858 9888
1701 3581 4693 5870 7371 8865
1707 3742 4757 6182 7632 8948
1806 3793 4821 6331 7915 9016
2025 3878 4860 6350 8139 9023
2109 3958 4905 6423 8219 9091

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 789104
2nd Prize Rs.7000/- 63029
3rd Prize Rs.3500/-
05635 38478 39409 39481 43438
49449 52643 64902 92985 93160
4th Prize Rs.200/-
0991 1117 1680 2438 4262 4414 5026
6306 6382 6538
5th Prize Rs.100/-
0844 0999 1225 3437 4089 4715 6192
6745 8874 9358
6th Prize Rs.50/-
0062 1639 3194 4173 5661 7690 9208
0090 1692 3305 4205 5685 7759 9294
0293 1749 3306 4246 5773 7770 9425
0554 1891 3309 4417 6020 8019 9452
0642 1911 3315 4506 6077 8158 9515
0757 2022 3351 4646 6228 8175 9519
0995 2115 3522 4807 6271 8441 9549
1075 2181 3589 4953 6324 8468 9557
1236 2314 3611 4960 6617 8480 9812
1264 2362 3702 5034 6672 8726 9908
1359 2564 3762 5120 7007 8896
1375 2683 3767 5307 7102 8926
1410 2899 3771 5377 7125 8968
1472 2910 3837 5451 7503 9134
1579 3167 3971 5598 7540 9207

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 482655
2nd Prize Rs.7000/- 75557
3rd Prize Rs.3500/-
05675 17333 42496 47647 53834
57074 62100 74715 74980 80076
4th Prize Rs.200/-
0746 1146 1472 6448 7433 7539 8434
8588 9400 9824
5th Prize Rs.100/-
0222 2169 2930 3123 5038 5070 5876
6512 9028 9215
6th Prize Rs.50/-
0002 1693 2961 3937 5266 7051 8850
0053 1694 3227 3949 5332 7194 9023
0059 1918 3236 4068 5350 7374 9094
0251 1923 3273 4132 5535 7441 9236
0383 1944 3384 4181 5710 7584 9367
0404 1953 3421 4297 5806 7640 9409
0537 2109 3529 4345 6012 7867 9421
0569 2142 3564 4447 6167 7891 9437
0717 2215 3720 4845 6205 7920 9604
0867 2308 3749 4872 6258 8161 9849
1068 2749 3757 4920 6401 8164
1150 2759 3791 5053 6424 8283
1158 2870 3833 5184 6497 8427
1541 2894 3911 5198 6952 8474
1667 2915 3912 5219 7007 8815

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 876713
2nd Prize Rs.7000/- 36700
3rd Prize Rs.3500/-
06925 16334 36655 53632 54769
76845 79127 89303 91637 95284
4th Prize Rs.200/-
0125 0597 1071 2059 3910 5950 7200
8094 8613 9066
5th Prize Rs.100/-
0671 2830 2931 2937 3372 4123 4165
6489 7925 9236
6th Prize Rs.50/-
0038 1716 3272 4416 5349 7488 8759
0070 1889 3315 4546 5463 7637 8867
0225 2069 3402 4593 5599 7726 9147
0687 2148 3418 4619 5698 7789 9215
0791 2175 3470 4625 5708 7791 9380
0881 2190 3501 4645 5953 7820 9728
0891 2379 3516 4782 6060 7860 9784
1001 2407 3532 4801 6211 7873 9879
1078 2513 3571 4894 6217 7879 9937
1262 2535 3644 4956 6235 7902 9963
1301 2734 3654 4999 6427 8046
1373 2763 3705 5021 6612 8166
1413 2792 3966 5157 6699 8239
1525 3118 4131 5237 7217 8412
1541 3167 4278 5255 7230 8711

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 624100
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
18413 19053 23377 36084 62523
75528 76113 78792 85509 94492
4th Prize Rs.200/-
0527 1876 2063 2156 2558 4538 5257
5872 7070 9079
5th Prize Rs.100/-
0243 2724 3103 5452 5692 6569 7164
8047 8529 9831
6th Prize Rs.50/-
0067 1314 2353 3818 5658 7156 9396
0248 1347 2420 4018 5662 7250 9531
0291 1384 2611 4042 5739 7984 9611
0300 1487 2650 4109 5756 8034 9691
0327 1579 2672 4197 5781 8092 9699
0328 1702 2705 4304 5899 8167 9726
0379 1722 2721 4430 5951 8339 9729
0510 1833 2788 4494 6663 8394 9745
0588 1853 2862 4756 6783 8728 9765
0624 1887 3025 4975 6791 8791 9788
0699 1923 3259 4982 6866 8972
0776 2024 3336 5078 7015 8977
0853 2086 3421 5090 7027 9085
1037 2307 3449 5134 7088 9141
1057 2347 3767 5389 7103 9283

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 734408
2nd Prize Rs.7000/- 32718
3rd Prize Rs.3500/-
07848 12516 35633 41280 51360
56538 59307 64860 65811 81202
4th Prize Rs.200/-
2190 3844 4876 5577 6563 7960 8265
8377 8671 9448
5th Prize Rs.100/-
0961 2145 4916 5329 5402 5793 6416
6831 8937 9693
6th Prize Rs.50/-
0360 1944 3309 5197 6652 7610 9276
0433 1987 3596 5312 6827 7720 9340
0578 2030 3706 5436 6858 8311 9375
0639 2093 3740 5488 6894 8358 9376
0875 2177 3800 5662 7041 8497 9407
0920 2355 3948 5787 7088 8504 9432
1091 2361 4016 5883 7353 8513 9789
1229 2444 4076 5940 7414 8522 9939
1343 2596 4181 5946 7421 8691 9978
1417 3013 4378 5969 7435 8716 9980
1621 3015 4669 6113 7481 8899
1632 3079 4888 6204 7499 8984
1691 3110 5055 6459 7538 9177
1714 3166 5101 6562 7576 9188
1731 3266 5163 6616 7594 9229

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 937520
2nd Prize Rs.7000/- 53642
3rd Prize Rs.3500/-
07443 32099 39185 40521 52339
60851 83052 91117 92090 96483
4th Prize Rs.200/-
0423 1417 1709 1904 3471 5383 5776
5816 6266 7647
5th Prize Rs.100/-
0432 0902 2727 3216 3981 6478 8750
9173 9351 9889
6th Prize Rs.50/-
0023 0674 2667 4180 6519 7650 8735
0028 0737 2730 4199 6733 7717 8855
0089 0835 2737 4352 6831 7762 8921
0094 0988 2835 4660 6903 7784 9108
0110 1052 3065 4958 7124 7808 9250
0127 1370 3086 5096 7134 7849 9411
0139 1386 3209 5233 7178 7940 9674
0189 1794 3323 5634 7219 8114 9833
0220 2170 3331 5662 7260 8206 9844
0386 2220 3704 5877 7349 8352 9890
0452 2335 3710 5957 7383 8424
0530 2479 3866 6207 7467 8481
0534 2487 3886 6389 7493 8531
0593 2502 3939 6477 7531 8569
0629 2646 4012 6488 7645 8591

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 379918
2nd Prize Rs.7000/- 35519
3rd Prize Rs.3500/-
13214 24111 46143 57133 57504
68403 79211 79687 81512 92761
4th Prize Rs.200/-
0249 3772 5119 5461 5574 7319 7626
8205 8820 9216
5th Prize Rs.100/-
3797 4899 5340 6062 6768 6800 9237
9487 9489 9544
6th Prize Rs.50/-
0194 1184 2211 4449 5943 7506 8614
0268 1240 2248 4537 6029 7537 8635
0284 1288 2266 4574 6083 7582 8647
0287 1318 2275 4696 6190 7590 8681
0472 1321 2531 4924 6460 7920 8831
0504 1384 2608 5283 6716 7982 9258
0822 1538 2859 5314 6811 8043 9385
0832 1592 3299 5411 6828 8106 9568
0855 1735 3393 5414 6900 8119 9785
0884 1748 3691 5723 7037 8209 9912
0890 1946 3768 5724 7057 8274
1012 1979 3912 5763 7180 8363
1029 2013 4032 5830 7328 8500
1080 2077 4181 5895 7436 8522
1082 2200 4407 5931 7487 8525

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 745842
2nd Prize Rs.7000/- 67984
3rd Prize Rs.3500/-
12379 23504 34550 45439 56773
67381 78515 89276 89959 91289
4th Prize Rs.200/-
1693 1946 2486 4451 6195 6376 7864
7893 8419 9106
5th Prize Rs.100/-
0206 0308 1029 1272 2920 3184 4634
4810 5629 8706
6th Prize Rs.50/-
0317 1618 3022 4255 5540 7508 8949
0330 1784 3047 4403 5614 7788 8959
0356 1847 3113 4656 5656 7989 8980
0424 1886 3215 4811 5825 8092 9224
0426 1972 3269 4814 5948 8171 9566
0527 2014 3322 4828 5963 8189 9707
0645 2102 3350 4911 6017 8192 9743
0743 2232 3430 4968 6051 8323 9829
0958 2299 3636 4999 6139 8357 9946
1111 2572 3779 5033 6225 8377 9999
1330 2748 3809 5161 6791 8439
1349 2803 3997 5210 6823 8552
1427 2814 4033 5219 7173 8585
1533 2829 4201 5264 7370 8687
1534 2837 4233 5363 7470 8875

# 'సుప్రీం' బెంచ్‌లకు విరామం

>> నంగా శుక్రవారం మాత్రమే ఉంటుందని కూడా తెలియజేసారు. టాప్‌కోర్టు జనవరి రెండవ తేదీ పునఃప్రారంభం అవుతుందని ప్రకటించారు. అంతకుముందు కూడా ఇలా కోర్టు వెకేషన్లపై చర్చలు వచ్చాయి. మాజీ చీఫ్‌జస్టిస్ ఎన్‌విరమణ కూడా గతంలో ఈ విషయమై స్పందిస్తూ న్యాయమూర్తులు కేవలం హాలిడేలు ఎంజాయ్‌చేయడంకోసం కాదని ఈ కోర్టు వెకేషన్లు అని వెల్లడించిన సంగతి తెలిసిందే. రాంచిలో గత జులైలో జస్టిస్‌ఎస్‌బి సిన్హా మెమోరియల్ ప్రసంగంలో మాట్లాడుతూ లైఫ్ ఆఫ్ జెడ్జి అన్న అంశంపై రమణ స్పందించి ఈ వ్యాఖ్యలుచేసారు. న్యాయమూర్తులు కొన్ని సందర్భాల్లో నిద్రలేని రాత్రులు కూడా గడుపుతారని, వారి నిర్ణయాలు పునరాలోచనకు ఈ సమయం పడుతుందని అన్నారు. కొంతమందిలో న్యాయమూర్తులు ఎంతో సుఖవంతమైన జీవనం కోసం కోర్టు వెకేషన్‌లలో ఉంటారని వచ్చిన వాదనలు కేవలం అపోహలు మాత్రమేనని ఉదయం పదినుంచి సాయంత్రం నాలుగు గంటలవరకే విధులు ఉన్నాయని వారి శెలవుల్లో వారు ఎంజాయ్‌చేస్తారన్న వ్యాఖ్యలు అపోహలు మాత్రమేనన్నారు. కొన్నిసార్లు వారాంతాల్లోకూడా పనిచేస్తారని, కోర్టు శెలవుల్లోకూడా పనిచేయాల్సి ఉంటుందని, పెండింగ్ తీర్పులను సిబ్బందికి వివరించాల్సిన అవసరం ఉంటుందని, కొన్నిసార్లు ఎలాంటి సుఖసంతోషాలకు కూడా దూరంగా ఉండాల్సి ఉంటుందని ఆనాడు జస్టిస్‌రమణ పేర్కొన్నారు. అదేవిధంగా ఢిల్లీహైకోర్టుమాజీ జడ్జి జస్టిస్ జయంత్‌నాథ్ గత ఏడాది నవంబరులో ఒక అంశంపై మాట్లాడుతూ స్కూళ్ల మాదిరిగా కోర్టులు కూడా వెకేషన్లకు వెళుతుండటం మంచిది కాదని,వారి ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు ఈ వెకేషన్లు ఉపకరిస్తాయని, సవ్యదిశలో ఈ అపోహాలను తొలగించాలని సూచించారు. దీర్ఘకాలం పెండింగ్‌కేసులతో కోర్టులు సతమతం అవుతున్నాయని, కోర్టుల్లోనే జాప్యం జరుగుతోందని సామాన్య మానవునికి అపోహాలున్నాయని, వెకేషన్లవల్లనే జాప్యం అన్న అపోహాలు మరింతగా ఉన్నాయని అయితేఖాళీల భర్తీగురించి ఎవ్వరూ మాట్లాడటంలేదన్నారు. జస్టిస్ నాథ్‌మాట్లాడుతూ ప్రజల అపోహాలు వాస్తవంకాదన్నారు. అలాగే గురువారం పార్లమెంటులో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడుతూ మొత్తం 1108 మంది న్యాయమూర్తులకుగాను 777 మంది పనిచేస్తున్నారని, 25 హైకోర్టుల్లో వీరంతా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికీ 30శాతం అంటే 331 మంది ఖాళీలను భర్తీచేయాల్సి ఉందని చెప్పారు. 331 ఖాళీల్లో ప్రస్తుతం 147ప్రతిపాదనలు వివిధ హైకోర్టులకు సంబంధించి అందాయని, వాటిని ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హైకోర్టు కొల్లిజియంలనుంచి 184 ఖాళీలకు సంబంధించి ప్రతిపాదనలు రావాల్సి ఉందన్నారు. అంతేకాకుండా రిజిజు మాట్లాడుతూ ఈనెల 9వతేదీవరకూ ప్రభుత్వం రికార్డుస్థాయిలో 165మందిన్యాయమూర్తులను వివిధ హైకోర్టుల్లో నియమించిందని తెలిపారు.

# ఇఒకు ఊరట

>> లంటూ ముగ్గురు ఉద్యోగులు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం ఉద్యోగులకు అనుకూలంగా తీర్పుచెప్పింది. వారిని కోర్టు తీర్పు గడువులోపు క్రమబద్ధీకరించాలని టిటిడి ఇఒకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అమలుచేయడంలో టిటిడి జాప్యం చేసింది. దీనిపై ఉద్యోగులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ టిటిడి ఇఒ ధర్మారెడ్డికి శిక్ష, జరి మానా విధిస్తూ మూడురోజుల క్రిందట సింగిల్‌జడ్జి తీర్పుచెప్పారు. అయితే అప్పటికే ఈ వ్యవహారంపై టిటిడి తరపున హైకోర్టు డివిజన్‌బెంచ్‌ను ఆశ్ర యించి, అప్పీలు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి తీర్పువెలువడిన రోజే కొన్నిగంటల్లోపే డివిజన్ బెంచ్ స్టే విధించింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి తీర్పుపై తాత్కాలికంగా స్టే విధించింది. ఇదిలా ఉండగా టిటిడిలో కాంట్రాక్టు విధానంలో అన్ని విభాగాల్లో వేలాదిమంది ఉద్యోగులు సేవలందిస్తు న్నారు. నిబంధనల ప్రకారం ఏళ్లతరబడి సేవలం దిస్తున్న వారి విషయంలో టిటిడి వ్యవహరించే విధానం ఏమనేదిపూర్తి వివరాలతో హైకోర్టుకు మరోసారి నివేదిక సమర్పించనున్నారు.

# మే 7న నీట్ పరీక్ష

>>హించే నగరాలను ప్రకటిస్తారు. అడ్మిట్ కార్డులను జనవరి 3వ వారంలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. పరీక్షలను జనవరి 24, 25, 27, 28, 29, 30, 31 తేదీల్లో నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పరీక్షా కేంద్రం, తేది, ఏ షిఫ్ట్ అనేది అడ్మిట్ కార్డులో ఉంటుందని ఎన్‌టీఏ ప్రకటించింది. జెఇఇ మెయిన్-2023ని మొత్తం 13 భాషల్లో నిర్వహించనుంది. జేఈఈ మెయిన్-2023 సెషన్-2ను ఏప్రిల్‌లో 26 నుంచి 29 వరకు నిర్వహించనుంది. సెషన్-1లో పేపర్-1, పేపర్-2కి పరీక్షను నిర్వహించనుండగా.. సెషన్-2లో పేపర్-1కి మాత్రమే పరీక్షను నిర్వహిస్తారు. రెండు సెషన్‌ల అనంతరం అర్హత సాధించిన వారికి జెఇఇ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తారు. మే 7న నిర్వహించనున్న నీట్-2023కి సంబంధించిన నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

# అగ్రశ్రేణికి చేరిన విశాఖ నగరం

>> (చెన్నై) రాష్ట్రాల మాదిరగా ఆంధ్రప్రదేశ్‌కు కూడా పోర్ట్ సిటీ, ఎమర్జింగ్ గ్లోబల్ సిటీ అయిన విశాఖ పట్నం రాజధాని కావడం నిజంగా ప్రజలకు మేలు చేసే పరిణామమని చెప్పారు.ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే టిడిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతే ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా తెలుగుదేశం పార్టీ ఎందుకు పారిపోయిందని ప్రశ్నించారు. అధికారంపోతే ఎవరైనా అందుకు కారణాలేమిటో విశ్లేషించుకుంటారని, కాని చంద్రబాబు మాత్రం జనాన్ని తిట్టడంతోనే పొద్దు పుచ్చుతున్నాడని అన్నారు. చంద్రబాబునాయుడు ఒకసారి జమిలీ అంటాడు మరోసారి ముందస్తుంటూ ముచ్చటిస్తాడు, ఇంకోసారి రేపే ఎన్నికలంటూ పొంతన లేని వ్యాఖ్యాలు చేస్తున్నాడని చెప్పారు. బాబు తన భవిష్యత్తు తలుచుకుని కుమిలిపోతున్నాడని, ఆయన రాజకీయ భవిష్యత్ అంతా అంధకారంగా కనబడుతోందని విజయసాయిరెడ్డి తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులతో పరిచయం. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. గృహ యోగం.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా సహాయం చేస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**తుల:** ఊహించని సంఘటనలు ఎదురవుతాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** వ్యాపారులకు అనుకోని చోట స్వల్ప నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. సంయమనంతో వ్యవహరించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.66 కోట్లు

మరణాలు-66.68 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 162

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 4

మృతులు -0



# తిరుమలలో అన్నమయ్య ఇల్లు, మండపం పునర్ నిర్మించాలి

## అన్నమయ్యకళాక్షేత్రం భారీ ర్యాలీ

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రియభక్తుడు, పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్య నివసించిన ఇంటిని, కొండపై మండపాన్ని టిటిడి పునర్నించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేశారు. అన్నమయ్య గృహసాధన సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రం,జైభారత్, చినుకు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం మధ్యాహ్నం తిరుపతి కపిల తీర్థం కూడలి నుంచి అన్నమయ్య కీర్తనలను పాడుకుంటూ భారీగా ర్యాలీగా టిటిడి పరిపాలన భవనం వద్దకు చేరారు. ఇక్కడ అన్నమయ్య ఇంటిసాధన కోసం ఉమ్మడిరాష్ట్రంలో సేకరించిన 11.50లక్షలమంది సంతకాలను టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్యకళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి మాట్లాడుతూ పదకవితా పితామహుడు ,తొలి వాగ్గేయకారుడుఅన్నమయ్యఇంటిని తిరుమల కొండపై మాస్టర్‌ప్లాన్‌లో 2003 లో కూల్చేశారని, టిటిడి ఘోరమైన అపచారానికి పాల్పడిందని అన్నారు. కోట్లాదిమంది తెలుగుప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధి చేపడుతున్న టిటిడి తిరుమలలో మళ్ళీఅన్నమయ్య ఇంటిని, మండపాన్ని పునర్‌నిర్మించాలని ఈ సందర్భంగా కళాకారులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యగృహసాధన సమితికమిటీ రాష్ట్రకార్యదర్శి త్రిమూర్తులు, వీరబ్రహ్మేంద్రస్వామి ముని మన వళ్ళు వీరభట్లయ్య, కోవిదా సహోదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అనూహ్యారెడ్డి, పిఎస్ మూర్తి, కళాకారులు పాల్గొన్నారు.

# నెల్లూరు కోర్టులో ఫైళ్ల గల్లంతుపై దర్యాప్తు చేపట్టిన చెన్నై సీబీఐ

## సిబిఐ అడిషినల్ ఎస్పీ టి.ఆనంద్ కృష్ణ, సిఐ టి.రాజశేఖర్‌లు నెల్లూరు రాక

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోర్టులో క్రితం ఫైళ్ల చోరీ జరిగిన వ్యవహారంపై చెన్నై సీబీఐ రంగంలోకి దిగింది. ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కేసు వ్యవహారానికి చెందిన ఫైళ్ల నాలుగో మున్సిపల్‌స్టేట్ కోర్టులో చోరీకి గురయ్యాయి. ఈ కేసుపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ జిల్లా జడ్జి యామిని ఏపీ ధర్మస్థానానికి నివేదించింది. దానిపై స్పందించిన ఏపీ హైకోర్టు ధర్మాసనం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసును చెన్నై సీబీఐ విభాగం దర్యాప్తు చేపట్టింది. శుక్రవారం చెన్నై సీబీఐ అడిషినల్ ఎస్పీ ఆనందకృష్ణ, సీఐ టి.రాజశేఖర్‌లు జిల్లాకు రెండు బృందాలుగా నెల్లూరు నగరానికి చేరుకున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాల సేకరణ చేపట్టారు. కోర్టులో ఫైల్ చోరీ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే నిందితులను పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ఆ ఫైళ్ల వివరాలను సీబీఐ అధికారులు క్షుణ్ణంగా సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అందుబాటులో లేరని తెలిసింది. సీబీఐ అధికారులకు జిల్లా ఎస్పీ విజయరావు అందుబాటులోకి వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో వివరాలను సేకరించనున్నారని సమాచారం.

# ఎపి ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్

## రూ.500 నామినేషన్ ఫీజు, జనవరి 31న ఎన్నికలు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఏపీ ఎన్జీఓ హోంలో 2023 జనవరి 31న ఎన్నికలు జరుగనున్నాయి. అదే రోజున ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. వచ్చే సంవత్సరం జనవరి 18న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతుంది. రూ.500లు నామినేషన్ ఫీజుగా నిర్ణయించారు. జనవరి 19న తుది జాబితాను ప్రకటిస్తారు.ఏపీలో ఉద్యోగులు పలు కీలకసమస్యలపై ముఖ్యంగా సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అదే సమయంలో ఉద్యోగులు అతితక్కువ పిట్‌మెంట్‌పై పీఆర్సీ అమలు విషయంలో ప్రస్తుత ఎన్జీవో కార్యవర్గం వ్యవహ రించిన తీరు పట్ల కొంత మంది ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వంపై సరైన వత్తిడి చేయలేదని ఆరోపించారు.11వ పీఆర్సీ అంశంలోను ఉద్యోగసంఘం సరిగ్గా వ్యవహరించడం లేదనే అభియోగాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్జీవోల సంఘ ఎన్నికలకు ప్రాధాన్యత చోటు చేసుకుంది. అయితే ఎన్జీవోస్ సంఘానికి ఎన్నికలు కేవలం లాంఛనమేనని,ప్రస్తుత కార్యవర్గమే ఏకగ్రీవమవుతుందని పలువురు సీనియర్ ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రస్తుత కార్యవర్గం అత్యంత సమర్ధవంతంగా వ్యవహరించిందని, పీఆర్సీ గడువు మీరకుండాసమయస్ఫూర్తితో వ్యవహరించిందని వారంటున్నారు.

# 2023 సంవత్సరానికి ఆధికారిక సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం 2023లో అమలు చేసే సెలవులను ప్రకటించింది.ఇందులో ప్రభుత్వ కార్యాలయాలకు 23 సాధారణ సెలవులు,22ఐచ్చిక(ఓహెచ్)సెలవులున్నాయి.రంజాన్,బక్రీద్,మొహరం,మిలాద్ ఉన్ నబీతో పాటు తిథులను బట్టి వచ్చే హిందు పండుగల్లో మార్పులుంటాయని, వాటిని ముందుగానే పత్రికా ప్రకటన ద్వారా,మెయిల్‌లో ఉత్తర్వుల ద్వారా తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది.ఉగాది, శ్రీరామనవమి, వినాయక చవితి పండుగల్లో యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నతాధికారుల అనుమతితో ఐదు ఐచ్చిక శెలవులను పొందేందుకు వీలు కల్పించింది.వచ్చే ఏడాది మూడు సాధారణ సెలవులు,సంక్రాంతి,దుర్గాష్టమి, దీపావళి పండుగలు ఆదివారం వచ్చాయి. ఒక పండుగ రెండవ శనివారం వచ్చింది.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ప్రకటించిన సెలవుల పట్ల యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.సంప్రదాయక పండుగులైన ఉగాది, శ్రీరామనవమి, వినాయక చవితికి సెలవులు ఇవ్వకపోవడం సరికాదని వ్యాఖ్యానించింది.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్జీవోల నాయకుడు బండి శ్రీనివాసరావు

# వైఎస్సార్సీ ఆధికారిక సమావేశానికి హాజరైన వల్లభనేని, రాపాక

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు చెందిన ఏకైక శాసనసభ్యుడు రాపాక వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీలు అధికార పార్టీకి శాసనసభ్యులు,నియోజకవర్గ ఇన్‌చార్జ్లీ,సమన్వయకర్తల సమావేశానికి హాజరయ్యారు.వీరు అధికార పార్టీకి శాసనసభలో మద్దతుగా ప్రకటించారు. రాపాకపై జనసేన పార్టీ అధికారికంగా చర్యలు తీసుకోకున్నా, అతన్ని పట్టించుకోవడం మానేసింది. టీడీపీ వంశీని పార్టీ సస్పెండ్ చేసింది.ఈ క్రమంలో వంశీ, రాపాకలు సీఎం జగన్ నిర్వహించిన వైకాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు. దీంతో వీరిని వైకాంగ్రెస్‌పార్టీ తమ వారిగా అధికారికంగా గుర్తించినట్లవుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశలో తమ పార్టీ ఎంఎల్ఏలకు తరచు దశదిశా నిర్దేశనం చేస్తున్నారు. గడప,గడపకు కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఆదేశిస్తున్నారు. రాపాక,వల్లభనేని ఇప్పటికే తమ గ్రామాల్లో గడప,గడపకు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అయితే ఈ ఇద్దరు శాసనసభ్యులకు తమ,తమ నియోజకవర్గాల్లో వర్గపోరు స్పష్టంగా ఉంది. తరచు ఈ పోరు బజారున పడుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరికీ వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థిత్వం లభిస్తుందా? అనే సందేహాలు తలెత్తాయి.వంశీ వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి తానే అధికార పార్టీ అభ్యర్థినని ప్రకటించుకున్న సందర్భాలు ఉన్నాయి. ఆ మేరకు ఆయన నియోజకవర్గంలో స్థానికంగా అధికారపార్టీలోని ఒకవర్గం నుంచి విమర్శలను ఎదుర్కొన్నారు. రాపాకకు రాజోలులో దాదాపు ఇదేపరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో రాపాక, వల్లభనేనిలు వైకాంగ్రెస్ పార్టీ అధికారిక సమావేశానికి హాజరు కావడం విశేషం.

# ఉద్యోగుల జీవితాలను చులకన చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది

## ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలను చులకన చేసే విధంగా వ్యవహరిస్తోందని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివారావు ఆరోపించారు. దీనికి ప్రభుత్వం భవిష్యత్తులో గట్టి మూల్యం చెల్లించాల్సి వస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి కూలీలకన్నా అత్యంత దారుణంగా మారిందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగులు పాలు, కూరగాయలు,బ్యాంకుల వాళ్ళ దగ్గర కూడా ఉద్యోగులు లోకువగా మారే పరిస్థితులు ప్రభుత్వం కల్పించిందన్నారు.ఇటువంటి దుస్థితి ఎప్పుడు లేదన్నారు.ఉద్యోగులకు బ్యాంకులు రుణాలు కూడా ఇవ్వడం లేదన్నారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు కేవలం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే శ్రమిస్తాయన్నారు.పోరాటాల విషయంలోను ఉద్యోగ సంఘాలు రాజీపడవన్నారు.కొందరంటున్నట్లు ఏ ప్రభుత్వంతోను ఉద్యోగ సంఘాలకు లాలూచీ లేదన్నారు. ఉద్యోగుల ఉద్యమాన్ని ఎప్పుడు నేతలు తాకట్టు పెట్టలేదన్నారు.ఉద్యోగులు నెలంతా పనిచేస్తే 30న జీతం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఒక్క నెల జీతం రాకపోతేనే ఇబ్బందులు పడతామన్నారు. అటువంటిది కాంట్రాక్టు,ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల బకాయిలు పెడితే ఏలా?,ఉద్యోగులకు జీతాలు చెల్లించాకే ఐఏఎస్‌లేకు ఇస్తామని నోటి మాటగా చెప్పిన ప్రభుత్వం ఆ మాటపై నిలడడలేదన్నారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి 62యేళ్ల ఉద్యోగ విరమణ వయసు వర్తింపచేయాలన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు బదిలీ ప్రక్రియను చేపట్టాలన్నారు.జీపీఎఫ్ నిధులను ఉద్యోగులకు ఇవ్వకుండా ప్రభుత్వం వాడకోవడమేంటని ప్రశ్నించారు.వైఎస్సార్ సామాజిక ఫించన్లను ఒకటో తేదీనే ఇస్తున్న ప్రభుత్వం పెన్షనర్లుకు కూడా అదే ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యల విషయంలో తాము చూస్తు ఊరుకునేది లేదన్నారు. సంక్షేమపథకాలు అమలుచేస్తున్న ఉద్యోగులను సంక్షోభంలోకి నెడుతున్నాంన్నారు.ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంపై ప్రత్యక్ష కార్యచరణ చేపడతామన్నారు. విద్యాసాగర్ సహా పలువురు ఎన్జీవోస్ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వేదవిజ్ఞానాన్ని మరింత వ్యాప్తి చేయాలి

## వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో వక్తలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై ధర్మగిరిలో ఉన్న వేద విజ్ఞానపీఠం దక్షిణ భారతదేశంలోనే అతిపు రాతన వేద శిక్షణ సంస్థఅని, ఇక్కడ పట్టభద్రులైన వేదవిద్యార్థులు వేదవిద్యను మరింత అభివృద్ధి చేసి, వేదవిజ్ఞానాన్ని వ్యాప్తిచేయాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం వేదవిజ్ఞానాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తున్న టిటిడి యాజమాన్యాన్ని అభినందిం చారు. తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం స్నాతకోత్స వం శుక్రవారం ఉదయం వేడుకగా జరిగింది. ఈ వేదవిజ్ఞానపాఠశాలలో వేదవిద్యనభ్యసించి, నేడు తిరుమల ఆలయంలో స్వామివారి కైంకర్యాలు నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తున్న పెద్దజీ యంగారు, చిన్నజీయంగారు ముఖ్యఅతిధులుగా పాల్గొని వేదవిద్యార్థులకు అనుగ్ర హాభాషణం చేశారు. టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి విశిష్ట అతిధిగా పాల్గొని పట్టభద్రులైన 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన 113మంది వేదవిద్యార్థులకు సర్టిఫికెట్లతోబాటు వెండి డాలర్లు ప్రదానం చేశారు. తిరుమల ధర్మగిరిలో 138ఏళ్ళ చరిత్ర కలిగిన వేదవిజ్ఞానపీఠం 128వ స్నాతకోత్స వం జియ్యంగార్ల సమక్షంలో జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, టిటిడి విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, వైదిక విభాగాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవులకు రెండేళ్లు.. నాయకులకు కన్నీళ్లు



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, డిసెంబరు 16 ప్రభాతవార్త బ్యూరో:** ఎలాంటి ఫలితాలివ్వని బిసి కార్పొరేషన్ల ఏర్పాటు ద్వారా జగన్‌రెడ్డి చేసిన మోసానికి రెండేళ్ల గడువు ముగిసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దుయ్యబట్టారు. ఆయన శుక్రవారం అనంతపురంలో విలేకర్లతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారిని ఉద్ధరించేందుకని నమ్మించిన 56 బిసి కార్పొరేషన్ల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిందని, వాటి వల్ల ఒకరికి కూడా మేలు కలగలేదని పేర్కొన్నారు. వైసీపీకి పని చేసిన 56 మంది ఛైర్మన్లుగా, మరో 672 మంది డైరెక్టర్లుగా పదవులు పొందినా అవి అలంకార ప్రాయంగా మిగిలాయన్నారు. పది మందికి సాయం చేయలేని సదరు పదవులు పోయినందుకు చాలా మంది ఈ రోజు సంతోషపడి ఉంటారన్నారు. ఛైర్మన్లుగా ఎంపికైన వారు తొలినాళ్లలో తమతమ సామాజిక వర్గాలకు ఎంతో సాయపడతామని భావించారన్నారు. రెండేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే మునుపటి గౌరవం కూడా వారికిప్పుడు ఆయా సామాజిక వర్గాల్లో లభించడంలేదన్నారు. ఎందుకూ కొరగాని పదవులిచ్చి జగన్‌రెడ్డి సొంతపార్టీ నాయకులనే అవమానాలకు, మానసిక క్షోభకు గురిచేశారని విమర్శించారు. తెలుగు దేశం పాలనలో 4.40లక్షలమంది బిసిలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన బిసి కార్పొరేషన్లను జగన్‌రెడ్డి పూర్తినిర్వీర్యంగా మార్చికోటిమంది బిసిలకు నమ్మకద్రోహం చేశారన్నారు. ఆదరణ ద్వారా ఆధునికపనిముట్లు అందుకునేఎందరో బిసిలు తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశాన్ని జగన్‌రెడ్డి పోగొట్టాడన్నారు. ఇలాంటి అన్ని అంశాల్లో బిసిలను మోసగించిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పేందుకు బిసిలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# డబ్లింగ్ రైలు మార్గం పనులతో వాస్కో వెళ్లే రైళ్లు హుబ్లీ వరకే..!

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** హౌరా-వాస్కోడిగామా-హౌరా ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలురైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని, క్యాజల్ రాక్-వాస్కోడిగామా సెక్షన్‌లో డబ్లింగ్ రైలు మార్గం పనులు తుదివరకు చేరుకున్నాయి. దీంతో ఈ మార్గంలో తిరిగే నెంబర్ 18047 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 02, 03, 05, 07, 09, 10, 12, 14, 16, 17 షాలిమార్ నుంచి వాస్కోడి గామాకు బయల్దేరే నెంబర్ 1807 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు, వాస్కోడి గామా నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 18048 పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 05, 06, 08, 10, 12, 13, 15, 17, 19, 20 తేదీల్లో హుబ్లీ-వాస్కోడి గామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో రైల్వే శాఖ ప్రకటించినర ఈ నిర్ణీతతేదీల్లో షాలిమార్-వాస్కోడిగామా-షాలిమార్‌ల మధ్య తిరిగే నెంబర్ 1804/48పెద్ద అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు జనవరి నెలలోని ఈతేదీల్లో షాలిమార్-హుబ్లీల మధ్య మాత్రమే రాకపోకలు సాగిస్తాయన్నారు.



డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

# అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయండి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిఆర్‌ఎంకు వినతి

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 16 ప్రభాతవార్త:** అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో లిఫ్టులు ఎస్కులేటర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుంతకల్లు డిఆర్‌ఎం కార్యాలయంలో డి.జగదీష్ డిఆర్‌ఎం వెంకటరమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా అనంతపురం, ధర్మవరం స్టేషన్లలో ప్రయాణించే ప్రయాణికులకు ప్లాట్ ఫారం నుంచి మరో ప్లాట్‌ఫాంలోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని దక్షిణ మధ్య రైల్వే డిఆర్‌ఎం ప్రయాణికుల సమస్యను గ్రహించి లిఫ్టులు, ఎక్సలేటర్లు తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఒక్కొక్క ప్లాట్‌ఫారంలో ఒక్కొక్క లిఫ్ట్ ఉందని ప్రయాణికులకు ప్రతి ప్లాట్‌ఫాంలో ఎస్కలేటర్ అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, తల్లులు, వృద్ధులు, అనేక మంది ఇబ్బందులు పడుతూన్నరని అన్నారు. రాత్రి వేళల్లో ఎస్కలేటర్లు లిఫ్టులు పనిచేయడం లేదన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ప్లాట్‌ఫారం నుంచి లిఫ్టులు ఎస్కలేటర్లు 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని డిఆర్‌ఎంను కోరారు. కరోనా సమయంలో గుంతకల్లు స్టేషన్ నుంచి వచ్చిపోయే రైళ్లను కొన్ని రద్దు చేశారని వాటిని మరల పునరుద్ధరించాలని కోరారు. వాటిలో యశ్వంతపూర్ నుంచి విజయవాడకు, అదే విధంగా కొల్లాపూర్ నుంచి సికింద్రాబాద్, అదే విధంగా యశ్వంతపూర్ నుంచి గుంతకల్లు మీదుగా టాటానగర్, అదే విధంగా ట్రైన్ నెంబర్ 22157 మెయిల్ ట్రైన్ మధ్యాహ్నం కాకుండా సాయంత్రానికి టైం మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాముదాయల్, సిపిఐ నాయకులు దేవేంద్ర, మల్లయ్య, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళా భరితం- యువజనోత్సవ సంబరం




విభిన్న రూపాలతో ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు16, ప్రభాతవార్త:** యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న యువజనోత్సవాల్లో యువత ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. జానపద కళలు ఉట్టిపడేలా చేసిన గిరిజన నృత్యాలు ఆలోచింప చేశాయి. రెండవ రోజు యువజనోత్సవాలు నేత్రోత్సవంగా జరిగాయి. వికసనమే తప్ప ముకుళనం ఎరుగని విద్యా కేంద్రంగా విశ్వాస ఎగురవేసిన మేధో చైతన్య బావుటాగా ఏఎన్‌యు ఖ్యాతి మరోసారి ఈ యువజనోత్సవాలతో విఖ్యాతి గాంచినది. విద్యార్థుల సాహిత్య, నృత్య, నాటక రంగాల ప్రదర్శనల్లో చూపిన చాతుర్యం వీక్షకులను ఆనందపరవశుల్ని చేసింది. మనిషి జీవితాన అతన సమగ్ర వికాసానికి దోమదపడే విద్య ప్రాధాన్యత తెలియజెప్పే ప్రదర్శన విలువలతో సాగి అందరి మెప్పును పొందింది. ప్రభుత్వ, అభ్యుదయ, సంక్షేమ పథకాలను ఎలా వినియోగించుకుని లబ్ధిపొందాలో అవగాహన కలిగించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ దేశ సంస్కృతిని, సాంప్రదాయాన్ని నిలబెట్టడంలో నేటి యువత తక్కువ కాదని ఇచ్చిన సందేశం ఆదర్శంగా నిలిచింది. సంక్రాంతి వంటి పండుగల వేళ తెలుగు లోగిళ్ళ వాతావర్ణాన్ని, కళ్ళకు కట్టినట్లు చూపుతూ వాటిని సంరక్షించుకోవల్సిన బాధ్యతను గుర్తు చేస్తు సాగిన ప్రదర్శన ఆద్యంతం రసవత్తరంగా సాగింది. రెండవ రోజు ప్రదర్శనలను వైస్-ఛాన్సలర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, యువజనోత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య కె.సునీత, ఇతర కమిటీల కన్వీనర్లు, సభ్యులు పర్యవేక్షించారు. కాగా, శనివారంతో యువజనోత్సవాలు ముగియనున్నాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్.కె.రోజా, బర్నింగ్ స్టార్‌గా ఎదిగిన వర్ధమాన హీరో సంపూర్ణేష్‌బాబులు రానున్నారని వీసి తెలిపారు.





# గోవిందనామస్మరణలతో మార్మోగిన రామనగర జిల్లా స్టేడియం

## కన్నులపండువగా వెంకన్న కల్యాణం

**తిరుమల, డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక బెంగుళూరు నగరంలోని రామనగర జిల్లా స్టేడియం శుక్రవారం సాయంత్రం గోవింద నామస్మరణలతో, విద్యుత్‌దీపాల వెలుగుల్లో దేదీప్యంగా ప్రతిధ్వనించింది. భక్తుల కళ్ళుమిరుమిట్లు గొల్పేలా శోభాయమానంగా వేదిక నిర్మాణం చేపట్టిన టిటిడి అందుకు తగ్గట్లు నిర్వాహకులు పుష్పాలంకరణలకు సహకరించారు. దీంతో శుక్రవారం సాయంత్రం గార్డెన్‌సిటీ బెంగుళూరు రామనగర స్టేడియం వేలాదిమంది భక్తులకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారి కల్యాణానికి వేదికగా మారింది. కల్యాణోత్సవం నిర్వాహకులు మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, ఆయన సతీమణి ,ఎమ్మెల్యే అనితకుమారస్వామి దంపతులు వేలాదిమంది భక్తులకు వెంకన్న కల్యాణం వీక్షించే భాగ్యం కల్పించారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిల సూచనల మేరకు టిటిడి జెఇఒ సదాభార్గవి పర్యవేక్షణలో జరిగిన కల్యాణోత్సవ ఘట్టంలో తొలుత శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప ఉత్సవర్లనుకల్యాణవేదిక వద్దకు తీసుకవచ్చారు.

తిరుమల ఆలయంలో నిర్వహించే తరహాలోనే వేదోక్తంగా అర్చకులు అమ్మవార్లకు మాంగళ్యధారణతో అత్యంత వైభవంగా కల్యాణం జరిపించారు. అన్నమాచార్య కళాకారులు వీనులవిందుగా స్వామివారి అమ్మవార్లపై కీర్తనలు ఆలపించారు. వేలాదిమంది భక్తుల గోవిందనామస్మరణలతో ఆవరణ మార్మోగింది. కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణశేషాచల దీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, హెచ్‌డిపిపి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, విజిఒ గిరిధర్, కల్యాణం ప్రాజెక్టు ఎఇఒ శ్రీరాములు భక్తులు, రామనగర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం ఘడియలు ఆరంభం!

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** దేవతలకు పవిత్రమైన ,అత్యంత ముఖ్యమైన ధనుర్మాసం ఘడియలు శుక్రవారం సాయంత్రం 6.12గంటలకు ఆరం భమయ్యాయి. 2023 జనవరి 14వతేదీ వరకు ఈ ధనుర్మాసం కొనసాగుతుంది. ఈసందర్భంగా శనివారం వేకువజామున దేవదేవుడు శ్రీవేంక టేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాతసేవ బదులు గోదాదేవి తిరుప్పావై ప్రవ చనాలు పఠించి గోవిందుని ఆలయ అర్చకులు, పరిచారకులు మేల్కొలిపారు. జనవరి14వరకు రోజుకో తిరుప్పావై ప్రచవనంతోనే వెంకన్నను మేల్కొ లుపుతారు. నెలరోజులు పాటు రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాలు ఏకాంతంగా పఠిస్తూ మేల్కొలుపుతారు. 12మంది ఆళ్వారులలో ఆండాళ్ (గోదాదేవి) ఒకరు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన

## తెల్లవారుజామున తిరుప్పావైతో గోవిందుని మేల్కొలుపు

రోజుల్లోప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతులు సూర్యోదయానికి ఒకటిన్నర గంటముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు.ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ధనుర్మాసంలో వెంకన్న ఆలయంలో తిరుప్పావై ప్రవచనాల సమ యంలో భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత సేవ నిర్వహిస్తారు.



ఎంఇపిజడ్ ప్రతినిధులతో శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి

# శ్రీసిటీని సందర్శించిన మద్రాస్ ఎగుమతి ప్రతినిధుల బృందం

**తడ, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మద్రాస్ ఎగుమతి విధాన మండలికి చెందిన 40 మంది అధికారుల బృందం శుక్రవారం తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామికవాడను సందర్శించింది. మద్రాస్ ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్‌కు చెందిన ఈ బృందం డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ ఎంకె షణ్ముగసుందరం ఆధ్వర్యంలో ఈ పర్యటన చేశారు. శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి వీరికి సాదర స్వాగతం పలికి శ్రీసిటీలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా షణ్ముగసుందరం మాట్లాడుతూ మెగా ఇండస్ట్రియల్ పార్కులో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం చాలా బాగుందని పేర్కొన్నారు. దేశంలో పారిశ్రామిక అభివృద్ధికి ఇటువంటి వాడలు చక్కటి ఉదాహరణగా చెప్పారు. శ్రీసిటీ విస్తరణ కార్యకలాపాలను వీక్షించి ప్రతినిధులంతా ఈ అభివృద్ధిపై దృష్టి సారించడం కాకుండా తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. శ్రీసిటి సెజ్ అధికారులు మధుబాబు, సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు. వెర్మిరిన్, ఆస్టోటిక్ స్టీల్స్, ఎవర్టన్, ఎన్‌జిసి ట్రాన్స్‌మిషన్ పరిశ్రమలను ఈ బృందం సభ్యులు సందర్శించారు.

# నేటి నుంచి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల17నుంచి 22వ తేదీవరకు ఏకలవ్యఆదర్శ గురుకులపాఠశాలల జాతీయక్రీడలు జరుగుతాయి. విలువిద్య, క్రీడలు, బ్యాడ్మింటిన్, బాక్సింగ్, చదరంగం, జిమ్నాస్టిక్స్, జ్యూడో, షూటింగ్, ఈత, టెబుల్ టెన్నిస్,టెన్నిస్,టైక్వాండో, రెజ్లింగ్,యోగా,కబడ్డీ, హాకీ, హ్యాండ్‌బాల్, పుట్‌బాల్, ఖో,ఖో, వాలీబాల్ తదితర పోటీలు ఉంటాయి.వివిధ రాష్ట్రాలకు చెందిన ఆదివాసి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారు. ఆయా ఆటలు,క్రీడలు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, ఆంధ్ర లయోలా కళాశాల,ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతాయి.ఈ క్రీడలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏపీ సీఎం జగన్, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి రేణుకా సింగ్, ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, క్రీడా మంత్రి ఆర్‌కె రోజా పాల్గొంటారు.

# లడ్డూకౌంటర్లలో డిప్యుటేషన్ సిబ్బంది సేవలు పొడిగింపు

## నెలాఖరువరకు వీరితోనే లడ్డూల విక్రయాలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూల సొద విక్రయాలకు టిటిడి డిప్యుటేషన్ ఉద్యోగులు సేవలందిస్తున్నారు. సుమారు 60మంది ఉద్యోగులను డిసెంబర్ మొదటి వారంనుంచి డిప్యుటేషన్‌పై తిరుపతి నుంచి తిరుమల లడ్డూవితరణశాలలో నియమించిన విషయం విదితమే. ఈ కౌంటర్లలో సేవలందించేందుకు వీరిని డిప్యుటేషన్‌పై తొలుత 15వతేదీ వరకు పంపారు. అయితే సొసైటీ క్రింద సిబ్బందిని నియమించుకునే ప్రక్రియ కొనసాగుతుండటంతో డిప్యుటేషన్ వారిని నెలాఖరు వరకు కొనసాగించడంతు తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. భక్తులు లడ్డూలను సకాలంలో అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ సేవలందించే కాంట్రాక్టు యాజమాన్యం అక్రమాలు పాల్పడటంతో కాంట్రాక్టు రద్దుచేసిన విషయం విదితమే.

వార్త

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# అగని ఆత్మహత్యలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమి పైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశంలో అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనేఉంది. మొన్న బుధవారం తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒకరు కుమురం భీమ్ జిల్లాలో ఒకరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒకరు అన్నదాతలు ఆత్మహత్య చేసుకొన్నారు. ఈరోజు, ఆరోజు అనికాదు ప్రతిరోజూ ఎక్కడో ఒకదగ్గర రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. మొన్నపొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు, చివరకు వరి రైతులు ఒకరేమిటి అందరి పరిస్థితి అలానేఉంది. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని పాలకులు ఎంత గట్టిగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో రైతులు కష్టాలఊబిలో కూరుకు పోతున్నారు. ఒకపక్క ప్రకృతి బీభత్సాలు, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో రైతులు రోజురోజుకు కృంగిపోతున్నారు. పంట సాగులో పడుతున్న కష్టాల గురించి పండిన పంటలు అమ్ముకోవడంలో కూడా రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అనేక ఆటుపోట్లను తట్టుకొని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని, ఉత్పత్తులను ఇంటికి తెచ్చుకొని ఊపిరిపీల్చుకునే రైతులు అవి అమ్ముకోవడం లోనేకాదు డబ్బులు చేతికివచ్చేవరకు ఎన్నెన్ని మోసాలకు గురవుతున్నారో పరిశీలిస్తే ఆవేదనకలుగుతుంది. వాణిజ్య పంటల సాగు ఒక జూదంలా తయారైంది. ఎప్పుడు ఏమవుతుందో, ధరలు ఎందుకు పెరుగుతాయో, ఎందుకు తగ్గుతాయో అర్థం కాకుండాపోతున్నది. రైతుల దగ్గర పంటలు ఉన్నప్పుడు ధరలు అడుగంటిపోతున్నాయి. వారు పూర్తిగా అమ్ముకున్న తర్వాత ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ మాయాజాలంలో రైతులు ఇటు వినియోగదారులు భారీగా నష్టపోతున్నారు. పాలకులు ఎన్ని మాటలు చెప్తున్నావారిలో విశ్వాసం కలిగించలేకపోతున్నారు. ఏదో ఒకసమస్య అయితే పోరాడవచ్చు, తట్టుకోవచ్చు భరించవచ్చు. కానీ విత్తేదగ్గర నుండి పంటలు అమ్మిచేతికి వచ్చేవరకు అన్నీ సమస్యలే. ప్రకృతి సృష్టించే బీభత్సం కొంతమేరకు తట్టుకోగలరు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాన్ని భరించలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు వేస్తే పంటలు పండే సమయంలో బయటపడుతుంది. పెట్టుబడి అంతాపెట్టి, చేయాల్సిన శ్రమంతా చేసి పంట చేతికి వస్తున్న దశలో నాసిరకం అని బయటపడడంతో రైతులు కుప్పకూలిపోతున్నారు. ఈదశలో ఏంచేయాలో తోచకఅప్పుల వాళ్లముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకొని జీవనం సాగించలేక మరోదారి కానరాక నిస్సహాయంగా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈసారి ఖరీఫ్‌లో వర్షాలు అవసరానికి మించి కురవడంతో మెట్టపంటలపై ఆశ వదులుకున్న రైతులు వరిపంటను భారీగానే సాగుచేశారు. చేతికి అందుతున్న ఈ తరుణంలో మాండౌస్ తుఫాన్ రూపంలో ప్రకృతి చేసిన బీభత్సంలో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల పంటలుదెబ్బతిన్నాయి. కల్లాల్లో ఉన్న వరిధాన్యం తడిచి ముద్దయింది. వారాల తరబడి పొలాల్లోనే ధాన్యం కుప్పలవద్ద పడిగాపులు కాస్తున్నారు. మహదేవపూర్‌మండలం సూరారంకు చెందిన బానయ్య అనే రైతు 15రోజుల క్రితం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు చేపట్టకపోవడం ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మనస్తాపం చెందిన ఆ రైతు బుధవారం రాత్రి కొనుగోలు కేంద్రంలోనే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి వాతావరణ పరిస్థితులు అంత అనుకూలంగాలేవు. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టి అన్నట్లుగా ప్రకృతి రైతుపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. ఇక వాణిజ్యపంటల విషయం పరిశీలిస్తే విత్తనం నాటినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు భవిష్యత్ మీదనే భారం వేసిగుండెలు అరచేతిలో పెట్టుకొని కాలం గడపాల్సి వస్తున్నది. చీడపీడలు ఆశిస్తే రైతుల ఆశలు ఆరంభంలోనే అడుగంటిపోతున్నాయి. నకిలీ, నాసిరకం మందులు, విత్తనాలు వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. అన్నిబాగుండి కాలం కలిసివచ్చి పంటచేతికి అంది, మార్కెట్‌కు తీసుకువెళ్లితే తూకంలో మోసం, ధరల్లో దగా ఒకటేమిటి ఎవరికి వీలైతే వారు రైతులను దోచుకుంటున్నారు. రైతులకు ఏమీ మిగలడంలేదు. 'చారాణ రాబడికి భారాణ' ఖర్చుఅన్నట్లుగా తయారైంది రైతుల పరిస్థితి. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో తొంభైశాతానికిపైగా వాణిజ్య పంటలు వేసి దగా పడినవారేనని అందరికి తెలిసిందే. ఇక సంప్రదాయికంగా ఏనాటినుంచో వస్తున్న జొన్న, పెసర, లాంటిపంటలకు ధరలేకపోగా ఉత్పత్తి కూడా అంతంత మాత్రంగానే ఉండడంతోఆవైపు రైతులు మొగ్గుచూపడంలేదు. ఇక మిగిలింది వరి. వరి సాగు రైతులు కూడా అష్టకష్టాలుపడుతున్నారు. పెరిగిన కూలీల రేట్లు, అందుకోలేని ఎరువుల ధరలు ఒకటేమిటి పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధర లభించడం లేదు. అయినా మరోమార్గం లేక నష్టాల ఊబిలో రోజురోజుకు దిగబడుతూ తమకు తెలిసిన ఏకైక జీవన విధానం వ్యవసాయంలోనే కొనసాగుతున్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్యఫలాలు అందినట్లు మహాత్మాగాంధీ చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్న వాస్తవాన్ని గ్రహించి నూతన ఆర్థిక విధానాలకు రూపకల్పన చేస్తేనే నిజమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. ఈ అన్నదాతల ఆత్మహత్యలకు కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించగలుగుతాం.

యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

## ప్రజావాక్కు

### హద్దులు దాటరాదు

చైనా తన హద్దు దాటింది. భారత్‌లో రాజకీయాలు కూడా హద్దు దాటుతున్నాయి. సరిహద్దుప్రాంతంలో చైనా అతిక్రమణలు తరచుగా జరగడం ఒక గంభీరమైన విషయం. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైనఅంశం. ఆ అంశంపై దేశమంతాఒకే గళంగా ఉండాలి. అయితే అదే అంశంపై చర్చించడానికి పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం కొరవడడం బాధాకరం. చైనా, భారత్ సరిహద్దులో తవాంగ్ ప్రాంతంలో వందలాది ఆ దేశపు సైనికులు నిబంధనల్ని అతిక్రమించిన భారత్ భూభాగంలోకి చొచ్చుకురాగా, ఘర్షణ నెలకొంది. ఇరువైపులా పదుల సంఖ్యలో గాయపడ్డారు. 2020లో గల్వాన్‌లో ఇదే తరహా ఘటనలో సైనికులు మరణించారు. ఈసారి అంతవరకూ వెళ్లకుండానే సమస్య పరిష్కరించబడడం సైనిక, దౌత్యవిజయం. ఈ విషయాన్ని రక్షణశాఖామంత్రి దేశానికి తెలియబర్చారు. అయితే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున చర్చజరిగితే బాగుండేది. చర్చజరిగే వాతావరణం అధికారపక్షం కల్పించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అంతా మన మంచికే

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాలా మంది పార్టీని వీడిపోయారు. వీరిలో కొంతమంది కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్‌కి అత్యంత సన్నిహితంగా మసలసినవారు. ఆయనకి వీరాభిమానులు. ఆయనే ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు, ఆయన ఇచ్చినపదవులను అనుభవించినవారు, ఇప్పుడు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలలో చేరి ఆపార్టీ నాయకులకి గొడుగులుపడుతున్నారు. వారికి భజనబృందంలా తయారయ్యారు. అయితే తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఉత్తరాది రాష్ట్రాలలోను ఇలానే కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు. అయితే పార్టీని వీడిపోతున్న ఈ నాయకులకు ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచేసత్తా అంతకన్నాలేదు. ఇలాంటి వారు పార్టీని వీడిపోవడమే మంచిది. సమర్థులు, నిజాయితీపరులు వారి స్థానంలోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### నాణ్యత లోపించిన గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు అస్పత్రుల పాలవుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకుబిల్లులు చెల్లించకపోవడంతో వారునాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-వి. శశిధర్, విశాఖపట్నం

### మానవీయకోణం ఎక్కడ?

పనిఒత్తిడి, అధికారుల వేధింపులు, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పోలీసు శాఖతోసహా వివిధ ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాల తరబడి ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిపోయింది. వీటికితోడు మంత్రుల వ్యంగ్య వ్యాఖ్యలు కూడా ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. చర్చలకు పిలవడం, ఆపైన అవసరమైతే కాళ్లు పట్టుకోవాలని బెదిరింపుధోరణితో మంత్రులు మాట్లాడడం ఉద్యోగులపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. ఉద్యోగ సంఘాల నేతల్లోకూడా చిత్తశుద్ధి, నిజాయితీ కొరవడటంపరిస్థితిని మరింత జటిలం చేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీలను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సలహాదారు వివరణ ఎలా ఇస్తారు?

సాంకేతిక సమస్యల వలన ఉద్యోగులకు జీతాలు ఆలస్యం అవుతున్నాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి పత్రికల వారికి చెప్పారు. ఆ తర్వాతప్రభుత్వ సలహాదారు సజ్జలశాశ్వత, ఒప్పంద ఉద్యోగుల జీతాలు కూడా ఒకేసారి చెల్లించే విధానం వలన ఆలస్యం అవుతున్నాయనిపొంతనలేని వివరణఇచ్చారు. గతంలో ఒప్పంద ఉద్యోగుల వేతనాలే ఆలస్యంగా అందేవి. ఇప్పుడు అందరికీ ఆలస్యం చేస్తున్నారు. అదీ దఫాలుగా ఇవ్వడం జరుగుతుంది. అంటే స్థూలంగా అందరికీ ఆలస్యంగానే ఇస్తున్నారు. మంత్రి బుగ్గన చెప్పింది నిజంకాదని సజ్జల వివరణ ధృవ పరుస్తున్నది. అసలుసలహాదారుడు ఉద్యోగుల జీతాలచెల్లింపు మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పేదలకు రక్షణ కరవే

జార్ఖండ్‌లో దశాబ్దాలుగా నివసిస్తూ ప్రభుత్వం అందించే అన్ని పథకాలు పొందుకుంటూ ఆ గ్రామవాసులుగా గుర్తింపబడ్డ వారి మధ్య భూ వివాదాలు చోటు చేసుకుంటే ఆ వివాదాలను పరిష్కరించి న్యాయాన్ని అందించవలసిన అధికారులు, ప్రభుత్వం ఆ వివాదాలనే ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తుల వలె గ్రామస్తులెవ్వరికి తెలియకుండా ఆరు నెలల క్రితమే ఒక ప్రైవేట్ కంపెనీకి మొత్తం ఆ గ్రామాన్ని డబ్బుకు అమ్మివేయడం కొత్తగా, వింతగా అనిపిస్తుంది. గ్రామస్తులకు చేసి ద్రోహంగానే భావించవలసి వస్తుంది. ప్రభుత్వాలే ఇటువంటి నేరాలకు మార్గాలు తెరవడం దిగ్భ్రాంతి కలిగించే విషయమే.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!

**ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్‌పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తుల్లోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాలును సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నదని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని పారద్రోల్లేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి, దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. ఆధునాతనమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరిస్తూపోతున్నది. మొన్న మంగళవారం చెన్నైలో 160 కోట్ల విలువైన మత్తు మందులు పట్టుబడితే హైదరాబాద్‌లో ఎనిమిది కోట్లకుపైగా విలువ చేసే మాదకద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. అంతకుముందు గుజరాత్‌లోని ముంద్రాపోర్టులో 21వేలకోట్లరూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడింది. ఈ రోజు, ఆరోజు అని కాదు. దేశవ్యాప్తంగా చూస్తే ప్రతిరోజూవేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. మరొకపక్క నగరాల శివార్లలో మత్తుపదార్థాల తయారీకి ఏకంగా కర్మాగారాలనే ఏర్పర్చుకుంటున్నారు. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు వెయ్యి టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తు పదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటియాభై ఎనిమిది లక్షలమందివరకు మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటుపడినట్లు తాజాగా సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కోర్టు ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు పదహారు కోట్లమంది మద్యానికి అలవాటు పడ్డారని, మూడు కోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండు కోట్ల ఇరవైఆరులక్షల మందిడ్రగ్స్‌కు అలవాటుపడ్డారని ఆ నివేదికలో స్పష్టంచేసింది. మారుతున్న జీవన విధానం, అధికమొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని వ్యాయామశాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు, విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగర శివారల్లోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుష్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్నప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో కూడా తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టుబడి, జైలుకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందురుజువు చేసి నిందితులకు శిక్షలువేయించడంలో అధికారగణం విఫలమవుతున్నారు. తెలంగాణవరకు తీసుకున్నా దర్యాప్తులోపాల కారణంగా నిందితులకు శిక్షలు పడడంలేదు. కేసులు నమోదుచేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, న్యాయస్థానం ముందు రుజువు చేయడంలోనూ అధికారులలో ఉండడం లేదనేవాదనను తోసిపుచ్చలేము. గత యేడాది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోఫిక్ సబ్‌స్టాన్స్‌యాక్ట్ కింద 457 కేసులు నమోదు చేసి 723 మందిని అరెస్టు చేశారు. దాదాపు ఒక్కకేసులో కూడా కఠినమైనశిక్షలు పడలేదనే చెప్పొచ్చు. డ్రగ్స్ సంబంధిత కేసుల్లో నిందితులకు శిక్షలుపడాలంటే చార్జ్‌షీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించదగిన సాక్ష్యాలు సేకరించాలి. అందులో విఫమౌతున్నారనేది రికార్డులే వెల్లడిస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను

### ఒక్క మాట

దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఇండోనేషియా ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లో అయితే ఆ పాలకులు మరో అడుగులు ముందుకు వేసి ఈ మత్తుమందుల వ్యాపారంలో భాగస్వామ్యులైన వందలాది మందిని కాల్చి చంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం చేసేందుకు యేటా వేలాదికోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్న చట్టాలను కూడా సమర్థవంతగా అమలుచేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. గతంలో హైదరాబాద్‌లో కూడా పెద్ద రాకెట్ బయటపడింది. అప్పటి పోలీసు కమిషనర్ పత్రికా విలేకరుల సమావేశం పెట్టికొందరిని అరెస్టుచేశామని, మరికొందరి పేర్లు తమవద్ద ఉన్నాయని దర్యాప్తుచేసి ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలా మంది రాజకీయనాయకుల పుత్రరత్నాలు, సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో ఇప్పటికీ వెలుగుచూడలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా డ్రగ్స్‌వ్యాపారంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వారిని పిలిపించి విచారణ చేశారు. ఆ విచారణకు కూడా పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ కేసులు కూడా విచారణల పేరుతో అటకెక్కించారు. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఈ వ్యాపారాన్ని, వాడకం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరో వాదనకు తావులేదు. ఇక గంజాయి సాగు అంతకంతకు విస్తరిస్తుండడం కూడా ఆందోళన కలిగించే అంశం. ఆంధ్రప్రదేశ్‌లోని పాడేరు ప్రాంతంలో వేలాది ఎకరాలు గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒకవ్యూహం ప్రకారంఎరవేసి మత్తులోకి దించుతున్నారు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లో నిరోధించినా పొరుగు రాష్ట్రాల నుంచి తరలివస్తున్నది. రకరకాల మార్గాల్లో ఎప్పటికప్పుడు కొత్తకొత్త వ్యూహాలతో నిర్దిష్ట ప్రదేశాలకు చేరుస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతాఇంతా కాదు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కూడా కారణమవుతున్నాయని ఎన్నోనివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఈ మత్తులో ఉన్నప్పుడు వారుఏంచేస్తారో వారికే తెలియకుండాపోతున్నది. మొన్న మంగళవారం తమిళనాడులో మత్తులో తన ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిచంపిన సంఘటన దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. కుటుంబం మొత్తాన్ని చంపి ఆ తర్వాత ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. కేవలం ఆ మత్తులో తనకుతాను ఒళ్లుమరిచి ఈ దారుణానికి తెగబడ్డాడని పోలీసులు చెప్తున్నారు. అంతకుముందు రోజు సొంత తండ్రినే కిరాతకంగా నరికిచంపాడు ఒకయువకుడు. ఆ యువకుడు కూడా పూర్తిగా మత్తులో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు చెప్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఒకటి,రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్‌పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తుల్లోనే బయటపడుతున్నాయి. యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాలును సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. ●

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవడానికి కనుచూపుమేరలో ఏ సంఘటనలు కనిపించడం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కికి పరిస్థితి అంతు చిక్కడం లేదు. చర్చలు జరిగి ఫలవంతం అయితే అతను యుద్ధం విరమించాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. కాని రష్యా అందుకు అవకాశం ఇవ్వడం లేదు. ఇదిలావుండగా జెలెన్‌స్కి, ఫ్రాన్స్, టర్కీ అధ్యక్షులను విడివిడిగా వారితో చర్చించడం చూస్తే ఉక్రెయిన్ తమ పౌరుల పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉందో అర్థంఅవుతుంది. ఈ మధ్యనే జెలెన్‌స్కి, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మానుయెల్ మాక్రాన్‌తో చర్చలు జరిపారు. ఫ్రాన్స్ ఐరోపాలో ఓ బలమైన దేశం. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో కూడా శాశ్వత సభ్య దేశం. చాలా శక్తివంతమైన దేశం కూడా. జెలెన్‌స్కి, మాక్రాన్‌తో ముఖ్యంగా రక్షణ గురించి, పౌరుల భద్రత గురించి చర్చించడం, ఇంధన స్థిరత్వ విషయాలలో కూడా సహకారం కావాలని అభ్యర్థించడం ముఖ్యంగా యుద్ధం జరుగు సమయంలో పౌరులు బీతావాహులవుతున్నారు. ఉక్రెయిన్ శాంతి ఫార్ములా కొరకు, శాంతి సహకారం కొరకు చేయూత నివ్వాలని కోరింది. శాంతి ఫార్ములా అనేది దేశాల మధ్య, దేశాల సంరక్షణ కొరకు వుండే ఓ ఫార్ములా. నేడు ప్రతి దేశం శాంతినే కోరుకుంటోంది. శాంతి లేనిదే ఏ దేశాలు కూడా మనుగడ సాధించలేవు. అశాంతి అనేదిదేశాల ప్రగతికి పెద్ద అవరోధం. ప్రస్తుతం ఉక్రెయిన్ పరిస్థితి అవరోధంగానే కనపడుతోంది. చాలా వరకు ఆ దేశం చితికిపోయిన స్థితిలో ఉంది. పౌరులకు భద్రత లేదు. రక్షణ చర్యలు మృగ్యం. అందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో చర్చలు జరిపింది. జెలెన్‌స్కి చేసిన శాంతి ఫార్ములా కొరకు తీవ్రంగా కృషి చేస్తానని రష్యాతో యుద్ధ విరమణ తాను కోరుకుంటున్నట్లు చెప్పడం విశ్వశాంతి చరిత్రలో ఓ నవశకం వంటిది. అదే సందర్భంగా టర్కీ అధ్యక్షుడు రీసెప్ తయూప్ ఎర్తోగన్‌తో కూడా చర్చలు జరిపారు. టర్కీ ఎప్పటి నుంచో ఉక్రెయిన్‌కు బాసటగా నిలిచింది. ముఖ్యంగా యుద్ధ సమయంలో టర్కీ పూర్తిగా ఉక్రెయిన్‌ను సమర్థించింది. రష్యా దాడి అమానుషమని పేర్కొంది. అందుకు టర్కీతో జెలెన్‌స్కీ చర్చలు జరిపారు. నల్ల సముద్రం ద్వారా ఆహార ధాన్యాల ఎగుమతి చేయడం, అందుకు టర్కీ సహకారం అందించడం ముదావహం. ఆపద సమయంలో టర్కీ ఆపన్నహస్తంతో ఆదుకుంది. చాలావరకు ఉక్రెయిన్‌కు టర్కీ అండగా నిలుస్తోంది. యుద్ధం భీకరంగా సాగుతున్న సమయంలో ఉక్రెయిన్‌లోని పిల్లలకు ఆశ్రయం కల్పించింది. మానవతా దృక్పథంతో టర్కీ వ్యవహరించింది. అలాగే చీకటిలో మగ్గిపోతున్న ప్రాంతాల్లో జనరేటర్లు ఇవ్వడానికి కూడా టర్కీ ముందుకు వచ్చి ఈ సహాయాన్ని చేసింది. ఉక్రెయిన్‌లోని పసిపిల్లలను ఆదుకోవడం, వారికి ఆశ్రయం కల్పించడం తాను జీవితంలో మరువను అని జెలెన్‌స్కి వక్కాణించాడు. ఉక్రెయిన్‌లోనే అత్యంత పెద్దదైన అణు కేంద్రం జపారియాజ్ సమస్యకు తగిన పరిష్కారం కొనుగొంటామని ఎర్టగన్ పేర్కొన్నారు. జపారియాజ్ అనేది ఉక్రెయిన్‌లోని బలమైన అణు కేంద్రం. రష్యా దాడిలో ఇది చాలా వరకు దెబ్బతింది. ప్రస్తుతం జపారియాజ్ దగ్గర మరమ్మతు పనులు సాగుతున్నాయని త్వరలోనే అందులో ఉండే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎర్తోగన్ ప్రస్తావించడం గమనార్హం. ఫ్రాన్స్, టర్కీలు, ఉక్రెయిన్‌కు సహాయం అందివ్వడం ఉక్రెయిన్‌కు కొత్త ఊపు వచ్చినట్లయింది. భవిష్యత్‌లో ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని ఇరు దేశాధినేతలు పేర్కొన్నారు. సహాయ సహకారాలు బాగానే ఉన్నాయి. కానీ యుద్ధ విమరణకు తగిన సూచనలు రష్యాతో చర్చించి ఉంటే బాగుండేది. ఉక్రెయిన్ ఓ శాంతి ఫార్ములా అన్నప్పుడే అది యుద్ధం విరమణ చేయాలనే మిషతోనేఉంది. ఆ దిశలోనే టర్కీ, ఫ్రాన్స్ దేశాల్లో కూడా రష్యాతో చర్చలు జరిపి యుద్ధ విమరణ జరిగితే అందరూ హర్షిస్తారు. విశ్వంలో ఏ దేశానికి రాని ఖ్యాతి ఈ రెండింటికి వస్తాయి. ప్రపంచ యవనికలో శాంతి దేశాలుగా మరో ఐక్యరాజ్యసమితి శాంతి దేశాలుగా టర్కీ, ఫ్రాన్స్ నిలబడతాయని ఆశించవచ్చు. ఇప్పుడు బంతి రష్యా చేతిలోనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధం విరమింప చేస్తున్నామని ఓ ప్రకటన చాలు. ఆ ప్రకటన కోసమే విశ్వమంతా ఎదురుచూస్తోంది. చరిత్రలో ఎక్కడైనా బలహీనులకే మద్దతు ఉంటుంది. ఇక్కడ బలహీనంఉక్రెయిన్ కాబట్టి బలిష్టమైన రష్యామానవతా దృక్పథంతో ముందడుగువేయాలి. ఫ్రాన్స్ ఈ సందర్భంగా చొరవ తీసుకుంటుందని, చాలావరకు రష్యాతో శాంతికావాలని కోరతామని ఉక్రెయిన్ శాంతిఫార్ములా రష్యా ముందుంచుతామని సాధ్యమైనంతవరకు యుద్ధం విరమణజరిపి తీరుతాం అనేబలమైన దృక్పథం ఫ్రాన్స్ తీసుకువస్తుందని, దీనికి అనుగుణంగాటర్కీకూడా ఉక్రెయిన్‌కు అండగానిలిచి తగిన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొనడంశుభపరిణామం. మరి ఉక్రెయిన్ అందించిన శాంతి ఫార్ములా మాక్రాన్ ఎంతవరకు రష్యా ముందుకు తీసుకువెళతాడో, దానికి రష్యాఎలా స్పందిస్తుందో చూడాలి. తగిన సమయం కాలమే నిర్ణయించాలి. ●

# గల్ఫ్ వలసలు ఎలా ఆపగలం?

నేదునూరి కనకయ్య

బతుకు భారమై జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకు కార్మికులు వలస పోతున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే గల్ఫ్ దేశాలకు కార్మికుల వలస ఎక్కువగా ఉందని నిపుణుడు 'ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ పాపులేషన్ సైన్సెస్ మైగ్రేషన్ అర్బన్ స్టడీస్' విభాగా అధిపతి తెలిపారు. గల్ఫ్ దేశాల వలస కార్మికుల్లో ఎక్కువ మంది దక్షిణ భారత దేశంలోని ఐదు రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రతి ఊరిలో గల్ఫ్ కార్మికులున్నారు. భూమి లేని సామాజికంగా బలహీనవర్గాల కుటుంబాల నుండి గల్ఫ్ వలసలు ఎక్కువ ఉన్నాయి. వ్యవసాయానికి భూమిలేక కూలీలు లభించక పండినపంటకు గిట్టుబాటు ధర రాక, సాగునీరు లేక ఎలాంటి పనిలేని, పనిదొరకని స్థితిలో ఉన్న భూమిని అమ్ముకొని ఏజెంట్ల మాయమాటల్లో పడి ఉచితంగా వచ్చేవీసా కొరకు లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలై ఏజెంట్ల మోసాలకు భలై ఆర్థికంగా దివాలా తీసిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కుటుంబ సభ్యులందరిని వదిలి గల్ఫ్ దేశాలకు వలస వచ్చి యువత దుర్భర జీవితాలను వెళ్లదీస్తున్నారని అనేక సర్వేల్లో తేలింది. గల్ఫ్ దేశాల కార్మిక చట్టాల మీద అవగాహన లేకపోవం వల్ల కార్మికుల చేత కంపెనీలు తక్కువ వేతనాలకు ఎక్కువ పని గంటలు పనిచేయించుకొని శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయి. పోలీసుల రైడింగుల్లో పట్టుబడి చేయని నేరానికి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది కార్మికులు దుర్భర జీవితాలను గడుపుతున్నారు. వారికి ఎలాంటి న్యాయసహాయం అందడం లేదు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే కోటి ఆశలతో ఆకాంక్షలతో ఎదురుచూసిన తెలంగాణ యువతకు నిరాశే మిగిలింది. బతుకుదెరువుకోసం గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లే కార్మికుల సంఖ్య తగ్గలేదు. వలసలు ఆగలేదు. గల్ఫ్ బాధిత కుటుంబాల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. గల్ఫ్ దేశాల్లో పనిచేయడానికి భారతదేశం నుండి వెళ్లినకార్మికుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. బతుకుపోరాటంలో గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లినవారి వివరాలు విదేశీ మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసింది. 2021 జనవరి నుండి అక్టోబరు వరకు 2022జనవరి నుండి అక్టోబర్ వరకు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి వివరాలు తెలియచేసింది. 2022 జనవరి నుండి అక్టోబరు



నాటికి 9576 మంది కార్మికులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. వీరి సంఖ్య గత సంవత్సరం 2021 జనవరి నుంచి అక్టోబరు నాటికి 4375 మంది మాత్రమే వలస వెళ్లగా 2022 నాటికి ఇది రెట్టింపు అయింది. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల కల్పన ఆశించిన మేరకు లేకపోవడం వల్ల వలసలు ఆగలేదు. ఉపాధి అవకాశాలు పెరిగాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాష్ట్రంలో పేదరికం నిరుద్యోగం, బాలకార్మికులు, ఆర్థిక అసమానతలు, ప్రకృతి వైపరీత్యాలు, కరవులు అతివృష్టి, అనావృష్టి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం గ్రామీణ చేతివృత్తుల క్షీణత, ఆర్థిక అవసరాలు పెరగడం వల్ల గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. 2016 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ దేశాలకు వలసలు అరికట్టడానికి సాధారణ పరిపాలన శాఖ ఎన్ఆర్ఐసెల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రైవేట్ ఏజెంట్ల బారినపడకుండా వారిమోసాలను అరికట్టడానికి ప్రభుత్వమే 'మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్‌ను నెలకొల్పింది.' ఎన్ఆర్ఐసెల్ గల్ఫ్ వలసలను ఆపలేకపోయింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ముఖ్య నగరాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుండి లక్షలాది కార్మికులు వచ్చి ఇక్కడ ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. పొందుతున్న ఆదాయాలను తమ రాష్ట్రాలకు పంపుతున్నారు. ఇక్కడి కార్మికులు ఉపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వెళ్లే విచిత్రమైన పరిస్థితుల పట్ల సామాజిక ఆర్థికపాలనావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో లభించే వనరులు, అవసరాలు దృష్టిలో పెట్టుకొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నెలకొల్పి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం ఐదువందలకోట్లతో గల్ఫ్‌కార్మికుల సంక్షేమ నిధితో ఎన్ఐసెల్ ఏర్పాటుచేసి గల్ఫ్‌దేశాల్లో పనిచేస్తూచనిపోయిన కార్మికుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలి. గల్ఫ్‌బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం, న్యాయం అందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ అభివృద్ధి వ్యూహాన్ని అమలుచేసి కార్మికుల ఆర్థిక సామాజిక ఆరోగ్యస్థితిగతులను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలి. కార్మికులకు జీవితభీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో గల్ఫ్ బాధిత కుటుంబాలకు మూడు శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలి. రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలోగల్ఫ్‌వలసల నివారణ కొరకుచేపట్టే కార్యాచరణ ప్రకటించాలి. గల్ఫ్‌దేశాలకు వలసలుఅరికట్టి గల్ఫ్ బాధిత కుటుంబాలలో వెలుగులు తెచ్చే విధానాలకు ప్రభుత్వం పూనుకోవాలి. ●

# ప్రపంచదేశాల్లో 65.66 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 66.68 లక్షలకు చేరుకున్న కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సరఫరా సక్రమంగా లేని చిన్న దేశాల్లో అయితే ఈ వైరస్ భయాలు వెంటాడుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.68 లక్షల మంది చనిపోయారు. మరో 37,982 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.93 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.10 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.71 లక్షలమంది చనిపోయారు. మరో 7793 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.72 లక్షలమంది చనిపోయారు. మరో 9256 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.04 లక్షలమంది చనిపోయారు. మరో 9728 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 94.79 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.38 లక్షలమంది చనిపోయారు. మరో 10,197 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,275 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,42,206 మంది ఇప్పటికా వైరస్‌తో ఆసుపత్రుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 22,865 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగామరో 5,39,626 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.

# ఆప్ మంత్రి సత్యేంద్రజైన్‌కు 60 కోట్లు ఇచ్చింది నిజమే



## ప్రభుత్వ కమిటీ ముందు సుకేష్ చంద్రశేఖర్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రముఖులను మోసంచేసిన కేసులో జైలుపాలయిన సుకేష్ చంద్రశేఖర్ తాను ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు లంచం ఇచ్చానని వెల్లడించాడు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన కమిటీ ముందు ఆవాంగ్మూలం ఇస్తూ ఆప్ మంత్రి జైన్‌కు తాను సొమ్ములు ఇచ్చినట్లు వెల్లడించారు. జైలులో తనకు రక్షణ కల్పించడం, అంతేకాకుండా రాజ్యసభ స్థానం కల్పించేందుకు ఈసొమ్ములు ముట్టజెప్పినట్లు అంగీకరించాడు. 50 కోట్లరూపాయలు రాజ్యసభ సీటుకోసం, మరోపదికోట్లు తనకు జైలులో రక్షణకల్పించేందుకు ఇచ్చినట్లు తెలిపాడు. ఈ అరోపణలపై ఢిల్లీప్రభుత్వంనుంచి కానీ, ఆమ్ ఆద్మీపార్టీనుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. అంతకుముందు పార్టీనాయకులు చంద్రశేఖర్ అభియోగాలను కొట్టివేస్తూ బిజెపి అధికారప్రతినిధిగా మారాడని, అందువల్లనే ఆపార్టీనేతలు చెప్పినట్లుగా నాటకమాడుతున్నాడని జైలునుంచి బయటపడేందుకే ఈ కల్లబొల్లిఆరోపణలని అన్నారు. హోంశాఖప్రిన్సిపల్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న ముగ్గురుసభ్యుల కమిటీ చంద్రశేఖర్ ఆప్‌నేతలపై చేసిన ఆరోపణలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ నియమించారు. సుకేష్, మంత్రి జైన్ ఇద్దరూతీహార్‌జైలులోనే ఉన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేయడంతో ఆయన జైలుపాలయ్యారు. కమిటీసభ్యులు తాజాగా మండోలి జైలులో చంద్రశేఖర్‌ను కలిసి విచారణచేసారు. కమిటీ ప్రభుత్వానికి అంటే ఎల్జీకి నివేదిక ఇచ్చింది. తాను సొమ్ములిచ్చినమాట వాస్తవమేనని సుకేష్ చంద్రశేఖర్ చెప్పినట్లు తేలింది. అంతేకాకుండా అప్పటి జైళ్లశాఖ డైరెక్టర్‌జనరల్ సందీప్ గోయల్‌కు 12.50 కోట్లు ఇచ్చినట్లు కూడా తెలిపాడు. జైన్‌కు తనకు మధ్య జరిగిన సంభాషణల వాట్సాప్‌రికార్డు ఉందని, ఎక్కడ ఇవ్వాలని, ప్రాంతం, మొత్తం వివరాలు అన్నీ ఉన్నాయని సుకేష్ కమిటీ సభ్యులకు, దర్యాప్తుఏజెన్సీలకు చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌తో కూడా తాను జైన్ ఫోన్‌లో సంభాషించానని, వాయిదాల్లో సొమ్ము తీసుకున్నట్లుగా జైన్ ఫోన్‌లోనే ధృవీకరించాలని చెప్పినట్లు తెలిపాడు. కేజ్రీవాల్, జైన్; కైలాష్ గెహ్లాట్‌లు తానిచ్చిన ఒక విందులో పాల్గొన్నట్లుతెలిపాడు. 2017లో ఆర్‌కెపురంలోని ఒక హోటల్‌లో విందు ఇచ్చినట్లు తెలిపాడు. చెన్నై బెంగళూరు కేంద్రంగాపనిచేస్తున్న ఒక రియల్ ఎస్టేట్ డెవలపర్ 2015లో తనను జైన్‌కు పరిచయంచేసినట్లు సుఖేస్ ప్రభుత్వ విచారణకమిటీ ముందు తెలిపాడు.



## పార్లమెంటు మెట్లపై నుండి జారిపడ్డ ఎంపి శశిథరూర్
### స్వల్పంగా గాయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ కాలికి గాయమైంది. గురువారం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఆయన మెట్లు దిగుతుండగా కాలుజారీ కిందపడ్డారు. ఈ క్రమంలో ఎడమ కాలి మడమ బెణికింది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం ఆయన ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. నడవలేని పరిస్థితిలో ఉన్నందున నియోజకవర్గ పరిధిలో తాను హాజరుకావాల్సి ఉన్న కార్యక్రమాలను రద్దు చేసుకున్నట్లు శశిథరూర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కాలికి పాస్లర్ వేసి ఉన్న కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఒకింత అసౌకర్యానికి గురయ్యాను. పార్లమెంట్‌లో మెట్లు దిగుతున్నప్పుడు కాలు జారింది. ఎడమకాలి మడమ కాస్త బెణికింది. కొద్దిసేపు పెద్దగా పటించుకోలేదు. కానీ, నొప్పి తీవ్రం కావడంతో ఆసుపత్రికి వెళ్లాను. ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నాను. నియోజకవర్గంలో కార్యక్రమాలను రద్దు చేసుకున్నాను అని శశిథరూర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. దీనిపై పలువురు యూజర్లు స్పందిస్తున్నారు. వేగంగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. మీ ఆరోగ్యం జాగ్రత్త సార్. ఈ వయస్సులో ఆరోగ్యంపై మీరు మరింత శ్రద్ధ పెట్టాలి అని ఒక యూజర్ కామెంట్ చేయగా, పార్లమెంట్‌లో మీరు లేని లోటు పూడ్చలేము. మిమ్మల్ని చాలా మిస్సవుతాం అని అంటూ మరొకరు స్పందించారు. ఆయన తొందరగా కోలు కోవాలంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# అన్యాయంపై న్యాయం సాధించిన విజయం
### విజయ్‌దివస్ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** 1971లో జరిగిన యుద్ధం అమానుషత్వంపై మానవీయత, అన్యాయంపై న్యాయం సాధించిన విజయమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై భారత్ విజయాన్ని పురస్కరించుకుని విజయ్‌దివస్ సందర్భంగా కేంద్రమంత్రి ఈ విధంగా మాట్లాడారు. 1970వ దశకంలో పాకిస్థాన్‌పై జరిగిన యుద్ధం బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన సంగతి తెలిసిందే. అసమాన ధైర్యం, శౌర్యపరాక్రమాలు, త్యాగవీరులైన సాయుధ బలగాలకు దేశం మొత్తం ఘన నివాళి అర్పిస్తోంది. 1971లో జరిగిన యుద్ధం క్రూరత్వంపై మానవత్వం, దుష్ప్రవర్తనపై ధైర్యం, అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. సాయుధ బలగాలను చూసి యావత్ దేశం గర్వపడుతోంది అని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. యుద్ధంలో అమరులైన జవాన్లకు ట్విటర్ ద్వారా నివాళులు అర్పించిన విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ సైన్యం సేవలు, త్యాగాలను కొనియాడారు. విజయ్ దివస్ సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఎట్ హోం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రితో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్థాన్లఓ మొదలైన స్వాతంత్ర్యపోరు భారత్, పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. చివరకుభారత సైన్యం పాక్‌ను ఓడించి, బంగ్లాదేశ్ అవతరణకు అండగా నిలిచింది. ఈ సమయంలో సుమారు 93 వేల పాకిస్థాన్ సైనికులు భారత సాయుధ బలగా ముందు లొంగిపోయారు. ఆ విజయానికి గుర్తుగా భారత్‌లో ఏటా డిసెంబర్ 16న విజయ్‌దివస్‌ను నిర్వహిస్తారు.

# హిమాచల్ కాంగ్రెస్ చీఫ్‌పై గృహహింస కేసు

**సిమ్లా, డిసెంబరు 16:** హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్, ఎంపీ ప్రతిభా సింగ్, ఆమె కుమారుడు, నూతన ఎమ్మెల్యే విక్రమాదిత్యపై రాజస్థాన్‌లో గృహహింస కేసు నమోదైంది. అత్తింటివారు తనను వేధించారంటూ విక్రమాదిత్య భార్య సుదర్శనా సింగ్ చుండావత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈకేసులో విచారించేందుకు ప్రతిభా సింగ్, ఆమె కుమారుడికి ఉదయ్‌పూర్ పోలీసులు సమన్లు జారీచేశారు. విక్రమాదిత్య సుదర్శనకు 2019 మార్చిలో వివాహమైంది. అయితే పెళ్లి అయిన కొన్ని నెలలకే అత్తింటివారు తనపై గృహహింసకు పాల్పడ్డారని, మానసికంగా, శారీకంగా వేధించారని సుదర్శన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై నిఘా పెట్టేందుకు విక్రమాదిత్య గదిలో సిసిటివి కెమెరాలు పెట్టారని తెలిపారు. గతేడాది తన మామ వీరభద్రసింగ్ మరణించాక, తనను ఉదయ్‌పుర్‌లోని పుట్టింటికి పంపించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తన భర్తకు చండీగఢ్‌కు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కూడా ఉందని ఆరోపించారు. ఇక విక్రమాదిత్య నుంచి తనకు భరణం ఇప్పించాలంటూ ఆమె మరో కేసు దాఖలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఉదయ్ పుర్ పోలీసులు, ప్రతిభా సింగ్, ఆమె కుమారుడికి సమన్లు జారీచేశారు. ఈ సమన్లపై విక్రమాదిత్య స్పందించారు. గృహహింస కేసులో తమకు ఎటువంటి వారెంట్లు రాలేదని తెలిపారు. ఇందులో తమ తప్పేమీ లేదని, అయితే ఇది పూర్తిగా తమ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నారు. దీన్ని కోర్టులోనే తేల్చుకుంటామని అన్నారు. ప్రతిభాసింగ్ భర్త వీరభద్రసింగ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేత. గతేడాది ఆయన మరణించారు.ఆ తర్వాత ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న మండీ లోక్‌సభ స్థానం నుంచి ప్రతిభాసింగ్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత,

ప్రతిభా సింగ్ సిఎం అవుతారని జోరుగా ప్రచారం జరిగిన విషయం విదితమే.



## ఒక్కరోజులో కరోనా కేసులు 162
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,609

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 162 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,609కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,255 మంది కోలుకోగా 3691 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,663కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,274కి చేరగా,79,87,695 మంది వరకు కోలుకున్నారు. 1,48,409మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,441కి చేరింది.అందులో 67,54,450 మంది కోలుకున్నారు. 71,527మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,630కి చేరింది. 40,29,930కోలుకున్నారు.

## బ్రిటన్ వెళ్లే భారతీయ పర్యాటకులకు 15 రోజుల్లో టూరిస్టు వీసాలు




బ్రిటన్ రాయబారి అలెక్స్ ఎల్లిస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బ్రిటన్‌కు వెళ్లే భారత పర్యాటకులకు శుభవార్త. ఇంతకాలం భారతీయులకు యుకె వీసాల జారీకి జాప్యం జరుగుతుండగా, ఆ సమస్యను పరిష్కరిస్తున్నామని భారత్‌లోని బ్రిటిష్ రాయబారి శుక్రవారం ప్రకటించారు. ఇకనుంచి యుకెను సందర్శిం చాలనుకునే భారతీయ పర్యాటకులకు 15 రోజుల వ్యవధి లోనే టూరిస్ట్ వీసాలు జారీ చేస్తారని ఆయన అన్నారు. యుకెకు వెళ్లే భారతీయులకు విజిట్ వీసాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఈ యేడాది చివరకల్లా ముగింపు పలకడమే తమ లక్ష్యమని తాను రెండు నెలల ముందే చెప్పానని భారత్‌లో బ్రిటన్ హైకమిషనర్ అలెక్స్ఎల్లిస్ అనా న్నరు. ఇకనుంచి 15 పనిదినాల్లో భారతీయులకు పర్యాటక వీసాలు జారీ చేస్తారని ఆయన అన్నారు. ఈ విషయంలో తమ బృందం ఢిల్లీతోపాటు మొత్తం వీసా నెట్‌వర్క్‌లో అద్భుతమైన పురోగతి సాధించడం గొప్పవిషయమని హైకమిషనర్ ఎల్లిస్ అన్నారు. ఈ విషయాన్ని ఆయన తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలియజేశారు. అయితే వీసా కోసం దరఖాస్తు చేసుకునే సమయంలోనే అన్నివిధాలా సరైన సమాచారాన్ని అందించాల్సి ఉంటుందని, విద్యార్థులతోపాటు పర్యటనకు వచ్చే ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే యేడాది జనవరి నుంచి విద్యార్థి సెషన్ మొదలవుతుందని, తాము పెద్దఎత్తున స్టూడెంట్ వీసాలు జారీ చేస్తున్నామని బ్రిటిష్ హైకమిషనర్ అన్నారు. విద్యార్థి వీసాలకు ఎక్కువగా డిమాండ్ ఉన్న దృష్ట్యా బ్రిటన్‌కు రావాలనుకునే విద్యార్థులు సాధ్యమైనంత త్వరంగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. యుకెను సందర్శించే భారతీయులకు సులభతరమైన వీసా ప్రక్రియ చాలా సాయపడుతుందని ఆయన అన్నారు. బ్రిటన్ నుంచి భారత్ వచ్చేవారికి ఇ-వీసాల సదుపాయం కూడా కల్పిస్తున్నామని, ఈ విధానం ద్వారా వీసా కావాలనుకుంటే ఐదు రోజుల వ్యవధిలో అందుబాటులోకి వస్తుందని బ్రిటన్ హైకమిషనర్ ఎల్లిస్ అన్నారు.

# కొండచరియలు విరిగిపడి 50 మంది గల్లంతు

**కౌలాలంపూర్, డిసెంబరు 16:** మలేషియా రాజధాని కౌలాలంపూర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ఓ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. 50 మందికిపైగా ఆచూకీ గల్లంతైంది. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. కౌలాలంపూర్‌కు సమీపంలోని సెలాంగోర్ రాష్ట్రంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. రోడ్డు పక్కన ఉన్న ఓ ఫామ్‌హౌజ్‌ను క్యాంప్ సౌకర్యాల కోసం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో కార్మికులు, అధికారులు క్యాంపులో నిద్రపోతున్న సమయంలో కొండచరియలు విరిగిపడినట్లు పేర్కొన్నారు.ప్రమాద సమయంలో మొత్తం 79 మంది క్యాంప్‌లో ఉండగా అందులో 23 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఇద్దరు మరణించారు. 51 మంది ఆచూకీ గల్లంతయింది. క్యాంప్ వెనకాల ఉన్న కొండ సుమారు 100 అడుగుల ఎత్తు నుంచి విరిగిపడినట్లు విపత్తు నిర్వహణ విభాగం డైరెక్టర్ నరో జమ్ ఖామిస్ తెలి పారు. సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో క్యాం ప్‌పై కొండ చరియలు పడినట్లు చెప్పారు. ఏడాది క్రితం భారీ వర్షా ల కారణంగా సుమారు 21 వేల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు.



## ఆర్మీ క్యాంప్ సమీపంలో కాల్పులు.. ఇద్దరు మృతి

**శ్రీనగర్, డిసెంబరు 16:** జమ్మూ-కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఓ సైనిక శిబిరం వెలుపల జరిగిన కాల్పుల్లో ఇద్దరు పౌరులు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. గుర్తుతెలియని ఉగ్రవాదులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడించారు. ఆర్మీకి చెందిన వైట్ నైట్ కోర్ ఈ మేరకు ఓ ట్వీట్ చేసింది. మరోవైపు ఈ ఘటనపై స్థానికులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు మిలిటరీ క్యాంప్‌పైకి రాళ్లు రువ్వారు. పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ, అదుపులోనే ఉందని అధికారులు తెలిపారు. మృతులను రాజౌరికి చెందిన కమల్ కుమార్, సురీందర్ కుమార్‌గా గుర్తించారు. ఈ ఘటనలో ఉత్తరాఖండ్‌కు చెందిన అనిల్ కుమార్ గాయపడ్డాడు. అతడిని ఆర్మీ ఆసుపత్రిలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఉదయం పలువురు స్థానికులు విధుల కోసం ఆర్మీ క్యాంప్ అల్ఫా గేటు వద్దకు వస్తుండగా కాల్పులు జరిగినట్లు వారు చెప్పారు. ఈ ఘటనను నిరసిస్తూ స్థానికులు వీధుల్లోకి వచ్చారు. సౌర హత్యలను ఖండిస్తూ సైనిక శిబిరంపైకి రాళ్లు రువ్వారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, జమ్మూ-పూంచ్ జాతీయ రహదారిని దిగ్బంధించారు. మరోవైపు వారిని సముదాయించేందుకు సీనియర్ అధికారులు రంగంలోకి దిగారు.

## విధుల్లో ఉండి డ్యాన్స్ చేసారని నలుగురు మహిళా కానిస్టేబుళ్ల సస్పెన్షన్

**లక్నో, డిసెంబరు 16:** ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక మహిళా కానిస్టేబుల్ డ్యాన్స్ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలా బాగాచేసారని మెచ్చుకుంటూనెటిజన్లు ఆవిడియోను నెట్టింట వైరల్‌చేసారు. ఈ విడియో తమ దృష్టికి చేరడంతో ఉన్నతాధికారులు ఆ కానిస్టేబుల్‌తోపాటు విడియోలో ఉన్న నలుగురు మహిళా కనిస్టేబుళ్లను సస్పెండ్ చేసారు. విదినిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నందుకు ఈచర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అయోధ్య లోని రామజన్మభూమి వద్ద సెక్యూరిటీకసం నలుగురు మహిళాకానిస్టేబుళ్లను అధికారులు నియమించారు. ఆ నలుగురు కానిస్టేబుళ్లలో ఒకరు మంచి డ్యాన్సర్ భోజ్‌పురి సాంగ్‌కు ఆమె డ్యాన్స్ చేయగా మిగతా వారు చప్పట్లతో ఎంకరేజ్‌చేసారు. మరో మహిళా కానిస్టేబుల్ దీనిని విడియోతీసి సోసల్ మీడియాలో అప్‌లోడ్‌చేసారు. మహిళా సిపాయిల డ్యాన్స్ అంటూ ఆ విడియోకు క్యాప్షన్ జత చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. డ్యాన్స్ చేసిన కానిస్టేబుల్‌తోపాటు మిగతా వాళ్లకూడా సివిల్‌డ్రెస్‌లోనే ఉన్నారు. అయినప్పటికీ ఈఘటనపై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించారు. నలుగురిని సస్పెండ్‌చేసి విచారణకు ఆదేశించారు.

## రాష్ట్రంలో బిజెపి పాలన మరో 100 రోజులే
### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 136 స్థానాలు ఖాయం
### కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబరు 16:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్‌కు 136 స్థానాలు వస్తాయని తేలిందని, బిజెపి కేవలం 60 నుంచి 70 స్థానాలకు మాత్రమే పరిమితమవుతుందని చెప్పారు. జెడిఎస్ పరిస్థితి ఏమిటనే విషయం గురించి మరోసారి చెపుతానని అన్నారు. రాష్ట్ర ప్రజలతరపున నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉన్నామని, రెండేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ బిజెపి ప్రభుత్వ అవినీతిని ఎండగడుతున్నామని చెప్పారు. కొవిడ్ కష్ట సమయంలో సైతం నిద్రను కూడా మానుకుని ప్రజల మధ్యే ఉన్నామని తెలిపారు. మరో 100 రోజులు మాత్రమే బిజెపి పాలన ఉంటుందని అన్నారు. గత మూడేళ్ల కాలంలో ప్రజల కడుపు నింపే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదని శివకుమార్ చెప్పారు. దేశంలోనే అత్యంత అవినీతి రాష్ట్రంగా కర్ణాటకు పేరు వచ్చిందని మండిపడ్డారు. గుజరాత్ ఎన్నికల ప్రభావం కర్ణాటకపై ఉండదన్నారు. కాంగ్రెస్ లో సిఎం ఎవరనే విషయం గురించి బిజెపి నేతలు చర్చించడం వారు ఓటమిని అంగీకరించడమేనని అన్నారు. తనను రౌడీషీటర్ అంటున్నారని దానికి ఎక్కడైనా ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు.

## 2012 నాటి పరిస్థితులే నేటికీ
### ఎన్ని శిక్షలు విధించినా మృగాళ్లలో మార్పులేవ్
### నిర్భయ తల్లిదండ్రులు ఆవేదన



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** అది 2012డిసెంబరు 16. సరిగ్గా పదేళ్ల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో దారుణం చోటుచేసుకుంది. ఓ అమ్మాయిపై ఢిల్లీ నడిబొడ్డున సామూహిక అత్యాచారం జరిగింది. నిర్భయ ఘటనగా పేరొందిన ఈ అత్యాచార ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పార్లమెంట్‌ను సైతం కుదిపేసింది. దీంతో ప్రభుత్వం నిర్భయ పేరుతో చట్టం తీసుకొచ్చింది. తర్వాతి కాలంలో నిర్భయ ఘటనలో దోషులకు శిక్ష పడింది. ఎన్ని చట్టాలు తెచ్చినా కఠిన శిక్షలు విధించినా మృగాళ్లలో మార్పు రావడం లేదు. మహిళలపై దాడులు, అత్యాచారాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయి. నిర్భయ ఘటన జరిగి 10 ఏళ్లయిన ఈ పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని నిర్భయ తల్లిదండ్రులు సైతం వాపోతున్నారు. గడిచిన పదేళ్లలో ఏ మాత్రం మార్పు రాలేదని, నిర్భయకు తప్ప ఎవరికీ న్యాయం జరిగిందని తాను అనుకోవడం లేదని నిర్భయ తల్లి ఆశాదేవి అన్నారు. దేశంలో ఇప్పటికీ మహిళకు భద్రత లేదని నిర్భయ తండ్రి బద్రీనారాయణతెలిపారు. ఇప్పటికీ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతూనే ఉన్నారన్నారు. అయితే లైంగిక వేధింపుల నుంచి బయటపడిన వారు ఇప్పుడు ధైర్యంగా ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, ఇదొక్కటే కొత్తగా వచ్చిన మార్పు అని ఆశాదేవి పేర్కొన్నారు.

## అద్దెకున్న వ్యక్తిని హత్యచేసిన ఇంటి ఓనర్! కోటిరూపాయలున్న సమాచారంతోనే ఘాతుకం

**లక్నో, డిసెంబరు 16:** తన ఇంట్లో అద్దెకుండే వ్యక్తి వద్ద కోటి రూపాయలు ఉన్న విషయం తెలిసిన ఇంటి యజమాని అతడిని చంపేసి మూడు ముక్కలుగా నరికేశాడు. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే స్థాని మోదీ నగర్‌లోని ఉమేశ్ శర్మ ఇంట్లో అంకిత్ ఖోకర్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నాడు. లక్నో యూనివర్సిటీలో పిహెచ్‌డి చేస్తున్న అంకిత్ తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితం కన్నుమూశారు. దీంతో ఆయన ఒంటరిగా ఉమేశ్ శర్మ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. తనకు వారసత్వంగా వచ్చిన భాగ్‌పట్‌లోని భూమిని అంకిత్ ఇటీవల విక్రయించాడు. వచ్చిన కోటి రూపాయలను బ్యాంకులో దాచుకున్నాడు. విషయం తెలిసిన ఇంటి యజమాని ఉమేశ్ ఆ సొమ్ముపై కన్నేశాడు. అక్టోబర్6న అంకిత్‌ను దారుణంగా హత్య చేశాడు. ఆపై శరీరాన్ని మూడు ముక్కలుగా నరికి వాటిని అల్యూమినియం పేపర్‌లో ప్యాక్ చేశాడు. ఒకదానిని తీసుకుని ముజఫర్ నగర్‌లోని ఖటౌలీ వద్ద కాలువలో , మరో భాగాన్ని ముసోరి కాలువలో, మూడో దానిని ఓ రహదారి పక్కన పొదల్లోకి విసిరేశాడు. మరోవైపు కొన్ని నెలలుగా ఫోన్ చేస్తున్నా స్పందించకపోవడంతో అంకిత్ స్నేహితులకు అనుమానం వచ్చింది. ఆ తర్వాత కొన్నిసార్లు అంకిత్ ఫోన్ నుంచి మెసేజ్‌లు వచ్చినా అవి తేడాగా ఉండడంతో వారి అనుమానం బలపడింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఉమేశ్ శర్మను అదుపులోకి తీసుకుని విచారించడంతో హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అంకిత్‌ను హత్య చేసిన తర్వాత అతడి ఎటిఎం కార్డు ద్వారా పలు దఫాలుగా ఉమేశ్‌రూ.20 లక్షలు డ్రా చేశాడు. ఆ తర్వాత ఆ డెబిట్ కార్డును తన స్నేహితుడైన పర్వేశ్‌కు ఇచ్చి ఉత్తరాఖండ్ పంపాడు. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు అంకిత్ మొబైల్ ఫోన్‌ను కూడా ఇచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది.ఉమేశ్, పర్వేశ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



మానసిక వికలాంగుల సేవా సంస్థ రూపొందించిన బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

# వైద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది : టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైద్య ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన మనోబంధు వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కర్లపాటి వెంకటశ్రీనివాసరావు వార్షికోత్సవ వివరాలను శుక్రవారం స్థానిక పత్రికలకు విడుదలచేశారు. సిఎం ముఖ్య సలహాదారు అజయ్‌కలాం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సుబ్బారెడ్డి మానసిక వికలాంగులకు, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. మానసిక వైకల్యంతో బాధపడుతున్న రోగులకు తొలుత తిరుపతి కేంద్రంగా వైద్య వసతి కేంద్రాన్ని టిడిడి ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ భూపతి రాజు, రామకృష్ణరాజు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాధికారెడ్డి, డాక్టర్ నీలిమ, శ్రద్ధ ఫౌండేషన్ ట్రస్టు మేనేజర్ మహమ్మద్ బాజీ, పలు జిల్లాల మనోబందు ప్రతినిధులు, లిబ్ టెక్ ప్రతిని కృష్ణ, స్వచ్ఛంద సేవికులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# సామాజిక వివక్షను ప్రక్షాళన చేసిన మానవతామూర్తి శ్రీరామానుజులు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** సహస్రాబ్ధి క్రితమే సమాజంలో నెలకున్న వివక్షత, మూఢాచారాలను వ్యతిరేకిస్తూ సామాజిక విప్లవానికి నాందిపలికిన మహిమాన్వితులు శ్రీభగవద్రామునులని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని నెహ్రూచౌక్ వద్ద శుక్రవారం శ్రీభగవద్రామానుజాచార్యుల వారి విగ్రహావిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితర ప్రముఖులు శ్రీరామానుజాచార్యులను భక్తిపూరకంగా ఆరాధించారు. శ్రీచెన్నకేశవస్వామి వారి దేవస్థానం నుండి శ్రీభగవద్రామానుజ గోష్ఠి వ్యవస్థాపకులు డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు (టిఎల్‌ఎన్ ఆచార్యులు) ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పుర వీధుల్లో శ్రీభగవద్రామానుజాచార్యుల వారి విగ్రహాన్ని ఊరేగించారు. గోవింద నామ స్మరణలతో భక్తిభావం వెల్లివిరిసింది. ఈసందర్భంగా ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ జగ్గయ్యపేటలో సమతా మూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవటం హర్షనీయమంటూ విగ్రహ దాత చారుగుండ్ల కొండను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, భగవద్రామానుజగోష్ఠి వ్యవస్థాపకులు డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు, ప్రతినిధులు రామానుజాచార్యులు, ఆకుల విజయ స్వాతికుమార్, వైఎస్ ఆర్‌సిపి నాయకులు లాహోరి బద్ధునాయక్, నంబూరి రవి, భక్తబృందం పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో శ్రీభగవద్రామానుజుల వారి విగ్రహావిష్కరణ

# రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

## దక్షిణాదిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనపై సిఎస్ సమీక్ష



**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి విడిది కోసం చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ శుక్రవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సమన్వయం సమావేశం నిర్వహించారు. దక్షిణాది పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 26వ తేది నుంచి ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నట్లు సిఎస్ తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము రామప్ప, భద్రాచలానిన సందర్శిస్తారన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో స్థానికంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమంల్లో పాల్గొంటారన్నారు. రంగారెడ్డి జిల్లా కన్హాశాంతి వనంలో శ్రీ రామచంద్రమిషన్ వ్యవస్థాపకులు రామచంద్ర మహారాజ్ 150 జయంతి ఉత్సవాలు ప్రారంభిస్తారన్నారు. దీనికి గుర్తుగా హార్ దిల్ ధ్యాన్, హార్ దిన్ ధ్యాన్ ప్రచార ఫలకం ఆవిష్కరణలో కూడా ఆమె పాల్గొంటారన్నారు.

రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రపతి నిలయం మార్గంలో రోడ్డు మరమత్తులు, బారికేడింగ్ పనులు చేపట్టాలని జిహెచ్‌ఎంసి కమిషనర్, కంటోన్మెంట్ బోర్డు సిఈఓలను ఆదేశించారు. పోలీసు శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు.

రాష్ట్రపతి నిలయంలో ప్రోటోకాల్ అనుసరించి 24గంటల పాటు విద్యుత్ శాఖ, వైద్య బృందాలను నియమించాలని సంబంధింత విభాగాలను ఆదేశించారు. కాగా 2023 జనవరి 25వ తేదిన నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించనున్న శ్రీరామచంద్రమహారాజ్ 150వ జయంతి ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి లక్ష మందికిపైగా యాత్రికులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, ఇందుకుగానూ ఏ విధమైన లోటుపాట్లు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి రాష్ట్రపతి పర్యటనకు విజయవంతం చేయాలని డిజిపి మహేందర్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రం విడిపోయినా నా రికార్డును మార్చలేరు..

## ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల్లో మాజీ సిఎం చంద్రబాబు

## 2047 నాటికి దేశంలో యువశక్తి అగ్రగామి

## విజన్ 2029 సిద్ధం చేశా : బాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** ప్రపంచంలో పబ్లిక్ గవర్నెన్స్,కార్పొరేట్ గవరెన్స్‌లో మేటీగా భారతీయులు స్థానం పొందుతున్నారని, భారత్‌కు ఉన్న యువశక్తి 2047 నాటికి దేశాన్ని అగ్రగామి దేశంగా చేస్తుందని,దేశం అద్భుత విజయాలు సాధిస్తుందని టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. విజన్‌తో సాగించే పరిపాలన, తీసుకునే నిర్ణయాలు ఉత్తమ ఫలితాలు ఇస్తాయని, విభజన తర్వాత ఏపీ కోసం విజన్ 2029 సిద్ధం చేశానని పేర్కొన్నారు. ఐఎస్‌బి హైదరాబాద్ ద్విదశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటు చేసేందుకు ఆయన చేసిన కృషిని వివరించారు. తాను ముఖ్యంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధి కోసం ఎలా కష్టపడ్డారో వెల్లడించారు. నాడు విజన్‌తో హైదరాబాద్‌లో చేపట్టిన ప్రతి కార్యక్రమం,నిర్ణయం ఇప్పుడు ఫలితాలను ఇస్తూ ఉదాహరణగా నిలుస్తోయన్నారు. ఒక విజన్‌తో ప్రయాణం చేస్తే ఎవరైనా లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. నాడు విజన్ 2020 గురించి మాట్లాడితే విజన్ అంటే ఏంటీ అని అంతా ప్రశ్నించారని కొందరు హేళన చేశారని, ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధి,వచ్చిన ఫలితాలపై ఏం చెపుతారని ప్రశ్నించారు. నాడు విజన్ రూపంలో మనం ఊహించింది అంతా ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తోందని. ఐఎస్‌బి ఏర్పాటైన ప్రాంతంలో నాఉ ఎటువంటి అభివృద్ధి లేదని, కేవలం హైదరాబాద్ యూనివర్సిటీ ఉండేదని, తర్వాత కాలంలో పెను మార్పులు వచ్చాయన్నారు. భారతీయులు గణితంలో స్వతహాగా ప్రతిభావంతులు,గణితం, ఇంగ్లీష్ కలిస్తేనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇదే విషయం బిల్‌గేట్స్‌కు చెప్పానని తెలిపారు. తర్వాత పలుమార్లు చర్చలు జరిపానని, కేవలం స్నేహంతో మైక్రోసాఫ్ట్‌ను ఇక్కడికి తీసుకురాగలిగానని తెలిపారు. ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే దానివెనుక అనేక సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన అని, చెన్నై,ముంబయి,బెంగుళూరు వంటి నగరాలకు వెళ్లి వచ్చాకే హైదరాబాద్‌ను ఎంచుకున్నారన్నారు. నా ప్రయత్నాల తర్వాత అమెరికా వెలుపుల తొలిసారి మైక్రోసాఫ్ట్ కార్యాలయం పెట్టారన్నారు అలా వచ్చిన మైక్రోసాఫ్ట్ సంస్థకు నేడు ఒక ఇండియన్ సీఈవోగా ఉన్నారని పేర్కొన్నారు. తర్వాత ఎంతో శ్రమించాక హైదరాబాద్‌లో ఐఎస్‌బీ పెట్టాలన్న కల సాకారమైందన్నారు. సంస్థ ఏర్పాటుపై చర్చలు,ప్రతిపాదనల సమయంలో ఐఎస్‌బి ప్రతినిధులను ఆహ్వానించి గౌరవించానని, స్వయంగా బ్రేక్ ఫాస్ట్ వడ్డించానని అతిథి మర్యాదలతో ఐఎస్‌బి ప్రతినిధులను అకట్టుకునే ప్రయత్నం చేశానని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్ నాలెడ్జ్ హబ్ అని నాడు ప్రజెంటేషన్ ఇచ్చానని, ఇప్పుడు అదే నిజం అయ్యిందన్నారు.

## డ్రగ్స్ కేసులో మరికొందరికి ఇడి నోటీసులు రావొచ్చు: ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** బెంగుళూరు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న వారికి శిక్ష తప్పదని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మరికొందరు టిఆర్‌ఎస్ నేతలకు ఈడి నోటీసులు రావోచ్చునని జోస్యం చెప్పారన్నారు. పైలెట్ రోహిత్‌రెడ్డి, రకుల్ ప్రీత్‌సింగ్‌లకు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉందన్నారు. చార్జ్‌షీట్ ఫైల్ చేయకుండా, బెంగుళూరు డ్రగ్స్ కేసులు ఎలా క్లోజ్ అవుతుందన్నారు.

# ఎస్ఆర్ఎంలో 'జిగ్యాస' టెక్నాలజీ ఎగ్జిబిషన్

**మంగళగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడురోజుల పాటు జరుగుతున్న ఎలక్ట్రానిక్ అండ్ ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల అంతర్జాతీయ సదస్సులో భాగంగా గురు,శుక్రవారాల్లో "జిగ్యాస" పేరిట టెక్నాలజీ ఎగ్జిబిషన్ నిర్వహించారు. యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిబిషన్ ను నిర్వహించింది. ఏపి ఎస్ఆర్ఎం తో పాటు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విచ్చేసిన బిటెక్ విద్యార్థులు తమ తమ ఎగ్జిబిట్లను ప్రదర్శనలో ఉంచారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఏ.సునీత కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెల్త్‌కేర్, ఆటోమెషిన్, ఎంబెడెడ్ సిస్టమ్ డిజైన్,తదితర సెక్టార్లకు చెందిన 37ఎగ్జిబిట్లను సందర్శకులకు అందుబాటులో ఉంచారు. వీటిని తయారుచేసిన విద్యార్థులు వాటి పనితీరు,ప్రయోజనాలను సందర్శకులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో హ్యాకథాన్‌ను నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ బివి బాబు,అసోసియేట్ డైరెక్టర్ ఉదయన్ బక్షి తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిట్ వివరాలను వెల్లడిస్తున్న విద్యార్థులు



ప్రధాని నరేంద్రమోడీని కలసిన ఎస్ఆర్ఎం చైర్మన్ మరియు ఎంపి డాక్టర్ పారివేందర్

## ప్రధాని మోడీని కలిసిన ఎంపి పారివేందర్

**మంగళగిరి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** లోక్‌సభ సభ్యులు మరియు ఎస్ఆర్ఎం గ్రూప్ విద్యాసంస్థల వ్యవస్థాపక కులపతి, చైర్మన్ డాక్టర్ టి.ఆర్.పారివేందర్ శుక్రవారం ఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు.గుజరాత్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతే కాకుండా ప్రతిష్టాత్మక జి-20 సదస్సుల నిర్వహణకు భారత్ ఆతిధ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కమల జ్ఞాపికను ప్రధాని నరేంద్రమోడికి అందజేశారు.

# రైతు భరోసా కేంద్రాలతో సేవలన్నీ ఒకేచోట

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం) డిసెంబర్ 16, ప్రభాబతవార్త :** రైతుల అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) వన్-స్టాప్ సొల్యూషన్‌గా పని చేస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్‌తో మర్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాభిస్తూ ముందుగా పరీక్షించిన వ్యవసాయ ఉత్పాదనలు సరఫరా నుంచి వివిధ సేవలు, సామర్థ్యం పెంపు చర్యలు, సాగుకు సంబంధించిన పరిజ్ఞానం ప్రచారం వంటి రైతాంగ అవసరాలన్నింటికి రైతు భరోసా కేంద్రాలు వన్-స్టాప్ సొల్యూషన్‌లా పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా అగ్రిక్లినిక్‌లు అగ్రి బిజినెస్ సెంటర్ల ఏర్పాటు రైతులకు భూసార ఆరోగ్య కార్డుల పంపిణీ వంటి రైతాంగానికి ఉపయోగపడే పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతాంగం మేలు కోసం వివిధ రాష్ట్రాలు అమలుచేసే పథకాలు విధానాలను పరిగణలోనికి తీసుకుంటూ వాటి ఆధారంగా పథకాల రూపకల్పన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మంత్రి వివరించారు.

# హిమాచల్‌లో బొర్లా పడి తెలంగాణలో డైలాగులా?

## బిఆర్ఎస్‌కు తిరుగులేదని నడ్డా అంగీకరించనట్లే కదా? మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపై ఆర్థిక,వైద్య శాఖల మంత్రి హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. బిజెపి సభలో నడ్డా మాట్లాడిన తీరు డైలాగుల కోసం పాకులాడినట్లే ఉందని విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్,మాజీ ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ సభలో నడ్డా బిజెపి నయవంచనను నగ్నంగా ప్రదర్శించారని ఎద్దేవా చేశారు. నడ్డా ఇది కెసిఆర్ గడ్డా, మాట్లాడే ముందు నిజాలు తెలుసుకో అని తీవ్రంగా స్పందించారు. 'హమారా హిందీ కంజోర్ హోగా మగర్ హం కామ్‌దార్‌హై... ఇమాందార్‌హై బిజెపి వాలే కంజోర్ హై,దేశ్ కో కంజోర్ బనా దియే' అని పేర్కొన్నారు. 'బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ అంటే మాకు ఓటమి లేదని నడ్డా అంగీకరించినట్లే,వీఆర్ఎస్ అంటే స్వచ్ఛంద విరమణ. మేం స్వచ్ఛంద విరమణ చేస్తే తప్పా మాకు ఓటమి లేదని నడ్డానే అన్నారు' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ప్రాస కోసం పాకు లాడితే పాట్లు తప్పవని, అడ్డగోలుగా హామీ ఇచ్చి ఎగ్గొట్టిన మీరా మాకు నీతులు చెప్పేదని ప్రశ్నించారు. అకౌంట్లలో రూ.15లక్షలు వేస్తామన్నారు ఏదీ.

# ఉమ్మడి ఆస్తుల విభజనపై సుప్రీంకోర్టులో విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆస్తుల విభజనలో తెలం గాణ ప్రభుత్వం జాప్యం చేస్తోందని, త్వరితగతిన కేటాయింపులు జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు శుక్రవారం ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ప్రతివాదులకు ముందుగానే పిటీషన్ కాపీలు అం దిం చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపు న్యాయవాదిని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. కాగా ఉమ్మడిగా ఉన్న 1,42,601 కోట్ల రూపాయల విలువైన ఆస్తున్న విభజించకుండా తెలంగణ సర్కార్ కాలయాపన చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిం చింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న ఉమ్మడి అంశాలకు సంబంధించి జరగాల్సిన ఆస్తుల్లో 91 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయని పిటీషన్ పేర్కొంది. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్ల కాలం గడచిపోయినా ఉమ్మడి ఆస్తుల విభజనకు తెలంగాణ సర్కార్ సహకరించడం లేదని తెలిపింది. న్యాయమైన, సమానమైన ఆస్తుల విభజన త్వరితగతిన జరిగేలా ఆదే శాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మా సనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు ధర్మాసనం కేసు తదు పరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది.

# వైశాలి కిడ్నాప్ కేసులో మరో ఇద్దరు రిమాండ్

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన డెంటల్ విద్యార్థి వైశాలి కిడ్నాప్ కేసులో శుక్రవారం ఆదిభట్ల పోలీసులు మరో ఇద్దరిని రిమాండ్ చేశారు. ఈ కేసులో నవీన్‌రెడ్డి అరెస్టుకు ముందు విడుదల చేసిన నవీన్‌రెడ్డి సెల్ఫీ విడియో న్యూస్ చానల్స్, యూట్యూబ్ చానల్స్‌లో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ విడియోపై డెంటల్ విద్యార్థి వైశాలి స్పందిస్తూ నవీన్‌రెడ్డి విడుదల చేసిన విడియో పూర్తిగా అసత్యమని, తన పరువుకు భంగం కలిగిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విడియో విడుదల చేసిన నవీన్‌రెడ్డి సోదరులు సందీప్‌రెడ్డి, వంశీభరత్‌రెడ్డి అలియాస్ చింటూలను హస్తినాపూర్‌లోని మిస్టర్ టీహెడ్ ఆఫీస్‌లో ఆదిభట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి విడియో విడుదల చేయడానికి వాడిన జిబ్రానిక్ సిపియు, ఒక మానిటర్, ఒక సెల్‌ఫోన్, పెన్‌డ్రైవ్ స్వాధీనంచేసుకుని సీజ్ చేశారు. అదేవిధంగా వారి వాగ్మూలాన్ని రికార్డు చేసి శుక్రవారం ఇబ్రహీంపట్నం కోర్టులో జడ్జి ముందు హాజరు పరిచారు. నవీన్‌రెడ్డి సెల్ఫీ విడియో సోషల్ మీడియాలో, అదేవిధంగా న్యూస్ చాన ల్స్‌లో, యూట్యూబ్ చానల్స్‌లో ప్రసారం అవుతున్న విడియోపై బాధితురాలు వైశాలి అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధితురాలికి మానసిక సమస్యలకు, మానసిక వత్తిడి దారితీసే ఇలాంటి అభ్యంతకర విడియో లను ప్రసారం చేస్తున్న చానల్స్ క్రిమినల్ కేసులో భాగమై ఉంటాయని, వాటిని ప్రసారం చేయడాన్ని తక్షణమే ఆపాలని, లేదా నిర్భయ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనపై బాధితురాలు వైశాలి ఫిర్యాదు మేరకు ఆదిభట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# ప్రత్యామ్నాయ విద్యావిధానంపై ముసాయిదా రూపకల్పన

## ముగిసిన ఎస్‌ఎఫ్‌ఐ 17వ జాతీయ మహాసభలు

## జాతీయ అధ్యక్షుడుగా విపి సాను..

## ప్రధాన కార్యదర్శిగా మయూఖ్ బిస్వాస్

## 83 మందితో సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక



విపి సాను



మయూఖ్ బిస్వాస్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** నాలుగు రోజులపాటు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) 17వ జాతీయ మహాసభలు శుక్రవారం ముగిశాయి. చివరిరోజు మహాసభల్లో కార్యదర్శి నివేదికను ఆమో దించిన మహాసభ.. వివిధ అంశాలపై 36 తీర్మానాలను ఆమోదించింది. మహాసభల ముగింపు రోజున 83 మందితో సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (సిఇసి)ని ఎన్నుకుంది.

ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడుగా విపి సాను, ప్రధాన కార్యదర్శిగా మయూఖ్ బిస్వాస్ తిరిగి ఎన్నిక య్యారు. సిఇసిలోకి తెలం గాణ నుంచి ఐదుగురికి చోటు కల్పించగా.. ఆంధ్ర ప్రదేశ్ నుంచి నలుగురికి అవకాశం కల్పించారు. తెలంగాణ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజుతోపాటు ఎం పూజ, మమత, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి కె శివదుర్గారావు ఎన్నికయ్యారు. వీరిలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న టి నాగరాజు జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి అశోక్, ప్రసన్నకుమార్, నాగూర్‌బీ, పావని సిఇసిలోకి ఎన్నిక య్యారు. వీరిలో ఏపి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న అశోక్ జాతీయ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

17వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 13న హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో విద్యార్థులతో భారీర్యాలీ అనంతరం బహిరంగ సభను నిర్వహించి మహాసభలను ప్రారంభించారు. అనంతరం అదేరోజు సాయంత్రం 729 మందితో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. మూడు రోజులుగా వివిధ అంశాలపై 36 తీర్మానాలపై చర్చించిన ప్రతినిధులు ఆమోదం తెలిపారు. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి రూపొం దించిన జాతీయ విద్యా విధానంపై చర్చించిన మహాసభలు.. పేదలను విద్యకు దూరం చేసేదిగా ఉన్న ఎన్ఇపిని వ్యతిరేకించింది. ఎన్ఇపి-2020 అమలు జరగకుండా ప్రత్యా మ్నాయ విద్యావిధానంపై ముసాయిదాను రూపొందించారు. దీనిపై మేధావులు, విద్యా వేత్తలు తదితరులతో చర్చించి ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం చేసినట్టు ఎస్ ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు నితీష్ నారాయణ్ మీడియాకు తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యా విధానం ప్రతిని కేంద్ర ప్రభుత్వానికి, అలాగే అన్ని రాష్ట్ర ప్రభు త్వా లకు కూడా సమర్పిం చను న్నట్టు నితీష్ తెలి పారు. దీనిపై ప్రజల్లో చర్చ జరిగిన అనంతరం అమలు కోసం మిలిటెంట్ ఉద్యమం చేపడతామని తెలిపారు. మహాసభల్లో పాల్గొన్న వారిలో 697 మంది తమ అర్హతా పత్రాలను మహాసభకు సమర్పించారు. మహా సభకు ఇంటర్మీడియట్‌స్థాయి నుంచి రీసెర్చ్ స్కాలర్ స్థాయి వరకు ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న హారిక మహాసభల్లో పాల్గొన్న అతిపిన్న వయస్కురాలని తెలిపారు. ఎన్ఇపిని ఉపసంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా మిలిటెంట్ ఉద్యమం చేపట్టాలని.. దేశంలో చాలా రాష్ట్రాల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం లేదని.. విద్యాసంస్థల్లో విద్యార్థి ఎన్నికలను నిర్వహించేలా దేశవ్యాప్తంగా పోరాటాలు చేయాలని తీర్మానించినట్టు తెలిపారు.

# తెలంగాణ రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్



గవర్నర్ తమిళిసై నుండి అవార్డు అందుకుంటున్న ఏలేటి రాజశేఖరరెడ్డి

**రామాయంపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మెదక్ శాఖ వారి అన్ని సేవా కార్యక్రమాలు అభినందనీయమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గురువారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సేవా అవార్డుల కార్యక్రమం చేపట్టారు.

కరోనా విప త్కర సమయంలో బాధితులకు, వలసవాదులకు, కార్మికులకు, భోజనం, పాలు, నీరు, మాస్కులు, శానిటైజర్లు పంచారని, ఆ కార్యక్రమాలను ఫేస్‌బుక్, ట్విట్టర్ మాధ్యమాల్లోనూ పేర్కొన్నారు. ఆ సేవలను గుర్తించడంతోపాటు మూడు సంవత్సరాలుగా రక్త, అవయవ, శరీర దానాల ప్రాముఖ్యతను విరివిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తూ, ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ, సమాజంలో ప్రజలకు, విద్యార్థులకు, సెమినార్‌ల ద్వారా, వ్యాసరచన, వక్తృత్వ పోటీల ద్వారా చైతన్య పరుస్తూ, సేవ కార్యక్రమాలు, ఆజాదికా అమృత్ మహోత్సవ్ లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే కరోనా సమయంలో రక్త నిలువలు తగ్గి ప్రజలు ఇబ్బంది పడుతున్న సమయంలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబి రాలను నిర్వహించినందుకు 2019-20, 2020-21, 2021-22 మూడేళ్లకు గాను ఉత్తమ సేవా అవార్డులను కలెక్టర్, రెడ్‌క్రాస్ అధ్యక్షుడు డా. ఎస్.హరీష్, లయన్ డా.ఏలేటి రాజశేఖర్‌రెడ్డిలకు సేవా అవార్డులను ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలను నిర్వహివంచినందుకు జిల్లా కార్యదర్శి ఎస్.ఎల్.వి.వి.ప్రసాద్, కోశాధికారి ఎస్.లక్ష్మారెడ్డిలకు రజత పతకాలను ప్రకటించారు.

నూతనంగా మెదక్ జిల్లా ఆవిర్భావం తర్వాత నూతన సభ్య లను చేర్పించి, వారిని సేవోన్ముఖులను చేసినందుకు రాజశేఖర్‌రెడ్డికి ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేశారని రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా, రాష్ట్ర కార్యదర్శి కటికనేని మదన్మోహన్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.కోటిరెడ్డి పి.ఆర్.ఓ శ్రీనివాస్‌రెడ్డి, అనతికాలంలోనే ఆర్తులకు, వృద్ధులకు, విద్యార్థులుకు, విరివిగా సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన పలువురు చైర్మన్‌లు, పోలీస్, రెవెన్యూ వివిధ సేవారంగాలకు చెందిన ప్రముఖులను సేవా అవార్డులతో, బంగారు, వెండి పతకాలతో సన్మానించారు.

## కాశీలో రెండు పురాతన భాషలు, సంస్కృతుల సంగమం

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పురాతన నగరం కాశీలో రెండు పురాతన భాషలు, సంస్కృతుల సంగమం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వారణాసి పర్యటన సందర్భంగా శ్రీ కాశీ విశ్వనాథుని ఆలయ కారిడార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా యువ టూరిజం క్లబ్ పేరుతో నగరంలో పర్యటకాన్ని ప్రోత్సా హిస్తున్న ఒక పాఠశాలకు సంబందించి విద్యార్థులతో ముచ్చ టించారు. అనంతరం కాశీ విశ్వనాథుని ఆలయంలో బాబా విశ్వనాథునికి మంత్రి



పూజలు నిర్వహించి ప్రజల సంక్షేమం కోసం, దేశ శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించారు. కాశీలిలోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫన హైయర్ టిబెటియన్ స్టడీస్ విద్యా సంస్థను సందర్శించారు.

ఆ సంస్థ పనితీరును అక్కడ అందుబాటులో ఉన్న వివిధ కోర్సుల గురించి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా జరిగిన కాశీ తమిళ సంగమం ముగింపు వేడుకలకు కిషన్‌రెడ్డి హాజరు అయ్యారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,227 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4648 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,96,869మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,071మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం 16 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో నలుగురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

# తెలంగాణ ఫుడ్స్ బలోపేతానికి సిఎం ప్రత్యేక చర్యలు

- మంత్రి సత్యవతిరాథోడ్
- రూ.42 కోట్లతో నూతన ప్లాంటును ప్రారంభించిన మంత్రులు.. ఇది ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్

**హైదరాబాద్ (నాచారం), డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ ఫుడ్స్ బలోపేతానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని మంత్రి సత్యవతిరాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీలో రూ. 42 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌ట్రూడర్ ప్లాంట్‌ను మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ వాణి దేవి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ పోషకాహార లోపం లేని తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ముందు చూపు తో సంస్థను బలోపేతం చేసేందుకు చర్యలు



ప్లాంటును ప్రారంభిస్తున్న మంత్రులు సత్యవతిరాథోడ్, మల్లారెడ్డి తదితరులు

తీసుకోవడంతోనే ఈ సంస్థ ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. సంస్థ ఉత్పత్తి చేసే బాలామృతం, బాలామృతం ప్లస్, స్నాక్స్ వల్ల తెలంగాణలోని 33 జిల్లాలోని 35,699 అంగన్ వాడీ సెంటర్లకు సుమారు 15.5లక్షల మంది లబ్ది పొందనున్నారని మంత్రి తెలిపారు. మాతా శిశు మరణాలు తగ్గాయంటే అందుకు సీఎం చర్యలే కారణం అన్నారు. ఇందులో పనిచేసే ఉద్యోగుల ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అంగన్‌వాడి సమస్యలను గుర్తించింది సీఎం కేసీఆర్ అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఫుడ్స్ నేడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవడం మన ప్రభుత్వ ఘనత అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం మన తెలంగాణ ఫుడ్స్‌ను అభినందిస్తుందన్నారు. అందుకు సీఎం కేసీఆర్ కృషి ఎంతో గొప్పదన్నారు. నేడు దేశం మొత్తం కేసీఆర్ పాలనను కోరుకుంటుందన్నారు. బీజేపీ నాయకులు సీబీఐ, ఈడీ దర్యాప్తు సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకొని అమాయకులపై బెదిరింపులకు పాల్పడుతుం దన్నారు. అంగన్ వాడీలకు గతంలో ప్రాధాన్యత ఉండేది కాదని దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం అంగన్ వాడీలకు ప్రాధాన్యత నిస్తుందన్నారు. తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ సుమారు 30 లక్షల మంది ఆరోగ్య వంతమైన జీవితం కోసం సంస్థ కృషి చేస్తుందన్నారు.

ఆధునిక సాంకేతికతో ఏర్పాటు చేసిన అతిపెద్ద ప్లాంట్ ఆసియాలోనే ఇది మొదటిది అన్నారు. ఎక్స్‌ట్రూడెడర్ ప్లాంట్‌తో రెండు లైన్లతో నెలకు 2500 ఎంటిల ఉత్పత్తి సామర్థ్యంతో తయారు చేయవచ్చన్నారు. దీనితో స్నాక్స్ ఫుడ్, ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ ఉత్పత్తికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కావ్య, కార్పోరేటర్లు శాంతిసాయిజన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, జీఎం విజయ లక్ష్మి, మేనేజర్ వర్క్స్ శ్రీనివాస్‌నాయక్, మేనేజర్ హెచ్‌ఆర్డీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పౌర సరఫరాల శాఖలోని హామాలీలకు కూలీరేట్లు పెంచాలి

## సిఎం కెసిఆర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖలోని హామాలీలకు కూలీ రేట్లను పెంచాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండన చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శుక్రవారం లేఖ రాశారు. పౌరసరఫరాల శాఖలో పనిచేస్తున్న హామాలీ కార్మికులకు గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం కూలీరేట్లు పెంచాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు హామాలీలకు రేట్లు పెంచుటకు పౌరసరఫరాల శాఖ అంగీకరించడం జరిగిందన్నారు. హామాలీ కార్మికుల శ్రమను గుర్తించి హామాలీరేట్లు పెంచుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం జనవరి 1, 2022 నుంచి కొత్త రేట్ల ఒప్పందం అమలు కావల్సి ఉందన్నారు. నవంబర్ 19న సివిల్ సప్లయిస్ హామాలీస్ యూనియన్ అధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని ముట్టడించి వినతిపత్రం ఇచ్చిన తరువాత డిమాండ్లపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని, పెరిగిన హామాలీ రేట్ల ఒప్పందాన్ని అమలు చేసేందుకు నవంబర్ నెలాఖరులోపు జీవో విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని కూనంనేని గుర్తు చేశారు.

అయినప్పటికీ అధికారులు ఇప్పటి వరకు పెరిగిన హామాలీ రేట్లపై జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో హామాలీ కార్మికులు సమ్మె చేపడతామని నోటీసులు ఇవ్వడం జరిగిందని.. కార్మికులు సమ్మె చేయడం వలన ప్రజాపంపిణీ వ్యవస్థకు, ఎగుమతి, దిగుమతికి, రేషన్ కార్డు వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతా యని కూనంనేని సీఎంకి రాసిన లేఖలో గుర్తు చేశారు. కాబట్టి హామాలీ కార్మికులతో గతంలలో చేసుకున్న ఒప్పందం మేరకు పెరిగిన రేట్లపై జీవో జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# తొలిమెట్టు విజయవంతానికి మరింత కృషి చేయాలి

## బోధనాభ్యసన కార్యక్రమాలు మెరుగుపరచుకోవాలి

## డిఇఒలకు విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉద్దేశించి చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం విజయవంతానికి మరింత కృషి చేయాలని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలిమెట్టు పురోగతిని ప్రతినెలా సాంకేతికంగా నమోదు చేస్తున్నప్పటికీ బోధన ప్రక్రియల్లో వినూత్న మెళకువలు అమలు చేస్తున్నా.. ఇంకా చాలా స్కూల్స్‌లోని విద్యార్థులు వెనుకబడే ఉన్నారని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో అయితే విద్యార్థులు నిమిషానికి 30 నుంచి 50 పదాలు కూడా ధారళంగా పలకలేని పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి జిల్లా విద్యాశాఖాధికారులు(డీఈవో) ప్రత్యేక చొరవతో దీనిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన తొలిమెట్టు పథకం అమలుపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ దేవసేన శుక్రవారం డీఈవోలతో హైదారబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు సంబంధించి సబ్జెక్టుల వారీగా చేయాల్సిన వాటిపై సూచనలు, సలహాలు ఇచ్చారు. బోధనా విధానాలపై ఇచ్చిన సూచనలను ప్రతి ఉపాధ్యాయుడుకి చేరవేసేందుకు డీఈవోలు చొరవ తీసుకోవాలన్నారు. ఇందుకోసం కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహిం చాలన్నారు. తొలిమెట్టులో విజయం సాధించిన పాఠశాలలను గుర్తించి వారి అనుభవాలను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. తొలిమెట్టులో క్రియశీల పాత్ర పోషించే వారిలో మండలానికి ఒక టీచర్‌ను గుర్తించి .. వారి పురోగతి వివరాలను ఫోటోతో సహా నెలాఖరు వరకు సిద్ధం చేయాలని డీఈవోలను విద్యా శాఖ కార్యదర్శి ఆదేశించారు. ఇకపై రాష్ట్రస్థాయిలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తామని.. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సాహం అందించనున్నట్టు అధికారులు తెలిపారు. బోధనాభ్యసన పద్ధతుల్లో ప్రధానంగా తెలుగులో 1వ, 2వ తరగతి వారికి బోధించిన అక్షరాలు, ఒత్తులు, గుణింతాలపై స్పష్టత ఇవ్వాలన్నారు. పిల్లలకు నేర్పే గేయాల్లో బట్టీవిధానం కాకుండా.. అక్షరాలను గుర్తించే విధంగా బోధించాలన్నారు. 3నుంచి 5 తరగతుల విద్యార్థులకు అక్షరాల ఆధారంగా పదాలు తయారు చేసేలా నేర్పించాలన్నారు. ఇక ఇంగ్లీష్ భాషలో అయితే స్పష్టంగా పదాలు పలికేలా చూడాలన్నారు.

# రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నో దర్శనం.. ఢిల్లీలో సర్వదర్శనం

## ఆయన పాలన రాజ్యాంగబద్ధంగా ఉండదు

## పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ పాలన రాజ్యాంగ బద్ధంగా ఉండదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఢిల్లీలో అందరికి సర్వ దర్శనం ఇచ్చారని, రాష్ట్రంలో మాత్రం నో దర్శనం అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు మంత్రు లకు సిఎం దర్శనానికి దిక్కులేదన్నారు.

బిఆర్ఎస్ ఏర్పాటు తరువాత కెసిఆర్ చేస్తున్న పొలిటికల్ జిమ్మిక్కులో భాగమే సర్వదర్శనం అన్నారు. ప్రజాస్వామిక గొంతులను నొక్కడం ఏజెండా కెసిఆర్ పనితీరు ఉందన్నారు. కాంగ్రెస్ వార్ రూంపై దాడులు ఇందులో భాగమే అన్నారు. వార్‌రూంలో మెటీరియల్ ఎత్తుకుని వెళ్లారన్నారు. దీనికి ప్రజాగ్రహం తప్పదన్నారు. దేశ ప్రజల్లో ఐక్యత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర భారత్ జోడో యాత్ర అంటూ నడ్డ వక్రభాష్యం చెబుతున్నారన్నారు. నడ్డా సొంత రాష్ట్రంలో ఇలాంటి అబద్దాలు చెబితేనే ప్రజలు బిజెపిని ఓడించారన్నారు. తెలంగాణాకు వచ్చి కూడా నడ్డా అన్ని అబద్దాలు చెబుతున్నారన్నారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

# ఇక అంగన్‌వాడీ చిన్నారులకు పోషకాహార స్నాక్స్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు స్నాక్స్ కూడా ఇవ్వాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా అంగన్వాడీలోని పిల్లలకు అత్యంత మెరుగైన పౌష్టికాహార విలువలు ఉన్న చిరుతిళ్లు అందించేందుకు తెలంగాణ ఫుడ్స్ విభాగం ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మూడేళ్ల నుండి ఆరు ఏళ్ల లోపు పిలలకు చిరుతిళ్లు అందిస్తున్నప్పటికీ సరికొత్త సాంకేతికతతో పోషకాహాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని అందించనుంది. దీని కోసం తెలంగాణ ఫుడ్స్ విభాగం ప్రత్యేకంగా అత్యాధునిక స్నాక్ ఫుడ్ యూనిట్‌ను స్థాపించింది. నాలుగు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 42.89 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌లో ఇప్పటికే అన్ని రకాల పరీక్షలు పూర్తి చేశారు.

# తెలంగాణలో పాడి పరిశ్రమల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్న కేంద్రం

## రాజ్యసభలో ఎంపి లక్ష్మణ్ ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం కేంద్రం నిధులను కేటాయిస్తుందని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల సమాధానం ఇచ్చారు. రాజ్యసభలో ఎంపి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. నాలుగు రకాల పథకాల నిధులను ఇస్తున్నట్లు తెలిపారు. 2019-20లో రూ.651.05కోట్లు, 2020-21లో రూ.395.98కోట్లు, 2021-22లో రూ.549.91 కోట్లను విడుదల చేసిందని, 2022-23కు గానూ రూ.540.10 కోట్లు కేటాయించిందన్నారు.

# భాషా పండితుల పదోన్నతుల చిక్కులను తొలగించాలి

## మంత్రి హరీశ్‌రావుకు ఆర్‌యుపిపిటి విజ్ఞప్తి



మంత్రి హరీశ్‌రావు కలిసిన ఆర్‌యుపిపిటి నాయకులు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భాషా పండితుల పదోన్నతుల్లో ఉన్నటువంటి న్యాయపరమైన చిక్కులను తొలగించి, భాషా పండితులకు పదోన్న తు లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరి షత్తు తెలంగాణ (ఆర్ యూపీపీటీ) వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఇతర నాయకులు శుక్రవారం మంత్రిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని అలాగే జీవో 317 మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని సంఘం నాయకులు మంత్రిని కోరారు. స్పౌజ్ కేసులను పరిష్కరించాలన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి హరీశ్‌రావు సీఎం కేసీఆర్ భాషా పండితులను మరియు భాషలను పరిరక్షించేవిధంగా ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగానే భాషా పండితులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం తప్పకుండా సహకరించి భాషా పండితులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు ఆర్‌యూపీపీటీ నాయకులు తెలిపారు.



కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన సీనియర్ సీనియర్ ఐపిఎస్ అధికారులు

# కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన సీనియర్ ఐపిఎస్ అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** నగరంలోని సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో జరిగిన ఓ కార్యక్రమానికి వచ్చిన 1991, 1992 బ్యా చ్‌లకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారులు శుక్రవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించారు. ఈ సందర్భంగా వీరికి సిటీ కొత్వాల్ 1991 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి సి.వి ఆనంద్ స్వాగతం పలికారు. దీంతో పాటు సిటీ పోలీసు విభాగం పనితీరును, కమాండ్ కంట్రో ల్ రూం వల్ల కలుగుతున్న ప్రయోజనాలను వారికి వివరించారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆయన సహచర ఐపిఎస్ అధికారులకు తెలిపారు. నగరంలో వున్న సుమారు నాలుగు లక్షల సిసి కెమెరాల పనితీరు గురించి కూడా ఆయన వివరించారు. పో లీసు శాఖలో మూడు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర సర్వీసులు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సేవలిందిస్తున్న 1991, 1992 బ్యాచ్ అధికా రులు ఈ సందర్భంగా తమ సర్వీసులు ఎదురైన సవాళ్లను, అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో పంజాబ్ డిజిపి గౌరవ్ యా దవ్, హరియాణా పరిపాలనా విభాగం ఓపి సింగ్, గువహతి పోలీసు కమిషనర్ హర్మీత్ సింగ్ తమ తమ ప్రాంతాలలో వున్న పోలీసు వ్యవస్థల గురించి వివరించారు. ఇదే సమయంలో హైదరాబాద్ పోలీసు వ్యవస్థ పనితీరు అద్భుతంగా వుందని కొనియాడారు. అనంతరం అందరు కలిసి కమాండ్ కంట్రోల్ వద్ద గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో సిటీ పరిపాలనా విభాగం జాయింట్ సిపి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ ఆగ్రోస్ క్లోరోపైరిఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్‌కు చెందిన క్లోరోపైరిఫాస్ క్రిమి సంహారిక పురుగు మందుపై తెలంగాణ వ్యవసాయ శాఖ నిషేధం విధించింది. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పిఆర్ ఆగ్రో కెమికల్స్‌కు చెందిన బ్యాచ్ నెంబర్ సిఎస్2క2101 కలిగిన క్లోరోపైరిఫాస్‌ను హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని పురుగు మందుల పరీక్షా కేంద్రంలో పరీక్షించగా అది నాసి రకంగా నమోదు చేయబడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన క్లోరోపైరిఫాస్ క్రిమి సంహారిక పురుగు మందును నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడాన్ని నిలిపివేసినట్లు తెలిపారు.

# వివిధ కారణాలతో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ జాప్యం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ ప్రారంభించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆంక్షలు, పర్యావరణ అనుమతులు, ఇసుక లభ్యత లేకపోవడం, కరోనా వైరస్ వంటి కారణాలతో జాప్యం జరుగుతోందని కేంద్రం తెలిపింది. ఈ యూనిట్‌ను ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ప్రారంభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ లోక్‌సభలో పలువురు సభ్యులు అడగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు కోసం మంజూరు చేసిన మొత్తంలో ఇంత వరకూ 10,997.70 కోట్ల రూపాయలు ఖర్చయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరిమితులు, ఆంక్షలు, ఇతర నియంత్రణల కారణంగా ఇసుక దొరకడంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. కరోనా వైరస్ నేపథ్యంలో విధించిన లాక్‌డౌన్ ప్రభావం కూడా మరో కారణమన్నారు. అంతేకాకుండా పర్యావరణ అనుమతులకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన సరికొత్త నిబంధనలు, షరతుల వల్ల ఆలస్యం జరుగుతున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు, కమిషనింగ్ సమయంలో బీహెచ్‌ఈఎల్ పనులు నెమ్మదిగా సాగడం, షాప్ వెల్డ్ జాయింట్స్‌లో తయారీ లోపాలు బయటపడటం తదితర అంశాలు కూడా జాప్యానికి కారణమయ్యాయని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భూపంపకాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే

- జాతీయ కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి
- రాష్ట్రంలో సన్నకారు రైతులు తీవ్రఇబ్బంది పడుతున్నారు: వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సంస్కరణలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని జాతీయ కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నో భూ సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ వచ్చాక టిఆర్ఎస్ అనుకోకుండా అధికారంలోకి వచ్చిందన్నారు. 2017లో రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరిస్తా సిఎం కెసిఆర్ చెప్పాడన్నారు. గత నెల భూ సమస్యలపై సిఎస్ సోమేష్‌కుమార్‌కు వినతి పత్రం ఇచ్చామన్నారు. నెల రోజులైనా దానిపై సిఎస్ సమాధానం లేదన్నారు. సిసిఎల్ ఉన్న తాధికారులతో మాట్లాడామని, టిఎం 33 మాడ్యూల్ ప్రకారం చేస్తున్నట్లు తెలిపారన్నారు. పేర్లు తప్పు బడితేమార్చుతున్నాంట అన్నారు. రెవెన్యూ శాఖ డిపార్ట్‌మెంట్ చాలా కీలకమైందని, దాన్ని చిన్నాబిన్నం చేశాడు. నిషేదిత జాబితాలో ఉన్నభూములను తక్కువ ధరకు టిఆర్ఎస్ లీడర్లు కొనుకొన్ని నిషేదిత జాబితా నుంచి తీసేసుకున్నారు. సర్కారు పూర్తి విఫలమైందన్నారు. భూ సమస్యలపై ఇప్పటికే మండల, నియోజకవర్గ జిల్లా కేంద్ర స్థాయిలో పోరాటం చేసామన్నారు.

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యక్రమంపై చర్చించి ప్రకటిస్తామన్నారు. ధరణి సమస్యలతో రాష్ట్రంలో 25లక్షల కుటుంబాలు ఇబ్బండి పడుతున్నారన్నారు. రాష్ట్రంలో సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వర్కింగ్ పడుతున్నారని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ధరణి పోర్టల్‌లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఒక నివేదికను సిఎస్‌కు ఇచ్చామన్నారు. ఈ విషయాన్ని సిఎస్‌కు నివేదిక ఇచ్చిన స్పందన లేదన్నారు. కెసిఆర్‌కు మాత్రమే సిఎస్ కాదు, రాష్ట్రానికి సిఎస్ అన్నారు. ప్రజాసమస్యలపై వినతిపత్రం ఇచ్చిన దానికి సమాధానం లేదని, వెంటనే స్పందించాలన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ మూడులో ఉన్నారన్నారు. మళ్లీ అధికారంలోకి ఎలా రావాలి, కెటిఆర్ ఎలా సిఎం చేయాలో ఆలోచనలో ఉన్నారన్నారు.


# వాల్తేరు వీరయ్య మాసియెస్ట్ థియేటర్ స్టాండీ విడుదల...

మెగాస్టార్ చిరంజీవి మాస్‌మహారాజా రవితేజ కలిసి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సంక్రాంతి 2023 మూవీ వాల్తేరు వీరయ్య, దర్శకుడు బాబీ కొల్లి ప్రతిష్టాత్మకగా దర్శకత్వం వహించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. మైత్రీ మూవీ మేకర్స్ ఈ మెగా ఎంటర్‌టైనర్‌ను గ్రాండ్ కాన్వాస్‌లో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిరంజీవి, రవితేజ కాంబినేషన్ బిగ్‌స్క్రీన్‌పై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల విడుదలైన రవితేజ టీజర్ యూట్యూబ్‌లో భారీ స్పందన అందుకుంది..



ఎపి, తెలంగాణల్లో అన్ని థియేటర్లకు స్టాండీలను పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్టాండీస్‌పై ఉండే పోస్టర్‌ను విడుదల చేశారు. పోలీసుస్టేషన్‌లో ఒక భారీ యాక్షన్ సన్నివేశం నుంచి మెగాస్టార్ చిరంజీవి స్టిల్‌ను విడుదల చేశారు.. ఇందులో వీరయ్యగా మెగాస్టార్‌చిరంజీవి ఒక చేతికి సంకెళ్లతో బ్యాగ్రౌండ్‌లో తుపాకీలతో గంభీరంగా కూర్చుని కన్పిస్తున్నారు. స్టైలిష్ ఇంకా భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం మేం సిద్ధంగా ఉన్నామని మెగాస్టార్ యొక్క స్వాగత వాగ్దానం చేస్తుంది. మసాలా జోడించి థియేటర్లలో ఈ ఎపిసోడ్‌కు పూనకాలు గ్యారెంటీ అనే విధంగా డైరెక్టర్ బాబీ ట్విట్టర్‌లో ఈ స్టిల్‌ను విడుదల చేశారు. ప్రేక్షకులు, మెగాఫ్యాన్స్ ఇంకెంతమాత్రం వెయిట్ చేయలేము అంటూ స్పందించారు. సినిమా టాకీ పార్ట్ పూర్తయింది.. చివరిపాటను ప్రస్తుతం చిరంజీవి, శ్రుతిహాసన్ పై యూరప్‌లోచిత్రీకరిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'విషపూరిత కల్చర్ విధ్వంసకరం'



బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్ తాజా చిత్రం 'పఠాన్'. వార్ ఫేం సిద్ధార్ద్ ఆనంద్ తెరకెక్కిస్తున్నఈచిత్రాన్ని యష్‌రాజ్ ఫిలింస్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఇప్పటికే రిలీజ్ డేట్‌ను ఖారారుచేశారు. ఇంతలోనే పఠాన్‌పై నెగిటివిటీ హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. పఠాన్‌పై జరుగుతున్న ప్రచారంపై షారూఖ్ పరోక్షంగా ప్రస్తావించారు.. నెగెటివిటీ ఆలోచనలతోఉన్నవారు బతక లేదని పాజిటివ్‌గా ఆలోచించేవాడే బతకగలడని తనదైనశైలిలో సెటైర్లు వేశారు.. సోషల్ మీడియాలో విషపూరిత కల్చర్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పాజిటివిటీ కోసం పిలుపునిచ్చారు. తన తదుపరి చిత్రం పఠాన్‌కు వ్యతిరేకంగా నిరసనలను ఆయన తెలివిగా తిప్పికొట్టే ప్రయత్నంచేశారు. నేటికాలంలో సామూహికంగా విషం నూరిపోస్తున్నారని, సోషల్ మీడియాలు దీనికోసం సిద్ధం చేసి ఉంచారన్నారు. సినిమాపై ఇవన్నీ ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని నేనుఅనుకోను అని అన్నారు. కాగా కోల్‌కతా అంతర్జాతీయ చలనచిత్రం ప్రారంభోత్సవం సభా వేదికగా షారూఖ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన కెరీర్ గ్యాప్ గురించి అభిమానులతో తన మనోగతాన్ని ఆయన షేర్ చేసుకున్నారు. కొంతకాలంగా మనం కలవలేకపోయామని, కానీ ఇపుడు ప్రపంచం మామూలుగా మారిందన్నారు. మేమంతా (ఇండస్ట్రీలోని వ్యక్తులు) సంతోషంగా ఉన్నామని, నేనుచాలా సంతోషంగాఉన్నానని అన్నారు. ప్రపంచం ఏంచేసినా దాన్ని బహిరంగంగా చెప్పటానికి నాకు ఎలాంటి సందేహాలు లేవని అన్నారు. ప్రపంచంలోని సానుకూల వ్యక్తులందరూ సజీవంగా ఉన్నారంటూ ఆయన నర్మగర్భంగా వాఖ్యలు చేశారు.


# 'ఇండియన్-2' తాజా ముచ్చట్లు


విశ్వనటుడు కమల్‌హాసన్ . శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం భారతీయుడు.. ఈసినిమా వచ్చి చాలా ఏళ్లు అయినప్పటికీ ఈసినిమాకు సీక్వెల్ ఇపుడు రాబోతున్న సంగతి తెలిసిందే.. అయితే మూడేళ్లక్రితం ఈసీక్వెల్ ఇండియన్-2ను స్టార్ట్‌చేశారు. అనివార్యకారణాల



వల్ల అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు అలాగే ఉండిపోయింది. అన్ని సమస్యలను వీడి ఇండియన్-2ను ఇపుడు స్టార్ట్‌చేశారు. రచయిత జయమోహన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విష యాలు వెల్లడించారు.. ఇండియన్ సినిమాలో సేవాతపి, ఆయన కొడుకు కథను చూపించటం జరిగిందని, కానీ ఈసినిమాలో మాత్రం సేవాపతి ఆయన తండ్రి కథను చూపించబోతున్నట్టు తెలిపారు. సేవాపతి, ఆయన తండ్రి పాత్రను కమల్‌చేస్తున్నా రట.. ఇండియన్ సినిమా చూసిన అనుభూతులే ఇండియన్ 2 సినిఆ చూసినపుడు కూడ కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈచిత్రం కోసం కమల్‌హాసన్ గారు చాలా కష్టపడు తున్నారని కూడ చెప్పారు. తప్పకుండా ఈచిత్రం ఘన విజయం సాధిస్తుందని అన్నారు. షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని, వచ్చే ఏడాది సమ్మర్‌లో ఇండియన్-2 ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

# 'అన్‌స్టాపబుల్' డేట్ ఫిక్స్...





బాలకృష్ణ హోస్ట్‌గా సాగుతున్న క్రేజీ షో 'అన్‌స్టా పబుల్' ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. తాజా సీజన్‌లో లేటెస్ట్ ఎపిసోడ్‌కు పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్, యాక్షన్ కింగ్ గోపీచంద్ కలిసి రావటం ఆకట్టుకుంది.. వీరిద్దరి ఎపిసోడ్ డిసెంబర్ 31న ప్రసారం కానుందనితెలిసింది. తాజా సమాచారం ప్రకారం డిసెంబర్ 27న పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈ షోలో పాల్గొనబోతున్నారని తెలిసింది.. క్రిష్ జాగర్లమూడితో కలిసి పవర్‌స్టార్ రానున్న ఈ ప్రత్యేక ఎపిసోడ్ కోసం ఇప్పటికే 'ఆహా' అన్ని సిద్ధ చేసిందని తెలిసింది.



# గూగుల్.. శోధనలో నెంబర్1 భామ

గూగుల్.. వ్యక్తిగత అంశాలతోపాటు నిరంతరం వార్తల్లో నిలిచే స్టార్లకు ఎల్లప్పుడూ పట్టంకడుతూనే వస్తోంది. 2022లో గూగుల్ శోధనలో టాప్ 10లోని సౌత్ భామల వివరాలు పరిశీలిస్తే.. జాబితా వరుస ఇలా ఉంది.. కాజల్ అగర్వాల్. సమంత, రష్మిక, తమననఆన, నయనతార, అనుష్క, పూజాహెగ్డే, కీర్తిసురేష్, సాయి పల్లవి , రకుల్‌ప్రీత్‌సింగ్.. తొలి 10స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది గూగుల్ లో అత్యధికంగా సెర్చ్‌చేసిన సౌత్ భామల్లో నంబర్ వన్ స్థానంలో 'చందమామ' కాజల్ అగర్వాల్ నిలిచింది. దీనికి చాలా కారణాలున్నాయని తెలుస్తోంది.. ఈ ఏడాది ఆచార్య సినిమాలో హాట్ టాపిక్‌గా మారింది.. కాజల్ ఈ మూవీ నుంచి వైదొలగటంపై మెగా అభిమానుల్లో ఎక్కువ చర్చకు దారితీసింది కూడ.. తర్వాత ఇదే ఏడాది ఆమె ప్రేమించిన బిజినెస్ మేన్ గౌతమ్ కిచ్లూని పెళ్లాడి పండండి బిడ్డకు జన్మనిచ్చింఇంది.. కెరీర్ కంటే ఇలాంటి వ్యక్తిగత విషయాలతో గూగుల్ లో ట్రెండ్ అయ్యింది. తర్వాత సమంత గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్‌చేశారు.




# టిటిడి బోర్డు సభ్యుడిగా నిర్మాత దాసరి కిరణ్‌కుమార్

ప్రతిష్టాత్మక తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుకు నూతన సభ్యుడిని నియమిస్తూ ఎపి ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీచేసింది. ఎపి ప్రభుత్వం అన్ని విభాగాలు, మరియు రాష్ట్రాలకు ప్రాధాన్యత నిస్తూ బోర్డును జాగ్రత్తగా ఏర్పాటుచేసింది. టిటిడి బోర్డుకు ఇపుడు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి కూడ ప్రాతినిధ్యం ఉంది. 24 మంది సభ్యుల బోర్డు సభ్యుల్లో నిర్మాత దాసరి కిరణ్‌ఉమార్ నియమితులయ్యారు మచిలీ పట్నం ఎంపి వల్లభనేని బాలశౌరికి దాసరి కిరణ్ అత్యంత సన్నిహితులు.. ఈ అవ కాశం కల్పించిన ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపి బాలశౌరికి, ఎంపి వైవి సుబ్బారెడ్డి తదితరులుకు దాసరి కిరణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాసరి కిరణ్‌మాట్లాడారు.. 'నేను జగన్ గారికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమానిని,, ఈ నియామకంతో విధేయుడికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపించుకున్నారు.. అంటూ దాసరి కిరణ్‌కుమార్ తన ఆనందం వ్యక్తం చేశారు.



# వెండి'తెర'పై ప్రకంపనలు



జేమ్స్ కామెరూన్ 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' శుక్రవారం ప్రపంచవ్యాప్తగా విడుదలైంది.. ఇండియా లో అత్యధికంగా ఓపెనింగ్స్ సాధించిన హాలీవుడ్ చిత్రంగా అవతరించింది.. ఇప్పటిదాకా దేశంలో రిలీజైన అన్ని హాలివుడ్ చిత్రాల రికార్డులను అవతార్2 బద్దలు కొట్టి, కొత్త రికార్డులను రాసింది.. బిగ్ స్క్రీన్‌పై మహదాద్భుత దృశ్యాలతో సంభ్రమాశ్చర్యాలకు గురించేసింది. ఈచిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నమోదైన సంగతి విదితమే.. అవతార్2 ఇపుడు అంచ నాలను తగ్గకుండా రికార్డులను తిరగరాస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టికెట్ విండోస్ కిటకిటలాడుతున్నాయని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి..

# గాడ్ ఆఫ్ మాసెస్ ..యాక్షన్ ప్యాక్డ్ స్టిల్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ చూడని మాస్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న క్రేజీ ప్రాజెక్టు వీరసింహారెడ్డి.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీ మేకర్స్, ఈ గ్రాండ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను భారీ కాన్వాన్స్‌మెంట్ చేస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. టాప్ పామ్‌లో ఉన్న ఎస్ .థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన జైబాలయ్య , సుగుణ సుందరి అనే రెండు



సింగిల్స్ స్మాసింగ్ హిట్‌గా నిలిచి ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.. ఈ క్రమంలో యూనిట్ అవుడ్‌డోర్ ప్రమోషన్స్‌ను ప్రారంభించింది.. థియేటర్ స్టాండీలు సిద్ధ చేసి ఎపి, తెలంగాణ లోని అన్ని థియేటర్లకు పంపుతున్నారు.. బ్లాక్ షర్ట్ , లేత గోధుమ రంగు లుంగీతో గంభీరంగా కారు పక్కన నడుస్తున్న బాలకృష్ణ స్టిల్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ఐకానిక్ స్టిల్ ఇప్పటికే మాస్‌లో బాగా ప్రాచుర్యం పొందింది.. థియేటర్ స్టాండీలపై ఇంకా గొప్పగా కన్పిస్తోంది.. వీరసింహారెడ్డి చిత్రం చివరిపాట మినహా చిత్రీకరణ పూర్తయింది. సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. భారీ అంచనాలున్న ఈచిత్రం జనవరి 12న 2023న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# ఎన్టీఆర్ 30..కి జాన్వీ ఫిక్స్!

అందాల తార జాన్వీకపూర్.. ఆమె అనుకున్నట్టుగానే టాలీవుడ్‌లోకి ఒక క్రేజీప్రాజెక్టుతో ఎంట్రీ ఇవ్వటానికి రెడీ అవుతోందని తెలుస్తోంది..ప్రముఖ దర్శకుడు కొరటాల శివ, ఎన్టీఆర్‌కాంబోలో రాబోతున్న చిత్రంలో హీరోయిన్‌గా ఎవరిని తీసుకోవాలి అని కొన్ని నెలలుగా హాట్ టాపిక్ నడుస్తున్న సంగతి తెలిసిందే.. తనకు ఈ ఆఫర్ రాక ముందే మిలి సినిమా ప్రమోషన్స్‌కు గానూ హైదరాబాద్‌కు వచ్చిన జాన్వీ తనమనసులోని మాట చెప్పింది.. ఎన్టీఆర్‌తో నటించే ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పిన సంగతి తెలిసిందే.. ఎలాగూ ఆమె ఆసక్తి చూపుతోంది అంటూ మేకర్స్ కూడ జాన్వీనే ఎన్టీఆర్ మూవీకి హీరోయిన్‌గా ఫైనల్ చేశారని తెలుస్తోంది. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. తారక్‌తో తెలుగులో ఎంట్రీ ఇస్తున్న జాన్వీ కచ్చితంగా ఇక్కడి ప్రేక్షకులను అదరగొడుతుందని అంటున్నారు. యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మి స్తున్న యంగ్ టైగర్‌ఎన్టీఆర్ 30వ చిత్రం ఫిబ్రవరి నుంచి రెగ్యులర్‌షూటింగ్ స్టార్ట్ కాబోతోంది.. ఈసినిమాను పాన్ ఇండియాస్థాయిలో మేకర్స్ నిర్మించనున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న చిత్రం ఇదే కావటంతో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.



# 'ధమాకా'.డబుల్ ఇంపాక్ట్

మాస్ మహారాజా రవితేజ, ఔట్‌అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో స్పెషలిస్టు అయని త్రినాధరావు నక్కిన సమర్పణలో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం 'ధమాకా'.డబుల్ ఇంపాక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని అందించటానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారు. అత్యున్నత ప్రమాణాలు, భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించటంలో పేరుపొందిన టివి విశ్వప్రసాద్ ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను



నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో సినిమాలోని యాక్షన్ యాంగిల్ ఎక్కువగా చూపించారు. రవితేజ ద్విపాత్రాభినయం చేస్తూ డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు.. స్వామి( రవితేజ) నిరుద్యోగి. స్లమ్‌లో నివసించే స్వామికి నెలకు కనీసం ఒక ఉద్యోగం సంపాదించటం చాలా కష్టంతో కూడుకున్న పని. మరోవైపు ఆనంద్ చక్రవర్తి (మరోరవితేజ) ఒక మల్టీ మిలియనీర్. అతను ఒక నెలలో1000 మందికి ఉపాధిని ఇవ్వగలడు.. మరోవైపు పావని (శ్రీలీల), వారిద్దరితో ప్రేమలో ఉంటుంది. స్వామి, ఆనంద్‌లు దారులువేరు.. కానీ విధి వారిని ఒక కామన్ శత్రువుతో పోరాడటానికి ఒకచోట చేరుస్తుంది.. భీమ్ సిసిరీలియో సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే ఆడియోకు మంచి స్పందన వచ్చింది..ఫీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ఈచిత్రాన్నిన నిర్మించాయి.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రసన్నకుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది.

# ఐక్యరాజ్య సమితి మెచ్చిన మహిళలు

స్పందించే హృదయం.. మార్పు తేవాలన్న బలమైన కోరిక.. ఇవే వీళ్ల ఆయుధాలు! ఆ స్ఫూర్తినే తోటి మహిళల్లో నింపుతూ మార్పునకు కారణమయ్యారు. ఒకరు అమ్మాయిల సంరక్షణకు ప్రాధాన్యమిస్తే..ఇంకొకరు ఈ ప్రకృతిలో పక్షులకీ జీవించే హక్కుందని పోరాడారు. ఆలోచన మొదలైంది. ఒక్కరితోనే.. కానీ అది ఎన్నో జీవితాల్లో వెలుగులకు కారణమైంది! అందుకే ఇద్దరూ ఐక్యరాజ్యసమితి చేత శభాష్ అనిపించుకోగలిగారు. ఎల్సామేరీ, డాక్టర్ పూర్ణిమల స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం.



## పక్షుల కోసం.. పదివేల సైన్యం..

అసోంలో అంతరిస్తున్న హర్గిలా జాతి పక్షుల్ని రక్షిస్తూనే.. వేల మంది మహిళలకు ఉపాధినీ కల్పిస్తున్నారు డాక్టర్ పూర్ణిమా దేవి బర్మన్. చిన్నప్పుడు పూర్ణిమను వాళ్లమ్మా నాన్న అసోంలో బ్రహ్మపుత్ర నదీతీరం 'గోన్'లో ఉంచారు. ఇంటికి, తోబుట్టువులకు దూరంగా ఉంటూ బాధ పడుతోన్న తన మనసు మళ్లించడానికి నానమ్మ పొలాలకు తీసుకెళ్లేది. రకరకాల పక్షుల కథలు చెప్పేది. వాటిపై పాటలూ కట్టేది. తననూ పాడమని ప్రోత్సహించేది. అలా పూర్ణిమకి పక్షులపై ప్రేమ ఏర్పడింది. అదే జీవావరణ శాస్త్రం వైపు నడిపించింది. జీవ శాస్త్రంలో మాస్టర్స్ చేసి, పిహెచ్‌డిలో చేరారీమె. ఓసారి ఓ వ్యక్తి పెద్ద వృక్షాన్ని కొట్టేయడం.. దానిమీది కొంగగూడు జారి అందులోని పిల్లలు చనిపోవడం చూశారు. ఆ సంఘటన ఆమెను ఎంతగానో కదిలించింది. ఆ పక్షులు అంతరించిపోతున్నాయని తెలిసి వాటి సంరక్షణకు కంకణం కట్టుకున్నారు. పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వీటిపై అవగాహన కలిగించేవారు. స్థానిక మహిళల్ని పోగుచేసి.. 2015లో 'హర్గిలా ఆర్మీ'ని ప్రారంభించారు. కేవలం సేవ అంటే ఎంత మంది కలుస్తారు. అందుకే వీళ్లతో పక్షుల ఆకారపు మోటిఫ్‌లున్న వస్త్రాలను చేయించి, అమ్మేది. అలా వాళ్లకు ఉపాధీ కల్పించింది. వందమందితో మొదలైన ఆ ఆర్మీలో ఇప్పుడు పదివేల మంది మహిళలు ఉన్నారు. గూళ్ల ఏర్పాటు, రక్షణ, గాయపడిన పక్షులకు పునరావాసంతో పాటు గుడ్లు పెట్టే సమయంలో సీమంతం లాంటివీ చేస్తుంటారు. ఈ జాతి మన సంప్రదాయం ఒటూ పాటలు, నాటకాల ద్వారా ప్రజల్లో అవగాహన తెచ్చారు. వీటి ఆకారంలో ఉన్న బొమ్మలను టోపీలుగా ధరించి కార్యక్రమాలు నిర్వహిస్తుంటరారు. ఏటా అక్టోబరు 7న 'హర్గిలా డే'ను నిర్వహిస్తున్నారు. పూర్ణిమ అవిఫానా రిసెర్చ్ అండ్ కన్జర్వేషన్ డివిజన్‌లో సీనియర్ ప్రాజెక్టు మేనేజర్. బయాలజిస్టుగా పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు పూర్తి చేశారు. విమెన్ ఇన్ నేచర్ నెట్‌వర్క్ ఇండియాకి డైరెక్టర్ కూడా. తనను ఎన్నో అవార్డులూ వరించాయి. 'వరల్డ్ ఫిమేల్ రేజంర్' అవార్డును ఇటీవల దక్కించుకున్నారు పూర్ణిమ. కేంద్రప్రభుత్వం నుంచి నారీశక్తి, లండన్‌లో 'వైటీ అవార్డు'.. ఇలా బోలెడు. వివిధ దేశాల్లో పర్యటించి, అంతరిస్తున్న పక్షి జాతులపై ప్రసంఆలిచ్చారు. త సేవలకు గుర్తుగా ఐక్యరాజ్యసమితి తాజాగా 'ఛాంపియన్స్ ఆఫ్ ద ఎర్త్' పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ రంగంలో ఇదే అత్యున్నత గౌరవం.

## లైంగిక వేధింపులపై పోరాటం

'ఎల్సా మేరీ లాంటి వాళ్లను చూసినప్పుడు గర్వంగా ఉంటుంది'.. ఈ మాటలు అన్నది ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్! అంతలా ఆమె చేసిందేంటి?

ఎల్సామేరీ డిసిల్వాకి ఎయిర్‌లైన్స్‌లో 20 ఏళ్ల ఉద్యోగానుభవం ఉంది. నెట్‌వర్క్ ప్లానింగ్‌లో వైస్‌ప్రెసిడెంట్‌గా చేశారు. 2012 ఢిల్లీ అత్యాచార ఘటన ఆవిడని కలచి వేసింది. ఆ తర్వాతా ఇలాంటి వార్తలే! వీటికి పరిష్కారం కనుక్కోవాలని ఉద్యోగానికి రాజీనామా చేసి 'రెడ్ డాట్ ఫౌండేషన్' ప్రారంభించారు. ఈవిడది ముంబయి. మురికివాడల మొదలు పాఠశాలలు, కళాశాలలు.. కార్పొరేట్ కార్యాలయాల దాకా అన్నింట్లో లైంగిక వేధింపులు, వాటిని ఎదుర్కోవడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అసలు అవి ఎదురవ్వకుండా చేయడమెలా? ఈ ఆలోచనకు ప్రతి రూపంగా సేఫ్‌సిటీ అనే ఆన్‌లైన్ వేదికను రూపొందించారు. దీనిలో ఎవరైనా తమ అనుభవాలను పేరు చెప్పకుండానే ప్రదేశంతో సహా పంచుకోవచ్చు. 'పిన్నింగ్ ఆ క్రీప్'గా చెప్పే దీనిలో ఆ స్థలానికి సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువుంటే అది రెడ్‌మార్క్‌లో కనిపిస్తుంది. దీంతో అటుగా వెళ్లే వాళ్లు జాగ్రత్త పడొచ్చు. తప్పించుకొని తిరగడం వల్ల సమస్య తీరదని అఇడకీ తెలుసు. తనకందిన డేటాతో పోలీసులను కలిసి ప్రమాదకర ప్రదేశాల్లో పెట్రోలింగ్, సిసిటివి కెమెరాల ఏర్పాటు, కానిస్టేబుల్‌ను ఉంచేలా చూడటం లాంటివి చేసేది. తర్వాత పోలీసులే ఆమెతో కలిసి పనిచేయడం ప్రారంభించారు. మలేసియా, అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, నైజీరియా, కామెరూన్, నేపాల్‌లలో ప్రభుత్వాలు, ఎన్‌జిఓలకు యాప్‌రూపకల్పన, లైంగిక వేధింపుల సమస్యల పరిష్కారంలో



సాయం చేస్తున్నారు. యూఎస్, యుకె సహా మరెన్నో దేశాల్లో సేఫ్‌సిటీ ఆండ్రాయిడ్, ఐఓఎస్‌ను ఉపయోగిస్తున్న వారెందరో, హిందీ సహా అనేక భాషల్లో ఈ సేవలు అందుతున్నాయి.

**అంతర్జాతీయ పురస్కారాలూ..** తన సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలూ దక్కాయి. హిలరీ క్లింటన్‌తో కలిసి గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు నీతి ఆయోగ్‌తో పాటు ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్‌ల నుంచీ అవార్డులు అందుకున్నారు. వరల్డ్ జస్టిస్ ఛాలెంజ్-22 నుంచి 'ఈక్వల్ రైట్స్ అండ్ నాన్ డిస్క్రిమినేషన్' అవార్డ్, భారత ప్రభుత్వం నుంచి స్త్రీ శక్తి, ఐక్యరాజ్యసమితి నుంచి ట్రస్ట్ లా ఇంపాక్ట్ సహా మరెన్నో అవార్డులు వరించాయి! ఫౌండేషన్ ఖర్చంతా ఆవిడదే! పురస్కారాలతో వచ్చిన మొత్తాన్నీ దీనికే వినియోగిస్తారాఇడ. ఇప్పుడు టాటా ట్రస్ట్ సహా మరెన్నో సంస్థలు విరాళాలిస్తున్నాయి. 'ప్రపంచ యువతను ఒకతాటి మీదకి తెచ్చి, లింగ ఆధారిత వివక్ష, వేధింపులకు వ్యతిరేకంగా గళం విప్పేలా చేస్తోన్న ఆమె సేవలు అభినందనీయం. ఇలాంటి వారిని చూసినప్పుడే భవిష్యత్‌పై సానుకూల అభిప్రాయం కలుగుతుంటుంద'ని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఓ సదస్సులో ఆమెను ప్రశంసించారు. ❑



# 2 వ పాశురం

## తిరుప్పావై



**వైయత్తు వాళ్వీర్ కాళీ!**
**నాముమ్ నమ్ పావైక్కు**
**శెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్**
**పైయత్తుయిన్టపరమనడిపాడి,**
**నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి**
**మైయెయిట్టెళుతోమ్ మలరిట్టు నాముడియోమ్**
**శెయ్యాదన శయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్టోదోమ్,**
**ఐయముమ్ పిచ్చైయు మాన్దనైయుమ్ కైకాట్టి,**
**ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో రెమ్బావామ్.**

**భావం:** ఈ లోకములో ఆనందం అనుభవింపదలచిన గోపికలారా! ఈ వ్రతమునకు చేయవలసిన కార్యక్రమములను వివరంగా వినండి. పాలసముద్రంలో నిదురించుచున్న పరాత్పరుని పాదముల గురించి మెల్లగా పాడుదాం. తెల్లవారుఝాముననే స్నానము చేసి, కన్నులను కాటుకతో అలంకరించక పూలను తలలో ముడవక, ఇతరులకు, బాధలు కలిగించు మాటలు అనక జ్ఞానులు తృప్తి పొందు వరకు భిక్షను ఇచ్చి, జీవించు విధానమును అలవాటు చేసుకొందము. ఇదంతా విని మీరు ఆనందించాలని నా కోరిక అని గోపిక ఇతర గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** మంచి చెడుల విషయం తెలుసుకొనే జ్ఞానం. ❑

# ఉన్ని దుస్తులు.. ఇలా శుభ్రం !

శీతాకాలం.. చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో స్వెట్టర్లు, శాలువాలు వాడక తప్పదు. ఈ క్రమంలో ఉన్ని దుస్తులు ఉపయోగించేటప్పుడు వాటికి ఏమాత్రం మరకలైనా లేదా మాసినట్లు కనిపించినా వెంటనే వాటిని ఉతికేస్తూ ఉంటారు. అయితే వాటిని అన్ని దుస్తులతో కలిపి కాకుండా విడిగా శుభ్రపరచాల్సి ఉంటుంది. అలాగే ఉతికే విధానం కూడా వేరుగా ఉంటుంది.

**ఎండలో వేయాలి...** మిగిలిన దుస్తులతో పోలిస్తే.. ఉన్ని దుస్తులను తరచూ శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదు. కానీ ఎక్కు రోజులు వాడకుండా ఉంచడం వల్ల వాటి నంఉచి అదో రకమైన వాసన వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఉన్ని దుస్తులను భద్రపరిచే ముందే ఉతుకుతాం కాబట్టి. వాటిని ఒకసారి ఎండలో వేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల వాటి నుంచి వచ్చే వాసన పోతుంది. అలాగే వాటిలో ఏమైనా క్రిములు చేరితే అవి కూడ ఆనశించే అవకాశం ఉంటుంది.



**విడిగా ఉతకాలి..** ఉన్ని దుస్తులను మిగిలిన వాటితో కలిపి ఉతకడం మంచిది కాదు. ఎందుకంటే అవి ముడుచుకుపోయే అవకాశం ఉంటండది. అందుకే వాటిని విడిగా శుభ్రం చేయాలి. దీనికోసం ఉన్ని దుస్తులను చన్నీళ్లలో పూర్తిగా మునిగేలా ఉంచాలి. కొంతమంది బాగా శుభ్రపడతాయనే ఉద్దేశంతో ఉన్ని దుస్తులను గంటల తరబడి డిటర్జెంట్ పౌడర్‌లో నానెడుతూ ఉంటారు. కానీ ఇలా చేయడం వలలున్ని త్వరగా పాడైపోతుంది. డిటర్జెంట్ పౌడర్ కలపని నీటిలో మాత్రమే వాటిని కొద్దిసేపు నాననివ్వాలి.

**ఎక్కువ రుద్దుకూడదు..** ఉన్ని దుస్తులపూ ఏవైనా మరకలు ఉన్నట్లైతే కొంతమంది వాటిని బాగా రుద్దేస్తూ ఉంటారు. దీనివల్ల మరక పోవడం సంగతి పక్కన పెడితే దుస్తులు పాడైపోతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ఉన్ని దుస్తులు పూర్తిగా నానిన తర్వాత ఉప్పు, డిష్‌వాష్ లిక్విడ్, వెనిగర్.. మొదలైనవి ఉపయోగించి రుద్దితే సరిపోతుంది. ఇలా రుద్దిన తర్వాత ఒకసారి నీటిలో ముచి తీస్తే సరి.

**ఆ డిటర్జెంట్ వద్దు..** చాలామంది సాధారణ వస్త్రాలను ఉతకడానికి ఉపయోగించే డిటర్జెంట్‌నే ఉన్ని దుస్తులను ఉతకడానికి కూడా ఉపయోగిస్తారు. కానీ వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన ఉత్పత్తులు మార్కెట్లో లభ్యమవుతాయి. అవి ఉపయోగిస్తే.. ఉన్ని నాణ్యత తగ్గకుండా ఉంటుంది. ఒకవేళ అవి అందుబాటులో లేనట్లయితే బేబీ షాంపూని సైతం ఉపయోగించవచ్చు. చల్లటి నీటిలో బేబీ షాంపూ కలిపి వాటితో ఉన్ని దుస్తులు ఉతికితే అవి శుభ్రపడడంతోపాటు.. వాటి నాణ్యత కూడా దెబ్బతినకుండా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటప్పుడు దాని స్టవు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑



# నోరూరించే.. ఫౌంటెయిన్

పానీపూరి అంటే ప్రాణం పెట్టేవాళ్లు చాలామందే ఉంటారు. మీరూ కూడా ఆ కోవకే చెందుతారా? అయితే మీరీ గోల్‌గప్పే ఫౌంటెయిన్ లేదా పానీపూరీ ఫౌంటెయిన్ గురించి తెలుసుకోవాల్సిందే. సాధారణంగా.. పూరీలు పట్టుకుని నిల్చుంటే అందులో పానీ వేయడం ఒక ప్రహసనం. అంత కష్టపడక్కర్లేకుండా పానీ దొరికే సౌలభ్యం ఉంటే ఈ మధ్య వేడుకల్లో పానీపూరీ ఫౌంటెయిన్లను ఏర్పాటు చేస్తున్నారు. కష్టపడి పానీని నింపాల్సిన లేకుండా పానీ దొరకడంతో.. ఐ లవ్ పానీపూరీ ఫౌంటెయిన్ అంటూ మురిసిపోతూన్నరు గోల్‌గప్పా అభిమానులు. ❑





# ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

## సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్

సముద్రం భూమి పీడన వ్యత్యాసం వల్ల మన దేశంలో 6 ఋతువులు ఏర్పడతాయి. ప్రతి ఋతువు 2 నెలల కాలవ్యవధి కల్గి ఉంటుంది, ఋతువుల్నే సీజన్స్ అని అంటారు.

**వసంత ఋతువు:** చెట్లు చిగురించి పూలు పూస్తాయి. ఇది మార్చి 20 నుండి మే 20 వరకు ఉంటుంది. వాతావరణ ఉష్ణోగ్రత 20 డిగ్రీ నుండి 30 డిగ్రీ.సె ఉంటుంది.

**గ్రీష్మ ఋతువు :** అధిక వేడి 40-45 డిగ్రీ.సె. ఉంటుంది. ఇది మే 20 నుండి జూలై 20 వరకు ఉంటుంది.

**వర్ష ఋతువు :** ఇది జూలై 20 నుండి సెప్టెంబరు 20 వరకు ఉంటుంది. చాలా వేడి, తేమ కల్గి అధిక వర్షాలు పడతాయి. ఉష్ణోగ్రత 20-35 డి.సె. ఉంటుంది.

**శరదృతువు :** ఇది సెప్టెంబరు 20 నుండి నవంబర్ 20 వరకు ఉంటుంది. తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది.

**హేమంత ఋతువు :** ఇది నవంబరు 20 నుండి జనవరి 20 వరకు ఉంటుంది. ఉష్ణోగ్రత 20-25 సె.ఉంటుంది.

**శిశిర ఋతువు:** ఇది ఆకురాలే కాలం. ఇలా ప్రతి ఋతువులో కలిగే వాతావరణంలోని మార్పుల కనుగుణంగా అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. వీటినే సీజనల్ డిసీజెస్ అని అంటారు. ఇవి చిన్న జలుబు-దగ్గు నుండి ప్రాణాంతకరమైన వ్యాధులు స్ట్రోక్ వయోకార్డియల్ ఇన్ఫెక్షన్, బ్రెయిన్ ఫీవర్ వరకుంటాయి. ఇది సీజనాలిటీ మీద ఆధారపడి ఉంటుంది. దీన్ని బట్టి ఋతు వుల్ని ఒక కాలంగా పరిగణించడమైనది. ఇది 100 నుండి 120 రోజులుంటుంది. ఇవి అరబిక్ పదం ఆనసూన్ నుండి వచ్చింది దీని అర్థం సీజన్. ఒక కాలం - 2 ఋతువులు అవి. 1. వేసవి కాలం : మార్చి నుండి జూన్ వరకు 25- నుండి 40 డిగ్రీ.సె ఉష్ణోగ్ర ఉంటుంది. దీన్నే ప్రీమాన్‌సూన్ అంటారు. వేసవిలో వచ్చే వ్యాధుల్ని ప్రీ మాన్ సూన్ డిసీజెస్ అని అంటారు.

**వర్షాకాలం :** జూన్ నుండి అక్టోబర్ వరకు 15-35 డిగ్రీ.సె ఉష్ణోగ్రత ఉంటుంది. దీన్నే మాన్‌సైన్ అం టారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్ని మాన్‌సూన్ డిసీజెన్ అని అంటారు.

**చలికాలం :** నవంబరు నుండి మార్చి వరకుండి 5-25 డిగ్రీ.సె. ఉష్ణోగ్రత ఉంటుంది. దీన్నే పోస్ట్ మాన్‌సూన్ అంటారు. చలి కాలంలో వచ్చే వ్యాధుల్ని పోస్ట్ మాన్‌సూన్ డిసీజెస్ అంటారు.

**వేసవికాలం :** ఇది ఇంగ్లీష్ పదం ఎస్‌యుఎంఆర్, ప్రోటో జెర్మనిక్ పదం ఎస్‌యుఎం యుఆర్, ఇండోయురోపియన్ ఎస్‌యుఎంఎంఇఆర్ నుండి వచ్చింది. దీన్నే సుమ్మి, సమ్, సమ్‌సమ్, సన్‌షైన్ అని అంటారు. దీని అర్థం వేడి అని ఇది వసంత ఋతువు ఆకురాలేకాలం మధ్య వస్తుంది. వేసవిలో పగలు ఎక్కువగా



ఉండి రాత్రి తక్కువగా ఉంటుంది. వేడిగాలలు, వేసవి తాపం ఎక్కువగా ఉంటుంది. అధిక చెమటబండి అని ఆవిరి అయ్యే ప్రక్రియలో భాగంగా శరీరాన్ని చల్లపరుస్తుంది. చెమట రూపం నీరు, లవణాలు పోవడం వల్ల ఎనర్జీ తగ్గి డీహై డ్రోషన్, వడదెబ్బ వస్తుంది. ❑

# చలిలో చర్మానికి చిలగడదుంప

చలికాలం వచ్చిందంటే చిలగడదుంపలు ఎంచక్కా పలకరిస్తాయి. ఇవి బీట్‌రూట్, బంగాళాదుంపల్లా ఏడాది పొడుగునా కనిపించవు కనుక దొరికినప్పుడే తరచుగా తినడం అలవాటు చేసుకోవాలి. వీటిని యథాతథంగానైనా, ఉడకబెట్టి తిన్నా బావుంటాయి. అందుకే చిలగడదుంపల్ని ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు. ఇవి రుచికే కాదండోయ్ ఆరోగ్యానికి మంచివే. వీటిల్లో ఎన్ని పోషకాలున్నాయో, ఎంత ప్రయోజకరమో తెలుసుకుందాం.

- ప్రొటీన్లు, పీచు, ఖనిజాలు, విటమిన్లు, మాంగనీస్, కాపర్, పొటాషియం తదితరాలుడటం వల్ల ఇవి మంచి పోషకాహారం, రోనిరోధకశక్తి బ్రహ్మాండంగా పెరుగుతుంది.



- వీటిల్లోని యాంటీఆక్సిడెంట్లు సూక్ష్మ క్రిములను హరింపచేసి పేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియ సుజావుగా ఉంటుంది. ఎ-విటమిన్ చూపును మెరుగుపరిస్తే, యాంటీ ఇన్‌ఫ్లమేషన్ గుణాలు మెదడుకు మేలు చేస్తాయి.
- చిలగడదుంపల్లో యాంథోసియానిన్స్ ఉన్నందున కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తాయని ఎలుకల మీద జరిపిన ప్రయోగాలు నిరూపించాయి.
- ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిని సమతులం చేస్తాయి. గుండెజబ్బులకు దూరంగా ఉండొచ్చు.
- అన్నిటి కంటే ముఖ్యంగా యాంటీ ఏజెనింగ్ క్రీములు వాడనవసరం లేకుండా ఈ సీజన్‌లో వీటిని తింటే సరిపోతుంది. చర్మం ముడతలు పడటాన్ని తగ్గిస్తుంది.
- వీటితో కూర, వేపుడు, పచ్చడి చేసుకోవచ్చు.. సాంబార్‌లో వేయొచ్చు.. ఇవి చాలా మందికి తెలిసినవే. అయితే వీటితో బంగాళా దుంపలకు మల్లే చిప్స్, ఫ్రైస్, టోస్ట్ తదితర చిరుతిళ్లు కూడా చేసుకోవచ్చు. ❑

# మధురమైన గుల్‌గులేలు



కావాల్సినవి : గోధుమపిండి- ఒకటిన్నర కప్పు, బెల్లం-అర కప్పు, యాలకుల పొడి-చిటికెడు, వంటసోడా చెంచా, నూనె-వేయించడానికి సరిపడా.

తయారీ : బెల్లాన్ని తురిమి పావు కప్పు నీళ్లు పోసి పాకం పట్టాలి. లేత పాకం పడితే సరిపోతుంది. మరీ గట్టిపడాల్సిన పనిలేదు. ఆ తర్వాత పాకాన్ని చల్లారనివ్వాలి. దీంట్లో గోధుమ పిండి, వంటసోడా, యాలకుల పొడి వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమ మరీ గట్టిగానే మరీ లుచగానూ ఉండకూడదు. చేతులకు నూనెరాసుకుని కాస్త పిండిని తీసుకుని ఉండల్లా చేసుకుని నూనెలో వేసుకోవాలి. మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగులోకి వచ్చేంత వరకు వేయించాలి. వీటి తయారీ మన పాకం ఉండల మాదిగానే ఉంటుంది. గానీ గోధుమ పిండతో చేస్తారు. బెంగాలీలు ఎంతో ఇష్టంగా తినే ఈ గుల్‌గులేలు పది రోజులు నిల్వ ఉంటాయి. ❑

15 చుక్కలు
8 వచ్చే వరకు
మధ్య చుక్క






కాసర సింధూ
జంగారెడ్డి గూడెం

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.



- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.గ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.

మెయిల్: cheli@vaartha.com

# మొరాకోను ఓడించి ఫైనల్స్‌కు చేరిన ఫ్రాన్స్



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్‌టోర్నీలో అంచనాలను తల్లకిందులుచేస్తూ మొరాకోను ఓడించిన ఫ్రాన్స్ ఫైనల్స్‌కు చేరింది. ప్రపంచకప్‌లో తొలిసారి సెమీస్‌చేరిన మొరాకో కీలకపోరులో ఫ్రాన్స్‌ముందు చేతులెత్తేసింది. సెమీస్‌లోఫ్రాన్స్ 2:0తేడాతోగెలిచి నాలుగోసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఎంబాపే, గిరూడ్‌లు గోల్‌కొట్టకుండా ప్రత్యర్థి అడ్డుకున్నా, హెర్నాండెజ్ ఐదోనిమిషంలో, రాండాల్‌కోలో 790వ నిమిషంలో మొరాకోకు షాక్ ఇచ్చారు. గాయంతో ఇబ్బందిపడుతున్న మొరాకో కెప్టెన్ రొమయిన్ సైస్ 21వ నిమిషంలోనే బయటకు వెళ్లిపోవడం మరో డిఫెండర్ నాయెఫ్ ఆడకపోవడం జట్టుపై ప్రభావంచూపించింది గోల్స్ చేయకున్నా ఎంబాపే, గ్రీజ్‌మెన్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ అధిపత్యంలో ఉండటంతో కీలకపాత్రపోషించారు. ముఖ్యంగా గ్రీజ్‌మన్ బంతిపై నియంత్రణ కొనసాగించి ప్రత్యర్థికి చాన్స్ ఇవ్వకుండాచూసాడు. బంతిని పాస్‌చేస్తూ ప్రత్యర్థి ఆటగాళ్లను అడ్డుకుంటూ డ్రిబ్లింగ్‌చేస్తూ మైదానంలో ఎక్కడచూసినా మిడ్‌ఫీల్డర్‌గా ఇతడే కనిపించాడు. బంతిని ఆరంభంలోనే పాస్‌చేస్తూప్రత్యర్థి పెనాల్టీప్రదేశంలోకి ప్రవేశించిన ఆతడు జట్టు తొలిగోల్‌లో కీలకంగా నిలిచాడు. అందుకే ఆతనికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ దిక్కింది. జట్టుచేసిన రెండు గోల్స్‌లోనూ ఎంబాపే ప్రమేయం ఉంది.

ఫ్రాన్స్ అద్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ మ్యాచ్ వీక్షించేందుకు హాజరయ్యారు. మ్యాచ్‌లో బంతి నియంత్రణలో మొరాకోదే ఆధిపత్యం. కీలక ఆటగాళ్లు లేకపోవడంతో బలహీనం అయింది. మొరాకో డిఫెన్స్‌ను ఫ్రాన్స్ దాటేసింది. తొలిగోల్ డిఫెండర్ హెర్నాండెజ్ ఖాతాలోపడింది. గ్రీజ్‌మెన్ పెనాల్టీ ప్రదేశంలో బంతిని ఎంబాపెకు పాస్ చేసాడు. గోల్‌పోస్టుముందే ఉన్న ఆతడిని ప్రత్యర్థి ఆటగాళ్లు అడ్డుకున్నారు. దీనితో ఆతని కిక్ డిఫెండర్‌కు తగిలి పక్కకు బౌన్స్ అయింది. అక్కడే హెర్నాండెజ్ ఎడమకాలిని గాల్లోకి లేపి గోల్‌కీపర్‌కు చిక్కకుండా బంతిని లోపలికి తన్నాడు. ఈ టోర్నీలో మొరాకోపై ప్రత్యర్థి ఆటగాడు చేసిన తొలిగోల్ ఇదే. ఆ తర్వాత స్కోరు సమంచేసేందుకు మొరాకో తీవ్రంగాప్రయత్నించింది. పదోనిమిషంలో అజెడిన్‌కిక్‌ను ఫ్రాన్స్ గోల్‌కీపర్ లోరిస్ సమర్థంగా అడ్డుకున్నాడు.

17వ నిమిషంలో గిరూడ్ మంచి ఛాన్స్ సాధించినా గోల్‌చేయలేదు. ఆతడు తన్నిన బంతి గోల్‌పోస్ట్ పక్క బార్‌కు తగిలి వెళ్లింది. ఆ తర్వాత మరోసారి కూడా బంతిని గోల్‌పోస్టు పక్కకే తన్నాడు. 44వ నిమిషంలో ఆల్‌యామిక్ ఫ్రాన్స్‌కు షాక్‌ఇచ్చాడు. గిరూడ్ తలకు కార్నర్‌కిక్ తగలడంతో పైకిలేచిన బంతిని నెట్‌ముందు బైస్కిల్ కిక్‌తో లోపలికి పంపేందుకు యత్నించాడు. కానీ లోరిస్‌డైవ్‌చేసి గొప్పగా బంతిని ఆపేసాడు. వెనక్కివచ్చిన బంతిని మళ్లీ నెట్‌లోకి పంపించేందుకు మొరాకో ఆటగాళ్లు వేగంగా స్పందించి ఉంటే స్కోరు సమం అయ్యేది ఫస్టాఫ్‌లో ఎంబాపేను లక్ష్యంచేసిన మొరాకో ఆడినిఅడ్డుకునేందుకు ఫోకస్‌పెట్టింది. సెకండాఫ్‌లో మొరాకోజట్టు అలిసిపోయినట్లు కనిపించడంతో ఎంబాపే దూకుడు పెంచాడు.

బంతిని గోల్‌పోస్టువరకూ తీసుకెళ్లినా మొరాకో ఆటగాళ్లు గోల్‌చేయలేక పోయారు. 78వ నిమిషంలో ప్రత్యామ్నాయంగా వచ్చిన రాండాల్‌తర్వాతి నిమిషంలోనే గోల్‌చేసి జట్టు ఆధిక్యం పెంచాడు. రాండాల్ తనముందుకువచ్చిన బంతిని ఎలాంటి పొరపాటులేకుండా గోల్‌పోస్టులోకి పంపించాడు. దీనితో ముురాకో మరింత డీలాపడింది. ఇంజూరీ సమయంలోగోల్స్‌కోసం ఆజట్టు తీవ్రంగా పోరాడింది.

వరుసదాడులు చేసింది. ప్రత్యర్థిగోల్ పోస్టులోకి చొచ్చుకెళ్లేలా కనిపించింది. గోల్‌పోస్టుముందు ఫ్రాన్స్ ఆటగాడు కౌండేలేకపోతే ఆ జట్టుకు చివరిలో ఒక గోల్ దక్కేది. బలమైన ఫ్రాన్స్ డిఫెన్స్ ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వలేదు. దీనితో కన్నీళ్లతో ప్రపంచకప్‌లో అద్భుత ప్రస్థానాన్ని మొరాకో ముగించింది. జట్టు ఆటగాళ్లను ఫ్రాన్స్ క్రీడాకారులు ఓదార్చి క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారు.






# రాహుల్ ఇన్నింగ్స్ డిక్లేర్!

## 500 పరుగుల ఆధిక్యంలో భారత్

**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తోకొనసాగుతున్న తొలిటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఛతేశ్వర్‌పుజారా సెంచరీతో అలరించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 రన్స్‌తో ఔట్ అయిన పుజారా రెండోఇన్నింగ్స్‌లో సెంచరీతో సత్తాచాటాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్‌తోకలిసి దూకుడుగా ఆడిన పుజారా రెండో వికెట్‌కు 113 పరుగులుజోడించాడు. సెంచరీచేసిన గిల్ ఔట్ అయిన కాసేపటికే పుజారా అర్థసెంచరీ పూర్తిచేసుకున్నాడు. 87 బంతుల్లో అర్థశతకం చేసిన పుజారా ఆ తర్వాత దూకుడుపెంచాడు. భారత్ ఆధిక్యం 500కి చేరువకావడంతో పుజారా సెంచరీచేస్తే ఇన్నింగ్స్ డిక్లేర్‌చేయాలనే ఉద్దేశ్యంతో విరాట్‌కోహ్లీ సింగిల్స్‌కే పరిమితం అయ్యాడు. వీలైనంత వరకూ పుజారాకు స్ట్రైకింగ్ ఇవ్వడానికే కోహ్లీ మొగ్గు చూపించాడు. 61.3వ ఓవర్‌లో తైజుల్ ఇస్లాం బౌలింగ్‌లో బౌండరీబాదిన పుజారా 102 పరుగులు చేసాడు. 130 బంతుల్లోనే సెంచరీ చేసాడు. వెంటనే కెఎల్‌రాహుల్ 258/2వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. తొలి ఇన్నింగ్స్ లీడ్‌కలుపుకుంటే భారత్ 512 పరుగుల ఆధిక్యంలోనిలిచింది. పుజారాకు ఇది అత్యంత వేగంగా అందిన సెంచరీ. సుమారు నాలుగేళ్ల తర్వాత పుజారా సెంచరీ బాదాడు. చివరిసారి 2019 జనవరిలో సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో పుజారా సెంచరీచేసాడు. టెస్టుల్లో నిలకడకు మారుపేరైన పుజారా సెంచరీకోసం 1443రోజులు 52 ఇన్నింగ్స్ వేచి ఉన్నాడు. సెంచరీతో సంబరాలు పుజారాతో పాటు కోహ్లీకూడా చేసుకున్నాడు. పుజారాకు టైట్ హగ్ ఇచ్చిన విరాట్ సహచరుడి శతకాన్ని ఎంజాయ్ చేసాడు. కోహ్లీసైతం వెయ్యిరోజుల విరామం తర్వాత ఈ ఏడాది సెప్టెంబరులో తొలి శతకం బాదినసంగతి తెలిసిందే. స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్‌సైతం ఈ మధ్య సెంచరీల తృష్ణ తీర్చుకున్నారు. తాజాగా పుజారా వారిసరసనచేరాడు. ఇక బంగ్లాతో టెస్ట్‌పరంగాచూస్తే భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 404 పరుగులుచేయగా బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఔట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో గిల్, ఉజారాలు సెంచరీలతో 258/2వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. మరో రెండురోజులు ఆట మిగిలి ఉంది. ఆధిక్యం 500 పరుగులకుపైగా ఉండటంతో భారత్ ఈటెస్టులో గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉంది.

# మెస్సీని ఊరిస్తున్న గోల్డెన్‌బూట్ అవార్డ్

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్‌టోర్నీలో అందరి కళ్లు సూపర్‌స్టార్ అర్జంటీనా ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ పైనే ఉన్నాయి. వరల్డ్‌కప్ టైటిల్ కలను సాకారంచేసుకుంటారా అన్నదే అందరినోటా నలుగుతోంది. మరో రెండురోజుల్లో ఫైనల్‌కు వస్తున్న ఫిఫా టోర్నీలో అర్జంటీనా, ఫ్రాన్స్‌మధ్యనే రసవత్తరపోరు సాగుతుంది. ఫైనల్ మ్యాచ్‌లో మెస్సీ ముంగిట మరో అరుదైన రికార్డు ఉంది. ఈ వరల్డ్‌కప్‌లో మెస్సీ ఇప్పటివరకూ ఐదు గోల్స్ చేసాడు. ఎక్కువ గోల్స్ ఎవరు కొడితే వారికి గోల్డెన్ బూట్ అవార్డు ఇస్తారు. ఈ రేసులో మెస్సీతోపాటు కైలియన్ ఎంబాపే కూడా పోటీపడుతున్నాడు. మెస్సీకిమాత్రమే సాధ్యమయ్యే మరోరికార్డుకూడా ఉంది. ఎక్కువ గోల్స్‌తోపాటు ఎక్కువ అసిస్ట్‌లు ఇచ్చిన ఆటగాడిగా నిలిచే ఛాన్స్ మెస్సీకే ఉంది. ఒకవేళ ఫ్రాన్స్‌తోజరిగే ఫైనల్‌లోగోల్స్‌తోపాటు అసిస్ట్‌చేస్తే మాత్రం అత్యధికగోల్స్‌తోపాటు అత్యధిక అసిస్ట్‌లుచేసిన తొలి ఆటగాడిగా మెస్సీ చరిత్రసృష్టిస్తాడు. ఇప్పటివరకూ మెస్సీ ఆరుమ్యాచ్‌లు కలిపి 570 నిమిషాలు ఆడి మూడు అసిస్ట్‌లు చేసాడు. ఈ జాబితాలోప్రస్తుతం నాలుగోస్థానంలో ఉన్నా ఆతనికంటే ముందున్న వారిలో ఫ్రాన్స్ స్టార్ ఆంటోని గ్రీజ్‌మెన్ 467 నిమిషాలు ఆరు మ్యాచ్‌లు, మూడు అసిస్ట్‌లతో ఉన్నాడు. ఒక్క గోల్‌కూడా చేయలేదు. ఒకవేళ్ల మెస్సీ ఒక్క అసిస్ట్ ఎక్కువగా చేస్తే అటు ఒక ఫిఫా వరల్డ్‌కప్‌లో అత్యధికగోల్స్, అత్యధిక అసిస్ట్‌లతో గోల్డెన్‌బూట్ గెలిచిన తొలి ఆటగాడిగా ఉంటాడు. అంతకుముందు 2010లో జర్మనీ ఫుట్‌బాలర్ థామస్ ముల్లర్‌కు ఈ ఛాన్స్ వచ్చింది. అత్యధిక గోల్స్‌తో ముల్లర్ గోల్డెన్‌బూట్ సాధించాడు. ఆసిస్ట్ పరంగా బ్రెజిల్‌స్టార్ కాకా వెనుకనే ఉన్నాడు. అర్జంటీనా దిగ్గజం డిగో మరడోనా 1986 ఫిఫా వరల్డ్‌కప్‌లో ఐదు గోల్స్‌తో పాటు ఐదు అసిస్ట్స్ చేసి టాపర్‌గా ఉన్నప్పటికీ అప్పటి ఇంగ్లండ్‌స్ట్రైకర్ గారిలినేకర్ ఆరుగోల్స్‌తో గోల్డెన్‌బూట్ అవార్డుసాధించాడు.





# టైటాన్స్ క్రికెటర్లపైనే అందరిఫోకస్

**ముంబయి:** ఐపిఎల్2023కి ఇంకా కొన్ని నెలలసమయం ఉన్నప్పటికీఆఫీవర్ అప్పుడే ప్రారంభం అయింది. 23వ తేదీ కొచ్చి వేదికగా జరిగే ఐపిఎల్ మినీవేలం ఇపుడు ఉత్కంఠను కలిగిస్తోంది. గతసీజన్ విజేతగా నిలిచిన గుజరాత్ టైటాన్స్‌జట్టు పలువురిపై ఫోకస్‌పెట్టింది. అరంగేట్రంచేసిన తొలిసారే గుజరాత్‌జట్టు విజయం సాధించింది. జట్టుకు హార్థిక్‌పాండ్యా నాయకత్వం వహించాడు. రాజస్థాన్ రాయల్స్ తర్వాత ఐపిఎల్‌టోర్నీలో తొలిసారి అరంగేట్రంచేసి విజేతగా గుజరాత్ టైటాన్స్ నిలిచింది. ఇక ఈ డిసెంబరు 23న జరిగే వేలంలో గుజరాత్ టైటాన్స్‌పలువురు స్టార్ ఆటగాళ్లపై కన్నేసింది. ఐపిఎల్ సక్సెస్ తర్వాత కెప్టెన్‌గా పాండ్యా మార్కులు కొట్టేసాడు. అంతేకాకుండా టీమిండియా కెప్టెన్ రోహిత్ జట్టుకు దూరం అయిన సమయంలో భారత్‌ను విజయాన్ని తెచ్చిపెట్టాడు. పాండ్య ఇక ఐపిఎల్‌పరంగాచూస్తే గత సీజన్‌లో 14 మ్యాచ్‌లు టైటాన్స్ ఆడితే వాటిలో పది విజయాలునమోదుచేసింది. 2023 సీజన్‌కు గుజరాత్ జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిలీజ్‌చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్, లాకీ ఫెర్గుసన్, డొమినిక్ డ్రేక్స్, గురుకీరత్‌సింగ్, జేసన్‌రాయ్, వరుణ్ అరోరాలను విడుదలచేయగా వారు మరో ముగ్గురిని భర్తీచేసుకునే అవకాశం ఉంది. జట్టువద్ద 19.25 కోట్ల పర్సుమనీ ఉంది. ఈ డబ్బుతోనే ఆటగాళ్లను కొనాల్సి ఉంటుంది. మయాంక్ అగర్వాల్‌బేస్‌ప్రైస్ కోటిగా ఉంది. ఓపెనర్ అనుకుంటే మయాంక్‌ను కొనుగోలుచేస్తుంది.

# బిగ్‌బాష్ లీగ్‌లో 15 పరుగులకే ఆలౌట్

## క్రికెట్‌చరిత్రలో సిడ్నీథండర్స్ చెత్త రికార్డ్

**లండన్:** టి20 లీగ్ క్రికెట్‌లో బ్యాటింగ్‌మెరుపులపైనే అందరిఫోకస్ ఉంటుంది. బిగ్‌బాష్ లీగ్‌లో అద్భుతం నమోదయింది. అడిలైడ్‌స్ట్రైకర్స్‌తో జరిగినమ్యాచ్‌లో సిడ్నీ థండర్ 15 పరుగులకే ఆలౌట్ అయింది. పురుషుల టి20 క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరునమోదుచేసిన జట్టుగా థండర్ చెత్తరికార్డు మూటగట్టుకుంది. 140 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన థండర్ 5.5 ఓవర్లలోనే ఆలౌట్‌అయింది. సిడ్నీచేసిన 15 పరుగుల్లో మూడు ఎక్స్‌ట్రాలు కావడం విశేషం. ఛేజింగ్‌లో సిడ్నీ బ్యాటర్లు ఒకరివెనుక ఒకరు పెవిలియన్‌కు క్యూకట్టారు. టాప్ నలుగురు బ్యాటర్లలో ముగ్గురు డకౌట్ అయ్యారు. ఒక్కరు కూడా డబుల్‌డిజిట్‌స్కోరుకురాలేదు. అడిలైడ్ బైలర్ హెన్రీ థోర్న్‌టన్ 2.5 ఓవర్లలో ఐదు వికెట్లుతీయగా వెస్ ఆగర్ రెండు ఓవర్లలో నాలుగు వికెట్లుతీసాడు. మాట్‌షార్ట్ ఒక ఓవర్‌బౌలింగ్‌చేసి ఒక వికెట్ తీయడంతో సిడ్నీకథ ముగిసింది.

# మళ్లీ గోల్డ్ బాండ్ స్కీమ్ షురూ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** తక్కువ ధరకే స్వచ్ఛమైన మేలిమి బంగారం. అది కూడా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందిస్తోంది. ద్రవ్యోల్బణ సమయంలో రిజర్వ్ బ్యాంకు పెట్టుబడిదారులకు ఒక సదావకాశాన్ని అందుబాటులోకి తెస్తోంది. ప్రస్తుత సంవత్సరం 2022-23లో సిరీస్ 111ని ప్రజల ముందుకు తీసుకొస్తోంది. ఇది ఐదురోజుల పాటు అంటే డిసెంబరు 19 నుంచి 23 వరకు అందుబాటులో ఉండనుంది. దీనికి సంబంధించిన డిజిటల్‌బాండ్లను కంపెనీ డిసెంబరు 27న జారీచేయనున్నట్లు తెలుస్తోంది. గోల్డ్ బాండ్స్ ద్వారా వడ్డీరేటు, పన్ను రాయితీ, భద్రత, డిజిటల్ ఫార్మాట్ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. పైగా అత్యవసర సమయంలో బంగారాన్ని తాకట్టు పెట్టినట్లుగా దీనిని సైతం తాకట్టు పెట్టి రుణాన్ని తీసుకునేందుకు వెసులుబాటు కూడా ఉంటుంది. ఆర్‌బిఐ జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్స్ డిజిటల్ రూపంలో కొనుగోలు విక్రయం చేయవచ్చు. ఇష్యూకి ముందు మూడు రోజుల పాటు ఇండియన్ బులియన్ అండ్ జ్యుయెల్లర్ అసోసియేషన్ లిమిటెడ్ ద్వారా నిర్ణయించబడిన ధరకు సగటును బాండ్ ధరగా నిర్ణయించడం జరుగుతుంది. పైగా ఆన్‌లైన్ కొనుగోలుదారులకు గ్రాముపై రూ.50తగ్గింపు కూడా ఉంది. ఎవరైనా వ్యక్తి ఒక గ్రాము నుంచి గరిష్టంగా 4 కేజీల వరకు బంగారాన్ని బాండ్స్ రూపంలో కొనుగోలు చేయవచ్చు. అదే ట్రస్టులు గరిష్టంగా



యేడాదికి 20 కేజీల వరకు కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. వీటిని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. గోల్డ్ బాండ్లను కొనుగోలు చేయడం వల్ల వచ్చే అదరపు ప్రయోజనాల్లో వడ్డీకూడా ఒకటి. బాండ్లను కొన్న ఇన్వెస్టర్లు యేడాదికి తమ పెట్టుబడిపై 2.5శాతం వడ్డీరేటును పొందుతారు. అయితే వడ్డీ మీఆదాయానికి జోడించబడుతుంది. మీర దానిపై ఆదాయపు పన్ను చెల్లించాలి, కానీ వడ్డీ ఆదాయంపై ఎలాంటి టిడిఎస్ విధించబడదు. స్టాక్‌ఎక్స్ఛేంజీలో వీటిని ట్రేడ్ చేయడానికి ఇన్వెస్టర్ల డీమ్యాట్ ఖాతాను తప్పక కలిగి ఉండాల్సి ఉంటుంది. గోల్డ్ బాండ్ స్కీమ్ 8 యేళ్ల మెచ్యూరిటీని కలిగి ఉంటుంది. అయితే 5 సంవత్సరాల తర్వాత బాండ్లను విక్రయించుకునే వెసులుబాటు ఉంది. ఎవరైనా ఇన్వెస్టర్ 8 యేళ్ల పాటు పెట్టుబడిని కొనసాగిస్తే, వారికి విక్రయించినప్పుడు ఉండే లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విధించబడదు. ఇది కాకుండా మధ్యలోనే నిష్క్రమిస్తే మాత్రం ఆర్జించిన లాభాలపై పన్ను తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ఫిజికల్ బంగారానికి డిమాండ్ తగ్గించేందుకు తీసుకొచ్చిన ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.

# రెండోరోజూ మార్కెట్లకు నష్టాలే..

**ముంబై, డిసెంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా రెండో రోజూ నష్టాలు నమోదయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు సూచీల పతనానికి దోహదం చేశాయి. అమెరికాతో పాటు ఐరోపాలో వడ్డీరేట్ల పెంపుతో అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల వాతావరణం నెలకొంది. దీనికి రూపాయ బలహీనత కూడా జతకావడంతో మార్కెట్ల సెంటిమెంటు దెబ్బతిన్నది. ఉదయం సెన్సెక్స్ 61,534.24 పాయింట్ల వద్ద స్తబ్ధుగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,892.22-61,292.53 మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 461.22 పాయింట్లు క్షీణించి 61,337.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 145.90 పాయింట్లు క్షీణించి 18,269.00 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.85 వద్ద స్థిరపడింది.



హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్,ఎస్‌బిఐ, టైటాన్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, విప్రో, ఎన్‌టిపిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్తు మోటార్ రూపకల్పన, తయారీ కంపెనీ ఇఎంఎఫ్ ఇన్నోవేషన్స్‌లో మెజారిటీ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు వాహన పరికరాల తయారీ కంపెనీ శ్రీరామ్ పిస్టన్స్ అండ్ ఫోర్జింగ్ తెలిపింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 5శాతం పెరిగి రూ.1,097.60 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది.

# విండ్‌ఫాల్ టాక్స్‌లో మూడు రెట్లు కోత

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** కేంద్రం ఆయిల్ రంగ సంస్థలకు భారీ ఊరట కల్పించింది. 15 రోజుల సమీక్షలో భాగంగా దేశీయ రిఫైనరీలు, చమురు ఉత్పత్తిదారులు ఉత్పత్తిపై విండ్‌ఫాల్ పన్నును భారీగే తగ్గించింది. జెట్ ఇంధనం, డీజిల్ ఎగుమతులపై కూడా విండ్‌ఫాల్ టాక్స్‌ను తగ్గించింది. ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం, దేశీయంగా ఉత్పత్తి అయ్యే ముడి చమురుపై విండ్‌ఫాల్ ప్రాఫిట్ సెస్ టన్నుకు రూ.4,900 నుంచి రూ.1,700కు తగ్గించింది. జెట్ ఇంధనం లేదా ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై విధించే విండ్‌ఫాల్ పనున్న మూడురెట్లు తగ్గించి లీటరుకు రూ.5 లీటరు నుంచి రూ.1.5కు కోత విధించింది,. డీజిల్ ఎగుమతిపై సెస్ రూ.8 లీటర్ నుంచి రూ.5కు తగ్గించింది. కేంద్రం పెట్రోల్‌పై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని జీరో శాతం వద్దే ఉంచింది. సవరించిన రేట్లు అన్నీ శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. భారతదేశంలో విమానయాన సంస్థ నిర్వహణ ఖర్చులో ఇంధన ఖర్చే 30-40 శాతం వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజా విండ్‌ఫాల్ టాక్స్ కోత వాటి లాభాల మార్జిన్‌లను పెంచుతోంది. దీంతో విమానయాన టిక్కెట్ ఛార్జీలు దిగిరావచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2022 నవంబరు నుంచి దాదాపు 15 క్షీణించిన గ్లోబల్ క్రూడాయిల్ ధరలు క్షీణిస్తున్న సమయంలో ఈ తగ్గింపు వచ్చింది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.